## తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు పూర్తి



16లో




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 02 జూన్, 2025 | 16 పేజీలు




## సన్న బియ్యం పంపిణీలో..
# సవాలక్ష కొర్రీలు



- బియ్యం పొందాలంటే ఆరు సార్లు వేలి ముద్ర వేయాల్సిందే
- నేటి నుంచే ముందస్తు మూడు మాసాల సన్నబియ్యం పంపిణీ
- మారిన ఈ-పాస్ విధానంతో డీలర్లు ఆగమాగం..
- క్షేత్ర స్థాయిలో రేషన్ డీలర్లకు తప్పని తిప్పలు
- సర్వర్ మొరాయిస్తే మరింత గందరగోళం
- వెంటాడుతున్న సాంకేతిక సమస్యలు

2లో

ములుగు బ్యూరో, ప్రభాతవార్త : నేటి నుంచి ప్రతిష్టాత్మకంగా రేషన్ షాపుల్లో ప్రతిష్టాత్మకంగా మూడు నెలల రేషన్ బియ్యం పంపిణీలో సవాలక్ష కొర్రీలు ఎదురు కానున్నాయి. ఒక రేషన్ కార్డు లబ్దిదారుడు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా రేషన్ బియ్యంను పొందాలంటే ఒక కార్డు దారుడు ఆరు సార్లు బయో మెట్రిక్ మిషన్‌పై వేలి ముద్రలు వేయాల్సిందే. అది కూడా ఒక లబ్దిదారుడు రేషన్ బియ్యం తీసుకుంటే తప్పా మరల బయోమెట్రిక్‌పై వేలి ముద్ర వేసినా ప్రయోజనం లేదు. దేశంలోనే ప్రప్రధమంగా ప్రజా పంపిణీ వ్యవస్థలో ఒకేసారి మూడు మాసాల రేషన్ బియ్యంను పంపిణీ చేయడం ఇదే ప్రప్రధము. ఇంతటి ప్రతిష్టాత్మకంగా అడుగులు వేసిన ప్రజా పంపిణీ వ్యవస్థలో ఎదురౌతున్న సాంకేతిక సమస్యలను పరిష్కరించే వైపు అడుగులు వేయకుండా ఈ-పాస్ విధానాన్ని అమలు చేస్తుంది.



## అవ్వ నేనుపోనే సర్కారు
# దావఖానకు!

- సూదులు మందులు ఏమోగానీ, చుట్టూరా మల వ్యర్థాలే
- సికేఎం ప్రభుత్వ ఆసుపత్రిలో పడకేసిన పారిశుధ్యం
- నెలరోజులైనా పట్టించుకునే నార(రేం)దుడే లేడా ?
- డంపింగ్ యార్డ్‌ను తలపిస్తున్న ఆసుపత్రి ఆవరణం
- పోలీస్ అవుట్ పోస్ట్ ముందే కాల్వలై పారుతున్న వ్యర్థాలు.
- అధికారుల పర్యవేక్షణ లోపమా...?
- శానిటేషన్ సిబ్బంది కొరతనా?

2లో

వరంగల్ బ్యూరో, ప్రభాతవార్త

ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న నిరుపేద గర్భిణీ, బాలింతలు మహిళా రోగులకు మెరుగైన సేవలు అందిస్తున్న చందకాంతయ్య మెమోరియల్ ప్రభుత్వ ప్రసూతి (సి కె ఎం) ఆసుపత్రిలో నెల రోజులుగా పారిశుద్ధ్య పనులు విలయతాండం చేస్తున్నాయి.

## భారీ ఎత్తున జీలుగు
# విత్తనాల పట్టివేత
## ఎస్పి సుధీర్ రాం నాథ్ కేకన్

తొర్రూరు ప్రభాతవార్త : జిలుగు విత్తనాలను అక్రమంగా ఆంధ్రకు తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్న సంఘటన మహబూబాబాద్ జిల్లా,తొర్రూరు పట్టణ కేంద్రంలో చోటు చేసుకుంది.జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కెకన్ తెలిపిన వివరాల ప్రకారం, తొర్రూరు పట్టణంకు చెందిన చలువాది ఉపేందర్,అక్రమంగా జిలుగు విత్తనాల బస్తాలు,జనగాం జిల్లా, తరిగొప్పుల మండల ఆగ్రో రైతు సేవ కేంద్రం సురేష్, బచ్చన్నపేట ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం శ్రీనివాస్ రెడ్డి, అను ఇద్దరి దగ్గర నుండి అక్రమంగా జీలుగు విత్తనాల బస్తాలు జనగామ నుండి ఆంధ్రాకు తరలించే క్రమంలో,ఆదివారం తెల్లవారుజామున నమ్మదగిన సమాచారం మేరకు తొర్రూరు పోలీసులు ఉపేందర్ నివాసంలో విత్తనాల బస్తాలు మారుస్తున్న సమయంలో దాడి చేసి, విత్తన బస్తాలను స్వాధీనం చేసుకున్నారన్నారు.



7లో

# సన్నబియ్యం పంపిణీలో సవాలక్ష కొర్రీలు

**బియ్యం పొందాలంటే ఆరు సార్లు వేలి ముద్ర వేయాల్సిందే**
**నేటి నుంచే ముందస్తు మూడు మాసాల సన్నబియ్యం పంపిణీ**
**మారిన ఈ-పాస్ విధానంతో డీలర్లు ఆగమాగం..**
**క్షేత్ర స్థాయిలో రేషన్ డీలర్లకు తప్పని తిప్పలు**
**సర్వర్ మొరాయిస్తే మరింత గందరగోళం**
**వెంటాడుతున్న సాంకేతిక సమస్యలు**

ములుగు బ్యూరో, ప్రభాతవార్త : నేటి నుంచి ప్రతిష్టాత్మకంగా రేషన్ షాపుల్లో ప్రతిష్టాత్మకంగా మూడు నెలల రేషన్ బియ్యం పంపిణీలో సవాలక్ష కొర్రీలు ఎదురు కానున్నాయి. ఒక రేషన్ కార్డు లబ్దిదారుడు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా రేషన్ బియ్యంను పొందాలంటే ఒక కార్డు దారుడు ఆరు సార్లు బయో మెట్రిక్ మిషన్‌పై వేలి ముద్రలు వేయాల్సిందే. అది కూడా ఒక లబ్దిదారుడు రేషన్ బియ్యం తీసుకుంటే తప్పా మరల బయోమెట్రిక్‌పై వేలి ముద్ర వేసినా ప్రయోజనం లేదు. దేశంలోనే ప్రప్రదమంగా ప్రజా పంపిణీ వ్యవస్థలో ఒకేసారి మూడు మాసాల రేషన్ బియ్యంను పంపిణీ చేయడం ఇదే ప్రప్రదమం. ఇంతటి ప్రతిష్టాత్మకంగా అడుగులు వేసిన ప్రజా పంపిణీ వ్యవస్థలో ఎదురౌతున్న సాంకేతిక సమస్యలను పరిష్కరించే వైపు అడుగులు వేయకుండా ఈ-పాస్ విధానాన్ని అమలు చేస్తుంది. దీంతో అటు రేషన్ డీలర్లు, ఇటు వినియోగదారులు ఈ-పాస్ విధానంలో నెలకొంటున్న సాంకేతిక సమస్యలతో అనేక తిప్పలు ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ-పాస్ మెషన్‌లో సర్వర్ మోరాయిస్తే ఆ రేషన్ డీలర్ పడే కష్టాలు అన్ని.. ఇన్ని కావు. గతంలో ఒక రేషన్ కార్డు లబ్దిదారుడు వేలి ముద్ర వేస్తే ఆ కుటుంబానికి సంబంధించిన బియ్యం ఒకే సారి తీసుకునే విధానం ఉండేది. నేటి నుంచి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా బియ్యంను పొందే వినియోదారులు కేంద్ర ప్రభుత్వం యూనిట్ ఒక్కంటికి ఇచ్చే 5 కిలోలకు ఒకసారి, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే మరో కిలో బియ్యంకు బయో మెట్రిక్ మిషన్‌పై వేలి ముంద్ర వేయాల్సి వస్తుంది. అది కూడా మధ్యలో మరో వినియోగదారుడితో బయో మెట్రిక్ మిషన్‌పై వేలి ముద్ర వేస్తే తప్పా రెండో సారి వేలి ముద్రలు ఈ-పాస్ మిషన్ తీసుకోలేని పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం ఇచ్చే జూన్, జులై, ఆగస్టు మాసాలకు చెందిన బియ్యంను పొందాలంటే సదరు వినియోగదారుడు ఆరు పర్యాయాలు బయో మెట్రిక్‌పై రేషన్ డీలర్ల వద్ద వేలి ముద్రలు వేయక తప్పదు. ఒకేసారి మూడు నెలల రేషన్ బియ్యం పొందుతామన్న సంతోషం ఎంత ఉందో అంతే మొత్తంలో బయో మెట్రిక్ విధానంలో సమస్యలు ఎదుర్కొనక తప్పదు. సమసయ్యలను అదిగమించేందుకు సంబంధిత అధికారులు చొరవ చూపాల్సిందే.

రేషన్ బియ్యం పంప్రపిణీపై కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మూడు నెలల కోటాను ఒకే సారి జూన్ మాసంలో పంపిణీ చేయాలని నిర్ణయించింది. ఆయా రాష్ట్రాలకు కేటాయించిన బియ్యం నిల్వలను వెంటనే లిఫ్ట్ చేయాలని, నెలాఖరు నాటికి లబ్దిదారులకు పంపిణీ చేసేందుకు గోదాముల నుంచి రేషన్ షాపులకు తరలించాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు కేంద్ర, ఆహార, ప్రజా పంపపిణీ శాఖ అన్ని రాష్ట్రాలకు ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో ఎన్నడూ లేని విధంగా మూడు నెలల బియ్యం పంపిణీ చేయాలని కేంద్ర ప్రభుత్వం హుటా హుటీన నిర్ణయం తీసుకోవడంపై రాష్ట్రంలో ప్రత్యేక చర్చకు దారి తీసింది. కరోనా సమయంలో సైతం ముందస్తు పంపిణీ చేయలేదు. యుద్ధ విపత్కర సమయంలో మాత్రమే ప్రజలకు ఆహార కొరత లేకుండా ఉండేందుకు ముందస్తు పంపిణీ నిర్ణయం తీసుకునే పరిస్థితులు ఉన్నాయని, రానున్న వర్షాకాలంతో పాటు ప్రతికూల వాతావరణ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ముందస్తు ప్రజా పంపిణీ వ్యవస్థకు కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టినట్లుగా విశ్వసనీయ సమాచారం.

వినియోగదారులకు సన్నబియ్యం ముందస్తుగా పంపిణీ చేయాలన్న ప్రభుత్వ నిర్ణయం సక్రమంగానే ఉన్నా క్షేత్ర స్థాయిలో పంపిణీ చేయడంలో రేషన్ డీలర్లకు తలనొప్పిగా మారింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలన్న లక్ష్యంతో ఈ-పాస్ మిషన్ల ద్వారా బియ్యం, ఇతర నిత్యవసర సరుకుల పంపిణీ చేపట్టింది. నూరు శాతం పారదర్శకంగా పంపిణీ వ్యవస్థను చేపట్టడంతో దేశంలోనే తెలంగాణ ప్రజా పంపిణీ వ్యవస్థ అగ్రస్థానంలో నిల్చింది. ఈ-పాస్ మిషన్‌లో వినియోగారుడి రేషన్ కార్డు నెంబర్ లేదా ఆధార్ కార్డును నమోదు చేయడంతో ఆ కార్డులోని కుటుంబ సభ్యుల వివరాలు వచ్చేవి. అందులో పేరును ఎంపిక చేసుకుని రేషన్ డీలర్ సరుకులను పంపిణీ చేసేవారు. కానీ ఇటీవల తెంగాణ ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టిన నాటి నుంచి రేషన్ డీలర్లకు సమస్యలు ప్రారంభమయ్యాయి. ఈ-పాస్ మిషన్‌లు ఎప్పటికప్పుడు సర్వర్ ఆధునీకరణ పేరా పెనుమార్పులు తీసుకురావడంతో రేషన్ డీలర్లతో పాటు వినియోగదారులకు సైతం సవాల్‌గా మారింది. తాజాగా కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో మూడు నెలల రేషన్ బియ్యం పంపిణీలో ఈ -పాస్ మిషన్‌ను అప్‌డేట్ చేశారు. దీంతో తొలుత రేషన్ కార్డు నెంబర్ లేదా ఆధార్ నెంబర్‌ను నమోదు చేయడంతో ఆ కార్డుకు చరవాణి నెంబర్ లింకు అడుగుతుంది. చరవాణిని లింకు చేసిన తర్వాత వినియోదారుడి వేలు ముద్ర లేదా ఐరీష్ తీసుకుంటుంది. ఆ తర్వాత పథకం ఎంపిక చేసుకుని కార్డు దారుడికి ప్రభుత్వం మంజూరు చేసిన బియ్యంను తూకం మిషన్‌తో బ్లూటూత్ లింకు ద్వారా తూసం వేసి పంపిణీ చేయాల్సి ఉంది. ఇక్కడే వినియోగదారుడికి, రేషన్ డీలర్లకు పెద్ద సమస్య వచ్చి పడింది.

## సమస్య అంతా ఇక్కడే..

వినియోగదారుడు రేషన్‌బియ్యం తీసుకుకునేందుకు వచ్చిన సమయంలో మూడు నెలల కోటా జారీ చేస్తున్న సందర్భంగా మాసాన్ని ఎంపిక చేసుకుని సరుకులను అందించే అవకాశం ఉంది. ఇందులో ఉదాహారణకు నలుగురు సభ్యులతో కూడిన రేషన్ కార్డు వినియోగదారుడికి నెలకు కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే బియ్యం మొత్తం 24 కిలోలు వస్తాయి. సదరు 24 కిలోల బియ్యం పంపిణీ చేయాలంటే ఆ వినియోగదారుడికి కేంద్ర ప్రభుత్వం (పిహెచ్‌హెచ్) కార్డు దారులకు ఇచ్చే 20 కిలోల బియ్యం ఒకసారి తూకం వేసి కొట్టాలి. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే 4 కిలోలను మరోసారి తూకం వేసి కొట్టాలి. అంటే జూన్ మాసంకు వచ్చే సరికి ఒక కార్డు దారుడికి రెండేసి సార్లు, ఇలా జూన్, జులై, ఆగస్టు మాసాలకు కలిపి ఆరు సార్లు బయో మెట్రిక్ తీసుకుని బియ్యం బ్లూటూత్ కాంటాతో తూకం చేసి ఇవ్వాల్సి ఉంది. ఒక్క కార్డు ఆరు సార్లు వెనువెంటనే కొట్టే అవకాశం లేకపోవడంతో వినియోగదారులకు తిప్పలు, డీలర్లకు అవస్థలు తప్పడం లేదునట్లు ఉంది. ఇలా ఒక్క రేషన్ షాపుకు సుమారుగా 500 రేషన్ కార్డులు ఉంటే సరాసరి పిహెచ్‌హెచ్ కార్డులు 300లు ఉంటాయి. ఇలా 300 కార్డు దారులకు పూర్తి స్థాయిలో మూడు మాసాలకు బియ్యం పంపిణీ చేయాలంటే 1800 సార్లు బమో మెట్రిక్ తీసుకోవాల్సి ఉంది. అంటే రేషన్ డీలర్లకు బియ్యం పంపిణీలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్ణయంతో నాలుగింతల పనిభారం పెరిగినట్లైంది.

## రేషన్ కార్డుల ప్రాధాన్యత..

రేషన్ కార్డు అనేది ఎంత ముఖ్యమో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే వివిధ సంక్షేమ పథకాలు పొందేందుకు రేషన్ కార్డు అడుగుతారు. ప్రస్తుతం తెలంగాణలో కొత్త రేషన్ కార్డులపైనే ప్రత్యేక చర్చ కొనసాగుతుంది. ప్రభుత్వం అందిస్తున్న ఆరు సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకునేందుకు రేషన్ కార్డును ప్రామాణికంగా తీసుకుంటున్నారు. ప్రజా పాలన పేరిట దరఖాస్తులు స్వీకరించారు. దానికి రేషన్ కార్డు, ఆధార్ కార్డులను మాత్రమే తీసుకుంటున్నారు. ఈ క్రమంలోనే లక్షల మంది కొత్త రేసన్ కార్డులు ఇవ్వాలని కోరుతున్నారు. ఏళ్ల తరబడి కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదని, ఇప్పుడు రేషన్ కార్డులు ఇచ్చిన తర్వాత ఆరు గ్యారంటీలకు దరఖాస్తులు స్వీకరించాలని డిమాండ్ లేకపోలేదు. అయితే దేశంలో జాతీయ ఆహార భద్రతా చట్టం ప్రకారం సబ్సిడి దరఖాలకు ఆహార ధాన్యాలు కొనుగోలు చేయవచ్చు.

## రేషన్ కార్డులు మూడు రకాలు..

2013లో జాతీయ ఆమార భద్రతా చట్టం అమల్లోకి వచ్చింది. దేశంలోని ఆయా రాష్ట్రాలు అర్హత కలిగిన కుటుంబాలకు మూడు రకాల రేషన్ కార్డులను జారీ చేసింది.

### 1. అత్యోదయ అన్న యోజన రేషన్ కార్డు..

అంత్యోదయ అన్న యోజన రేషన్ కార్డులను రాష్ట్ర ప్రభుత్వాలు స్థిరమైన ఆదాయం లేని పేద కుటుంబాలకు జారీ చేస్తాయి. రిక్షా కార్మికులు, దినసరి కూలీలు వంటి వారి జాబితాలోకి వస్తారు. నిరుద్యోగులు, మహిళలు, వికలాంగులు, వితంతువులు, వృద్ధులకు కూడా ఈ కార్డును జారీ చేస్తారు. ఈ కార్డులు కలిగిన ప్రతి కుటుంబానికి నెలకు 35 కిలోల బియ్యం, కిలో పంచదారను అందిస్తారు.

### 2. ప్రయారిటీ హౌస్ హోల్డ్ రేషన్ (పిహెచ్‌హెచ్) కార్డు..

అంత్యోదయ అన్న యోజన కార్డు పరిధిలోకి రాని కటుంబాలు ప్రియారిటీ హౌస్ హోల్డ్ పరిధిలోకి వస్తాయి. రాష్ట్ర ప్రభుత్వాలు వారి ప్రత్యేక సమగ్ర మార్గదర్శకాల ప్రకారం టార్గెటెడ్ పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్(టిపిడిఎస్) కింద ప్రాధాన్యత కలిగిన కుటుంబాలకు ఇస్తారు. ఈ కార్డు ఉన్న ప్రతి వ్యక్తికి నెలకు 5 కిలోల చొప్పున ఆహార ధాన్యాలు(బియ్యం) ఇస్తారు. ట్రాన్స్ జెండర్లు, 40 శాతానికి పైగా వైకల్యం ఉన్న వారు, ట్రైబల్ కుటుంబాలు, సొంతిల్లు లేని కటుంబాలు ఈ కేటగిరీలోకి వస్తాయి.

3. నాన్-ప్రియారిటీ హౌస్ హోల్డ్ (ఎస్‌పిహెచ్‌హెచ్) కార్డులు..

ప్రభుత్వం నిర్దేశించిన ప్రియారిటీ హౌస్ హోల్డ్ అర్హత ప్రమాణాలకు అనుగుణంగా లేని కుటుంబాలకు మూడో ప్రాధాన్యత గల నాన్ ప్రియారిటీ హౌస్ హోల్డ్ కార్డులను జారీ చేస్తారు. ఇది కేవలం రాష్ట్రాలకు చెందిన కార్డుగా పరిగణలోకి తీసుకుంటూ మాత్ర రాష్ట్రంలోనే ఉపయోగించుకునేలా షరతులతో కూడిన కార్డు.





## అవ్వ నేనుపోనే సర్కారు దావఖానకు!

**సూదులు మందులు ఏమోగానీ, చుట్టూరా మల వ్యర్థాలే**
**సికేఎం ప్రభుత్వ ఆసుపత్రిలో పడకేసిన పారిశుధ్యం**
**నెలరోజులైనా పట్టించుకునే నార(రేం)దుడే లేడా ?**
**డంపింగ్ యార్డ్‌ను తలపిస్తున్న ఆసుపత్రి ఆవరణం**
**పోలీస్ అవుట్ పోస్ట్ ముందే కాల్వలైపారుతున్న వ్యర్థాలు.**
**అధికారుల పర్యవేక్షణ లోపమా...?**
**శానిటేషన్ సిబ్బంది కొరతనా?**
**కలెక్టర్ మేడం జర పేదోళ్ల పెద్ద ఆసుపత్రి పై దృష్టి పెట్టండి..**
**దుర్వాసన బారినుండి గర్భిణీలు, బాలింతలను, నవజాత శిశువులను పరిరక్షించండి.**

వరంగల్ బ్యూరో, ప్రభాతవార్త :

ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న నిరుపేద గర్భిణీ, బాలింతలు మహిళా రోగులకు మెరుగైన సేవలు అందిస్తున్న చందకాంతయ్య మెమోరియల్ ప్రభుత్వ ప్రసూతి (సి కె ఎం) ఆసుపత్రిలో నెల రోజులుగా పారిశుద్ధ్య పనులు విలయతాండం చేస్తున్నాయి. దీంతో గర్భిణీలు బాలింతలు అవ్వ నేనుపోనే సర్కారుదవాఖానకు సూదులు మందులు ఏమోగానీ చుట్టూరా మలమూత్ర వ్యర్థాలే అంటూ ఆస్పత్రికి రావడానికి జెంబే లెత్తిపోతున్నారు. నెల రోజులుగా మరుగుదొడ్డి పైప్ లైన్ జామ్ కావడంతో ఆసుపత్రి ఆవరణమంతా పారిశుద్ధం లోపించి పారిశుద్ధం పడక వేయడంతో ఆస్పత్రిలోని బాలింతలు, గర్భిణీలు నవజాత శిశువులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పలువురు ఆరోపిస్తున్నారు. ఆసుపత్రిలో ఎలాంటి అల్లర్లకు తావు లేకుండా 24 గంటలు బందబస్తు విధులు నిర్వహిస్తున్న పోలీస్ అవుట్ పోస్ట్ కార్యాలయం ముందే మలమూత్ర వ్యర్థాలు కాల్వలై పారుతున్నాయని ఆసుపత్రి రోగులు వారి బంధువులు ముక్కు మూతి మూసుకొని వెళ్ళవలసిన సందర్భం నెలకొందని అంటున్నారు. అధికారుల అలసత్వమా...? పారిశుధ్య కార్మికుల కొరతన తెలియదు గాని, నెల రోజులైనా ఆసుపత్రిలో పేరుకుపోయిన పారిశుద్ధాన్ని పట్టించుకోనే పరిష్కరించే నాధుడే లేడా అంటూ ఆవేదన వ్యక్తపరుస్తు న్నారు. నిరక్ష్యం ఎవరిదైనా గర్భిణీలు బాలింతలు మహిళల ఆరోగ్యాలను సంరక్షించవలసిన అది పెద్ద ప్రసూతి ఆస్పత్రిలో పారిశుద్ధం లోపించి రోగుల రోగాలను మరింత రెట్టింపు అనారోగ్యాల పాలవుతున్నామని తెలుపుతున్నారు. ఆసుపత్రి వెనక భాగం సూదులు మందుల కాలి ప్లాస్టిక్ కవర్లు, విరిగిన కుర్చీలు బల్లాల తో పాటు మలమూత్ర వ్యర్థాలతో డంపింగ్ యార్డ్ గా మారింది అనడంలో ఎలాంటి సందేహం లేదని పలువురు ఆందోళన చెందుతున్నారు. నిరుపేద గర్భిణీలు బాలింతలు వివిధ సమస్యలతో బాధపడుతున్న మహిళలు రోగులతో నిత్యం రద్దీగా ఉండే అతిపెద్ద ప్రభుత్వ ఆసుపత్రి అయిన సీకేఎం ఆసుపత్రిని పర్యవేక్షణ చేయవలసిన అధికారులు నిరక్ష్యం వహించడం వల్లనే సమస్యలు విలయతాండం చేస్తున్నాయని, వారు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహారిం చడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు నిత్యం రద్దీగా ఉండే ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రిలో జామ్ అయిన పైప్ లైన్లను క్లియర్ చేయించి, పేరుకుపోయిన సమస్యలను వెంటనే పరిష్కరించుటకు అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నా రు. జిల్లా కలెక్టర్ మేడం జర దృష్టి సారించండి... వరంగల్ జిల్లా కలెక్టర్ మేడం జర పేదల పెద్ద ఆసుపత్రి పై ప్రత్యేక శ్రద్ధ చూపి, గర్భిణీలు బాలింతల ఆరోగ్యాల పరిరక్షణకు కృషి చేయాలని పేషెంట్లు వారి బంధువులు వేడుకుంటున్నారు...



# జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ సందర్భంగా గుర్తింపుకు నోచుకోని సర్కారు బడిపంతులు

*జూన్ 1, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

భీమదేవరపల్లి మండలం లోని కన్నారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న కూరపాటి సత్య ప్రకాష్ రావు 2011 దసరా పండుగ నుండి 2014 ఏప్రిల్ వరకు ప్రతి పండుగ రోజు ప్రత్యేక తెలంగాణ కోసం పండుగ నిరాహార దీక్ష చేపట్టి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను తనదైన శైలిలో చేపట్టి తెలంగాణ వాదులచే ప్రశంసలు అందుకున్నాడు ఈ సర్కారు బడి పంతులు. వివరాల్లోకి వెళితే నయీమ్ నగర్ ప్రాంతానికి చెందిన కూరపాటి సత్య ప్రకాష్ రావు అనే సర్కార్ బడి పంతులు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎంతోమంది విద్యార్థులు ఆత్మ బలిదానాలు చేసుకోవడం చూసి చలించి పండుగలు, పబ్బాలు వద్దు. తెలంగాణ సాధన ముద్దు అని పండుగ నిరాహార దీక్షలు ఉమ్మడి వరంగల్, కరీంనగర్ జిల్లాల లోని వేరువేరు ప్రదేశాల్లో చేసి తెలంగాణ వాదులకు ఒక నూతన తరహా ఒరవడిని అందించారు. జూన్ 2, 2014 న ఏర్పడ్డ తెలంగాణ తదుపరి





సంవత్సరము నుండి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాలు ఘనంగా నిర్వహిస్తూ వస్తున్న ప్రభుత్వం ఇప్పటివరకు తెలంగాణ కోసం ప్రతి పండగ రోజున నిరాహార దీక్షలు చేసిన తనని (సత్య ప్రకాష్ రావు) గుర్తించకపోవడం కొంత బాధకు గురి చేసిందని వాపోయాడు. తెలంగాణ కోసం తను చేసిన పండుగ నిరాహార దీక్షలకు గాను వార్తా పత్రికలలో వచ్చిన వార్తలను చూసి "తెలంగాణ బుక్ ఆఫ్ రికార్డు" వారు పంపిన ధ్రువీకరణ పత్రాన్ని జాక్ చైర్మన్ కోదండరాం చేతుల మీదుగా అందుకున్నట్లు తెలిపారు. సమాజ సేవలో భాగంగా ఇప్పటివరకు 26 సార్లు రక్తదానం చేసినట్లు సత్య ప్రకాష్ రావు తెలిపారు. ప్రత్యేక తెలంగాణ కోసం ఉద్యమం తీవ్రమైనప్పటినుండి తెలంగాణ వచ్చేవరకు 2014 జూన్ 2 వరకు తన ఇంటిల్లిపాది పండుగలు చేసుకోకుండా తెలంగాణ కోసం పండుగ నిరాహార దీక్షలు చేసిన సత్య ప్రకాష్ రావు ని గత ప్రభుత్వం, నేటి ప్రభుత్వం గుర్తించకపోవడం ప్రభుత్వ నిరక్ష్యంగా చెప్పవచ్చు.

## ముందస్తు రుతుపవనాలు !!!

### ముంపు ప్రాంతాలకు లేవు చర్యలు!!

### లోతట్టులో పలు కాలనీలు !!

### ఏండ్లుగా పరకాలలో అవస్థలు

*(పరకాల ప్రభాత వార్త)*

ముందస్తు రుతుపవనాలతో వర్షాకాలం మొదలైంది. లోతట్టు ప్రాంతాలలో వరద నీరు ప్రవహించేందుకు పాలకులు, అధికారులు ఇప్పటికి ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో పరకాల మున్సిపాలిటీ ప్రాంత పరిధిలోని లోతట్టు ప్రాంత వాసులు విమర్శిస్తున్నారు. మిని ట్యాంక్ బండ్ గా రూపుదాల్చిన దామెర చెరువు శిఖం భూములన్నీ ప్రస్తుతం కాలనీలుగా అభివృద్ధి చెందాయి. ఒకప్పుడు మాదారం సీతారాంపురం గ్రామపంచాయతీలో ఆ శిఖం భూములన్నీ పరకాల గ్రామపంచాయతీ పరిధిలోకి మార్పు చెందాయి. ప్రస్తుతం దామెర చెరువు మిని ట్యాంక్ బండ్ గా, వాటర్ స్టోరేజీగా పునరుద్ధరించబడింది. కాగా వర్షాకాలంలో చెరువు నిండితే ఆ చెరువు ఐదు తూముల ద్వారా, మత్తడి ద్వారా వరద ఉధృతి కొనసాగుతుంది. దీంతో దామెర చెరువు శిఖం భూముల్లో నిర్మితమైన శ్రీనివాస కాలనీ, పోచమ్మగుడి ప్రాంతం, మమతా నగర్ కాలనీ, మాదారం కాలనీల ప్రాంతాలు జలమయమై పోతాయి. దాంతో నీరు ప్రవహించడానికి మార్గం లేక కుంటల్లా అవతరిస్తాయి. దాంతో దారులు మూసుకుపోగా ఆ నీటి గుంటల్లో తుంగ పెరిగిపోయి చిట్టడవిని తలపించేస్తాయి. అందులో పాముల్లాంటి విష జీవాలు ఆవాసం ఏర్పాటు చేసుకుంటాయి. దాంతో మమతా నగర్ నివాసులు, తమ ఇండ్లకు తాళాలను వేసి అద్దె ఇండ్లలో నివాసం ఉండడం గమనార్హం. ఈ దుస్థితి తాజా ఎమ్మెల్యే దృష్టికి వెళ్ళగా ప్రభుత్వం ఏర్పడిన ఓం ప్రథమంలో ఆ లోతట్టు ప్రాంతాలను సందర్శించి లోతట్టు ప్రాంతాలలో ఒక్కచుక్క వర్షపునీరు కూడా నిలువకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆ ఆదేశాలకు రెండేళ్లు కావస్తున్న అధికారులు తీసుకున్న చర్యలు మాత్రం శూన్యమని లోతట్టు ప్రాంత వాసులు దుయ్యబడుతున్నారు. ఇప్పటికైనా స్థానిక ప్రత్యేక దృష్టి సారించి నివారణ చర్యల అభివృద్ధి చేపట్టాలని లోతట్టు ప్రాంత వాసులు కోరుతున్నారు. ఎలాగూ పరకాలలో నర్సంపేట మార్కు కనిపించే మాటేమో గానీ ముందు లోతట్టు ప్రాంతాల అభివృద్ధికి పాటుపడాలని వారు డిమాండ్ చేస్తున్నారు.



## ప్రజా పాలనలో పేదలకే సంక్షేమ ఫలాలు!!

### బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు మహమ్మద్ రజాక్

*పరకాల జూన్ 1 (ప్రభాత వార్త)*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేదలకు అందిస్తుందని బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు మహమ్మద్ రజాక్ అన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాల అమలు, వాటి ద్వారా పేదలు పొందుతున్న లబ్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు వంటి సంక్షేమ పథకాలు పక్కగా ప్రభుత్వం అమలు చేస్తోందని, వాటిని పేదలకు అందేలా చూడాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి అపోహ వద్దని



కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధే లక్ష్యంగా ప్రజాపాలనే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ముందుకు సాగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా అధికారంలోకి రాగానే రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేయడంతో గ్రామాల్లో సామాన్య ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని, పేద ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉందనడానికి ఇదే నిదర్శనమన్నారు. రేషన్ కార్డుల జారీ నిరంతరం కొనసాగనుందని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాల ఫలాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా కాంగ్రెస్ నాయకులు కృషి చేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి తెలిపారని ఆయన అన్నారు. రాష్ట ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశపెట్టి బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ యువతీ, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు యువతకు సబ్సిడీతో కూడిన ఆర్థిక సహాయాన్ని అందిస్తోందన్నారు. ఈ పథకం యువతను ఆర్థికంగా బలోపేతం చేసి నిరుద్యోగాన్ని తగ్గిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో హామీలు ఇచ్చిన విధంగా పేదలకు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి వర్గానికి, ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి లకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

# నేరాలు-దారుణాలు

## మలేషియా టెక్నాలజీతో.... సొంతింటి కల సాకారం! !!

### ఇందిరమ్మ లబ్ధిదారుల్లో ఆనందం!

*( పరకాల ప్రభాత వార్త)*

రాష్ట్ర ప్రభుత్వం సాధ్యసద్యాలను పరిగణలోకి తీసుకుని నిరుపేదలకు నీడ కల్పించాలనే ఉద్దేశ్యంతో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి వినూత్న తరహాలో చర్యలు చేపడుతున్నది. ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు కేటాయించింది. అసలు అర్హులైన వారిని లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని ఆదేశించింది. ఈ మేరకు ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయడానికి అధికారులను ఆదేశించింది. కాగా భవన నిర్మాణ కార్మికులు మాత్రం రూ.5 లక్షలతో ఇంటి నిర్మాణం పూర్తి కాదని, మరో రూ.1.50 లక్షలు సమకూర్చుకోవాలని ఖచ్చితంగా ప్రకటించడం గమనార్హం. దాంతో సొంత జాగా ఉన్న వాళ్లు కూడా ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి పునాదులు కట్టుకోవడానికి ముందడుగు వేసిన వారే వెనుకడుగు వేసేశారు. ప్రస్తుతం సిమెంట్, తుప్పు పట్టిన ఇనుము, సలాకా, కంకర, ఇసుక ధరలు మంటలు రేపుతున్నాయి. అలాంటి తరుణంలో ఇల్లు కట్టి చూడు, పెళ్లి చేసి చూడు అన్న చందంగా లబ్దిదారులు నీరస పడిపోయారు. అలాంటి తరుణంలో ఇంకా ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి అర్హులైన లబ్దిదారులను ఎంపిక చేయడానికి నిర్దేశించిన పదవికాలంలో సుమారు సగం దాకా కాలం గడిచిపోయింది. ఇప్పటికే ఎంపిక చేయాల్సిన లబ్దిదారుల జాబితా ఐదు ఏండ్ల కాలంలో పూర్తి అవుతుందా అని విపక్షాలు గత పదేండ్ల పరిపాలన కాలాన్ని గుర్తు చేసుకుంటూ అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే రాష్ట్ర ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి అర్హులైన లబ్ధిదారులకు మలేషియా టెక్నాలజీతో రూ.5 లక్షలకే ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వడానికి ఒక ప్రైవేట్ కంపెనీతో ఒప్పందం చేసుకోవడం గమనార్హం. తొలి విడతగా రాష్ట్రంలోని నాలుగు జిల్లాలను ఎంపిక చేసింది. తొలి విడతగా నిర్మించిన మోడల్ హౌజ్ ను పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వం నాలుగు జిల్లాల్లో ఇందిరమ్మ ఇంటి నిర్మాణ బాధ్యతలు అప్పగించినట్లు తెలిసింది. దీంతో సొంత జాగా ఉన్న లబ్ధిదారులు తొలుత జాగా ఉన్న వారికి ఇంటి నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తామని స్పష్టం చేసింది. ఈ క్రమంలో పరకాల ప్రాంతానికి చెందిన జాగా ఉన్న లబ్ధిదారులకు కేవలం 45 గజాల స్థలంలో 18!!22 వైశాల్య పరిధిలో హాల్, బెడ్ రూం, బాత్ రూం, కిచెన్ లాంటివి నిర్మించడం జరుగుతుందని ప్రకటించింది. దాంతో నిరుపేదలైన లబ్ధిదారులు కేసీఆర్ హయాంలో డబుల్ ఇండ్లలా కాకుండా ఇందిరమ్మ మోడల్ హౌజ్ నిర్మాణానికి శ్రీకారం చుట్టడం పట్ల నిరుపేదలైన అర్హులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. జాగా లేని వారికి జాగాతో పాటు ఇందిరమ్మ మోడల్ హౌజ్ కట్టిస్తామని చెప్పడంతో తమ సొంతింటి కల సాకారం అవుతుందని సంబరపడిపోతున్నారు. అయితే గతంలో ప్రభుత్వ హయాంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకున్న వారికి బిల్లులే రాలేదు. బిఆర్ఎస్ హయాంలో పార్టీ అనుయాయులకే తప్ప నిరుపేదలకు లబ్ధి లేదు. ఈ సారియైనా నిరుపేదలకు నీడ శాశ్వతమయ్యేనా? అనే సందేహాలు పలువురు వ్యక్తం చేస్తున్నారు.

## ఎల్కతుర్తిలో ఘోర రోడ్డు ప్రమాదం

### ఒకరు మృతి.....

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*

మండల కేంద్రంలో స్థానిక ఎస్బిఐ సమీపంలో. లోకిని సమ్మయ్య 67 తన ద్విచక్ర వాహనం నుండి వెళ్తున్న క్రమంలో హనుమకొండ నుండి ముల్కనూర్ వైపు వెళ్తున్న కారు టీఎస్ ఓ త్రీ ఎఫ్ ఎ 3267 గల కారు ముల్కనూర్ కు వెళుతుండగా ప్రమాదం జరిగినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు మృతుడు లోకి సమ్మయ్య కుమారుడు గత ఐదు సంవత్సరములు క్రితం కుమారుడు మృతి చెందడం తీరిపోక ముందే తండ్రీ మృతి చెందడం బాధాకరమని కుటుంబ సభ్యులు తెలిపారు ప్రమాదానికి సంబంధించిన కారణాలు పూర్తి వివరాలు మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం పంచనామ చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు.....




## గుండెపోటుతో పిఎసిఎస్ వాచ్ మెన్ మృతి..!

*మహదేవపూర్, జూన్ 1, ప్రభాతవార్త*



మహదేవపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మహదేవపూర్ లో నైట్ వాచ్ మెన్ గా విధులు నిర్వహిస్తున్న తుంగల లస్మయ్య ఆదివారం రోజున గుండె పోటు తో మృతి చెందారు. వారి మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి ని వ్యక్తం చేస్తూ వారి ఆత్మకు శాంతి చేకురాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన ప్యాక్స్ చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి. అతని మరణంతో గ్రామంలో విషాద శాయాలు అలుముకున్నాహి. పలువురు నాయకులు వారి ఆత్మకు శాంతిని చేకూర్చాలని ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

## నూతన వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న పక్కల సడవలి

*మహాముత్తారం, జూన్ 1, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన పల్లెర్ల తిరుపతి సుజాతల కుమార్తె (దీక్ష) నూతన వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని మహా ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పక్కల సడవరి ఆశీర్వదింపజేశారు. ఈ కార్యక్రమంలో నర్సింగాపూర్ మాజీ సర్పంచ్ లక్కిరెడ్డి శ్రీనివాసరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు ఖయ్యూం, సీనియర్ నాయకులు పుల్లారెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు శంకర్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలి

### - మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 1 :*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని ఏరియా జీఎం దుర్గం రామచందర్ అన్నారు. ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడారు. మణుగూరు ఏరియా పీవీకాలనీ భద్రాద్రి స్టేడియంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో భాగంగా సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రముఖ సినీ, జబర్దస్త్ కళాకారుల ప్రదర్శనలు, డాక్టర్ దయాకర్ స్వామి మిమిక్రీ ప్రదర్శన, స్థానిక కళాకారులచే చక్కని నృత్యప్రదర్శనలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఉత్తమ ఉద్యోగులకు సన్మానం నిర్వహించడం జరుగుతుందన్నారు. సింగరేణీయులు, వారి కుటుంబసభ్యులు, కార్మిక సంఘాల నాయకులు, మణుగూరు మండల, పట్టణ పరిసర గ్రామాల ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని ఆవిర్భావ ఉత్సవాలను జయప్రదం చేయాలని ఆయన తెలిపారు.

## ఈనెల 2న వేతనంతో కూడిన సెలవు ప్రకటించాలి

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 1 :*

స్వరాష్ట్ర సాధనలో సింగరేణి ఉద్యోగులు పాత్ర కీలక పాత్ర పోషించారని రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జూన్ 2న సింగరేణి ఉద్యోగులకు వేతనంతో కూడిన సెలవుదినంగా ప్రకటించాలని మణుగూరు ఏరియా హెచ్ఎంఎస్ బ్రాంచి వైస్‌ప్రెసిడెంట్ కొడిపల్లి శ్రీలత అన్నారు. ఆమె ఆదివారం విలేకరులతో మాట్లాడారు. సకలజనుల సమ్మెతో పాటు తెలంగాణ రాష్ట్ర సాధనకు ముఖ్య పాత్ర పోషించిన యావత్‌సింగరేణి ఉద్యోగులకు వేతనంతో కూడిన సెలవు ప్రకటించాలని కోరారు.

## నాణ్యమైన విద్య అందించడంలో ప్రభుత్వాలు బాధ్యతలను విస్మరిస్తున్నాయి

*గార్ల, జూన్1 ప్రభాతవార్త:*



ప్రభుత్వ బడుల్లో పిల్లలకు నాణ్యమైన మెరుగైన విద్యను అందించడంలో ప్రభుత్వాలు తమ బాధ్యతలను విస్మరిస్తున్నాయని టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్రకార్యదర్శి ఎస్. మల్లారెడ్డి అన్నారు. ఎన్‌రోల్‌మెంట్ ప్రచారజాతలను విజయవంతం చేయాలని కోరుతు మనపిల్లలను మన ఊరిబడిలో చేర్పిద్దామని, నాణ్యమైన విద్యను పొందుదామని టిఎస్‌యుటిఎఫ్ మండల కమిటి ఆద్వర్యంలో నిర్వహించిన ప్రచారజాతలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు సమాజంలో పెరుగుతున్న ఆర్థిక అంతరాల కారణంగా పాఠశాలల ఎంపిక స్టేటస్ సింబల్‌గా మారిందన్నారు. ప్రజల బలహీనతను ఆసరాగా తీసుకొని గతప్రభుత్వం కొన్నివందల గురుకులాలను పెట్టికొంతమంది విద్యార్థులకు మాత్రమే నాణ్యమైన విద్యను అందిస్తు గొప్పలు చెప్పుకుంటుందని విమర్శించారు. సామాజిక బాధ్యత కలిగిన ఉపాద్యాయ సంఘంగా తెలంగాణ రాష్ట్రైక్య ఉపాద్యాయ ఫెడరేషన్ ప్రభుత్వ బడుల బాగుకోసం, పిల్లలకు అంతరాలు లేని నాణ్యమైన విద్యను అందించడానికి నిరంతరం కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు పక్రీయను ఒక క్యాంపైన్‌గా జూన్5వరకు స్వచ్ఛందంగా నిర్వహించాలని నిర్ణయంచిందని ఉపాద్యాయులందరు ప్రచారజాతలో బాగస్వాములు కావాలని కోరారు. ప్రభుత్వ బడుల్లో తరగతికి ఒక ఉపాద్యాయుడు ఉండేలా చూడాలని, నాణ్యమైన మద్యాహ్న భోజనంతో పాటు పిల్లలకు ఉదయం అల్పాహారం, సాయంత్రం స్నాక్స్ ఇచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సంఘం జిల్లా అద్యక్షులు ఎ.మురళికృష్ణ, ప్రధానకార్యదర్శి షేక్ యాకూబ్, మండల అద్యక్షులు మాచర్ల సుందర్‌కుమార్, కార్యదర్శులు కె. శ్రీనివాస్, జి.భద్రునాయక్, మాచర్ల శశికుమార్, నాగరాజు, రమేష్, రాజు, వెంకన్న, తదితరులున్నారు.

## మణుగూరు ఏరియా ఉత్తమ ఉద్యోగులు

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 1:*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో విధులు నిర్వహిస్తూ పనిలో ఎంతో నిబద్ధత, నైపుణ్యత చూపుతూ అంకితభావంతో పనిచేస్తున్న ఇద్దరిని ఉత్తమ, అత్యుత్తమ ఉద్యోగులుగా ఎంపిక చేసినట్లు ఏరియా డీజీఎం(పర్సనల్) సలగల రమేష్ ఆదివారం తెలిపారు. పీకేఓసీలో మేనేజర్‌గా పనిచేస్తున్న కె. సురేష్‌కుమార్‌ను అత్యుత్తమ ఉద్యోగిగా, మణుగూరు ఓసీలో హెడ్‌ఓవర్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్న మోసెస్ డ్యాంజెల్‌ను ఉత్తమ ఉద్యోగిగా ఎంపిక చేయడం జరిగిందని, ఈ నెల 2న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో వీరిని ఘనంగా సన్మానించడం జరుగుతుందన్నారు. అత్యుత్తమ ఉద్యోగిగా ఎంపికైన కె. సురేష్‌కుమార్‌నును కొత్తగూడెం కార్పోరేట్ సెంట్రల్ ఫంక్షన్‌లో సన్మానించడం జరుగుతుందని, ఉత్తమ ఉద్యోగిగా ఎంపికైన మోసెస్ డ్యాంజెల్‌ను మణుగూరు ఏరియా భద్రాద్రి స్టేడియం వేడుకలలో సన్మానించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## విద్యార్థులు సాంస్కృతిక పోటీల్లో రాణించాలి

*కొత్తగూడెం, జూన్ 1 - ప్రభాతవార్త:*

ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు పుస్తకాల పురుగులుగా మారుతున్నారని, అలా కాకుండా సాంస్క ృతిక పోటీల్లో, క్రీడల్లో రాణించినప్పుడే వారు మానసిక ఉల్లాసంగా ఉంటారని జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ అన్నారు. కొత్తగూడెం పట్టణంలోని పద్మశాలి భవన్ లో రైసింగ్ స్టార్ డాన్స్ అకాడమీ వారి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన జిల్లాస్థాయి సూపర్ డాన్స్ సీజన్ 2 పోటీలకు ముఖ్య అతిథిగా కామేష్ హాజరై డాన్స్ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను అందించారు. అనంతరం కామేష్ మాట్లాడుతూ... తల్లిదండ్రులు తమ పిల్లలను ఉదయం నుంచి రాత్రి వరకు కేవలం పుస్తకాలకే పరిమితం చేస్తున్నారని అన్నారు. ఇలా చేయడం వల్ల వారిలో దాగి ఉన్న కళలను బయటకు తీయలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అలా కాకుండా ప్రతీ ఒక్కరిలో అంతర్లీనంగా ప్రతిభ దాగి ఉంటుందని ఆ ప్రతిభను గుర్తించి, వారికి తగిన శిక్షణను ఇస్తే అద్భుతాలు సృష్టించవచ్చునని అన్నారు. డాన్స్ పోటీలకు విచ్చేసిన చిన్నారులను చూస్తుంటే ముచ్చటేస్తుందన్నారు. ఎలాంటి బెరుకు లేకుండా చిన్నారులు అద్భుతంగా తమ నృత్యాన్ని ప్రదర్శించారని కొనియాడారు. కొత్తగూడెం కళాకారులు జిల్లా స్థాయిలోనే కాకుండా రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. సూపర్ డ్యాన్సర్ 1వ సిరీస్ వల్లే 2వ సిరీస్ పోటీలు చాలా చక్కగా నిర్వహించిన డాన్స్ మాస్టర్స్ కనకం ప్రవీణ్ కుమార్, సందెబోయిన సంపత్ కుమార్ లను ప్రత్యేకంగా అభినందించారు. న్యాయనిర్ణేతలుగా రచ్చ మధు, కడారి వెంకట్, భద్రాచలం శ్యామ్ లు వ్యవహరించారు.

## జీకేవోసీలో సింగరేణి వనమహోత్సవం

### - డంప్ యార్డులో మొక్కలు నాటిన సింగరేణి సీఎండీ

### - పాల్గొన్న డైరెక్టర్లు, జీఎంలు, కార్మికులు

*కొత్తగూడెం, జూన్ 1 - ప్రభాతవార్త:*

సింగరేణి వ్యాప్తంగా తలపెట్టిన వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆదివారం కొత్తగూడెం ఏరియా లోని జికేఓసిలో గల డంప్ యార్డ్ పై వనమహోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సింగరేణి సీఎండీ బలరాం (ఐఆర్ఎస్) పాల్గొన్నారు. ముందుగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు సంస్థ సీఎండీకి పుష్పగుచ్ఛాన్ని ఇచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ... సింగరేణి సంస్థ మొక్కలు నాటడంలో ముందు వరుసలో ఉంటుందని బొగ్గు ఉత్పత్తిలో భాగంగా సింగరేణి సంస్థ తప్పక మొక్కలు/చెట్లను నాటాలని అలాగే చుట్టుపక్కల ప్రభావిత ప్రాంతాల వారికి కూడా మొక్కలను నాటి వాటిని పరిరక్షించేలా ప్రోత్సహించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. వారు ఇప్పటివరకు 19,000 పైచిలుకు మొక్కలను నాటడం జరిగిందని ఈరోజు ఈ కార్యక్రమంలో 300 మొక్కలను నాటుతానని తెలియజేశారు. ప్రతి ఉద్యోగి మొక్కను నాటడం బాధ్యతగా స్వీకరించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. మొక్కలు నాటడం వలన వాతావరణ సమతుల్యమై ప్రకృతి విపత్తులు సంభవించకుండా ఉంటాయని తెలియజేశారు. ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా జిఎం మాట్లాడుతూ... వనమహోత్సవములో భాగంగా కొత్తగూడెం ఏరియా కు నిర్దేశించిన 85 హెక్టార్లలో 3.5లక్షల మొక్కలు నాటడానికి ప్రణాళికలు చేస్తున్నామని, దానిలో భాగముగా ఈ రోజు ఓసి నందు 01 హెక్టార్లలో దాదాపు 500 మొక్కల మొక్కలను నాటడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం అనంతరం చైర్మన్ గారు నూతనంగా ప్రారంభించిన జల సిందువు నీటి బిందువు కార్యక్రమంలో భాగంగా కొత్తగూడెం ఏరియాకు ఎనిమిది కుంట చెరువులను తీయాలని నిర్దేశించారు, అందులో భాగంగా ఆ నిర్మాణ పనులు అన్ని పూర్తయ్యాయని జిఎం గారు తెలియజేశారు, జీకే ఓసి లోని నిర్మించిన కుంటచెరువుని చైర్మన్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్‌తో పాటు డైరెక్టర్ ఆపరేషన్ ఎల్.వి సూర్యనారాయణ, డైరెక్టర్ ప్రాజెక్ట్స్ ఆన్ ప్లానింగ్ అండ్ పా కొప్పుల వెంకటేశ్వర్లు, ఫారెస్ట్ అండ్ ఎన్విరాన్మెంట్ అడ్వైజర్ మోహన్ చంద్ర పర్గిన్, కొత్తగూడెం ఏరియా జిఎం ఎం షాలెం రాజు, జిఎం ఎన్విరాన్మెంట్ బి. సైదులు, ప్రాజెక్ట్ ఆఫీసర్ జీకే ఓ సి ఎం శ్రీ రమేష్, ఏరియా ఇంజనీర్ కే సూర్యనారాయణ రాజు, కొత్తగూడెం ఏరియా అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శి జే గట్టయ్య, కొత్తగూడెం ఏరియా ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, కొత్తగూడం ఏరియా అధికారుల సంఘం అధ్యక్షులు ఎం వి నరసింహారావు, ఎస్ఓ టు జిఎం జీవి కోటి రెడ్డి, ఏజిఎం (సివిల్) సిహెచ్.రామకృష్ణ, ఏజిఎం ( ఫైనాన్స్) కె. హన సుమలత, డిజిఎం (పర్సనల్) బి. శివ కేశవరావు, డిజిఎం (ఐఈడి) ఎన్.యోహాన్, ఎస్ఓఎం ఎన్విరాన్మెంట్ టి.సత్యనారాయణ, ఫారెస్ట్ మేనేజర్ హరినారాయణ, జికేఓసి మేనేజర్ రామచంద్ర మురళి, ఐటి మేనేజర్ శేషశ్రీ, జికేఓసి ఓసి అధికారులు, ఇతర నాయకులు , సూపర్వైసర్లు, ఉద్యోగులు, ఎస్ఎన్‌పిసి సిబ్బంది మరియు డిఎల్ఆర్ కార్మికులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం, సత్తుపల్లిలో జాబ్‌మేళా నిర్వహించాలి

### - సీఎండీకి వినతి పత్రం అందజేసిన ఐఎన్‌టీయూసీ నాయకులు

*రుద్రంపూర్, జూన్ 1 - ప్రభాతవార్త:*

సింగరేణి సంస్థ లో పర్యావరణ పరిరక్షణలో భాగంగా వన మహోత్సవ కార్యక్రమం జీ.కే. ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టు పౌండ్ 3 ఏరియా నందు కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శాలెం రాజు ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో, ముఖ్యఅతిథిగా సింగరేణి సంస్థ సీ.ఎన్.ఎండి. శ్రీ ఎన్ బలరాం నాయక్, ఐ.ఆర్.ఎస్, వారితోపాటు డైరెక్టర్ ఆపరేషన్ శ్రీ ఎల్.వి సూర్యనారాయణ, ప్రాజెక్ట్ ప్లానింగ్, డైరెక్టర్ (పా)శ్రీ కొప్పుల వెంకటేశ్వర్లు, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ పాల్గొని మొక్కలు నాటడం జరిగింది. అనంతరం వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఐఎన్టియుసి నాయకులతో కలిసి కొత్తగూడెం మరియు సత్తుపల్లి ఏరియాలలో మెగా జాబ్ మేళా నిర్వహించాలని సింగరేణి సంస్థ సీ.ఎన్.ఎండి. ఎన్ బలరాం నాయక్, ఐ.ఆర్.ఎస్ కు మెమోరాండం ఇవ్వడం జరిగింది, పిట్ కార్యదర్శులు గోపు కుమారస్వామి, చిలక రాజయ్య ఎండి సత్తార్ పాషా, సంగారావు, బ్రాంచ్ కార్యదర్శులు సకినాల సమ్మయ్య, విప్లవ రెడ్డి, అసిస్టెంట్ సెక్రటరీ నాగేశ్వరరావు, భరత్, నాయకులు వసంత్ కుమార్, రాజేంద్రప్రసాద్, నాయకులు కార్యకర్తలు మిత్రులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ ఆఫీసర్ క్లబ్ లో మేనేజర్ ముసుగులో అక్రమాలు

ప్రభాత వార్తా సుబేదారి:

గోలి గోపాల్ రెడ్డి అనే వ్యక్తి 2015 సం.లో వరంగల్ ఆఫీసర్ క్లబ్ లో అప్పటి జాయింట్ సెక్రెటరీ గారి ద్వారా నేను దానికి మేనేజర్ గా జాయిన్ అయినాడు, ఎలాగైనా సులబంగా డబ్బులు సమపాదించాలని నిర్ణయించుకొని, ఎవరైనా క్లబ్ లో మెంబర్ షిప్ కొరకు క్లబ్ వస్తే వారికి క్లబ్ ఎంట్రీ ఫీజు రూ.1,40,000/వుంటుంది అని చెప్పడం తో వారు జాయిన్ కావడానికి వస్తే వారి వద్ద నుండి జాయినింగ్ ఫీజు తీసుకొని వారికి ఒక ఐడి కార్డ్ ను ఇచ్చేవాడు, కానీ వారి వివరాలు మాత్రం క్లబ్ మినట్స్ బుక్ లో ఎంట్రీ చేసే వాడు కాదు. అట్టి డబ్బులను స్వంత ఆవసరాలకు వాడుకునేవాడు, ఇలా మొత్తంగా కలిపి సుమారు రూ.1,30,00,000/ ల వరకు తీసుకొని వాటిని క్లబ్ అకౌంటు లో కట్టలేదు. అదే విదంగా 2019 సం.లో అప్పటి జాయింట్ సిక్రెటరీ అయిన చెరుకు వెంకట రాజీరెడ్డి కూడా సుమారు కొంత మంది వ్యక్తులను క్లబ్ లో జాయిన్ కావడానికి తీసుకొని వచ్చి, అందులోని ముగ్గురికి సంబంధించిన డబ్బులు 4,20,000/ డబ్బులను గోలి గోపాల్ రెడ్డి ఇవ్వగా వాటిని కూడా క్లబ్ అకౌంటు లో కట్టకుండా వాడుకున్నాడు. అలాగే సదరు అలాగే చెరుకు వెంకట రాజీరెడ్డి మిగతా వారి వద్ద నుండి తీసుకున్న డబ్బులు సుమారు రూ.60,00,000/ ల వరకు తన స్వంత అవసరాలకు వాడుకొన్నాడు.అట్టి సమయం లో గోలి గోపాల్ రెడ్డి కి క్లబ్ లో షటిల్ బాయ్ గా పని చేసే పొడిశెట్టి రవీందర్ పరిచయం కావడంతో అతనికి కూడా ఎవరైనా క్లబ్ లో జాయిన్ కావడానికి వుంటే తీసుకరా కమిషన్ ఇస్తాను అని చెప్పగా అతను ఏడుగురు వ్యక్తులను తీసుకరావడంతో వారి ఒక్కొక్కరి వద్ద నుండి రూ.1,50,000/ రూపాయలు ఎంట్రీ ఫ్రీ గా తీసుకొని వారికి ఐడి కార్డ్స్ ఇచ్చినాడు. ఆ తరువాత కూడా మరో ఏడుగురు మందిని తీసుకొని రాగా వారి ఒక్కొక్కరి వద్ద నుండి రూ. 2,00,000/ తీసుకొని వారికి ఐడి కార్డ్స్ ఇచ్చినాడు,. వారి వద్ద తీసుకున్న డబ్బులను క్లబ్ అకౌంటు లో కట్టకుండా స్వంతానికి వాడుకున్నాడు. అట్టి డబ్బుల లో నుండి సదరు పొడిశెట్టి రవీందర్ కు పలు ధపాలుగా కలిపి రూ. 10,00,000/ ల వరకు యిచ్చినాడు. ఈ విషయం క్లబ్ బార్ లో పనిచేసే శ్రీనివాసు కు తెలియడంతో అతడిని కూడా కొంత మందిని తీసుకొస్తే, అతనికి కూడా కొంత కమిషన్ ఇస్తాము అని గోలి గోపాల్ రెడ్డి రాజీ రెడ్డి మరియు రవీందర్ లము కలిసి శ్రీనివాసు కు ఆశా చూపినారు. అందుకు మేము శ్రీనివాసు కు రూ.10,00000/ రూపాయలు ఇస్తాము అని చెప్పి, తరువాత ముగ్గురు మాట మార్చి డబ్బులు ఎక్కడివి, ఇచ్చేదే లేదు ఏమి చేసుకుంటావో చేసుకో అని చెప్పడంతో, అతను తేదీ, 18.04.2024 రోజున సాయంత్రము క్లబ్ లో మొదటి అంతస్తు లో నవారు పట్టి తో సీలింగ్ ఫ్యాన్ కు ఉరి పెట్టుకొని చనిపోయినాడు మరియు అతని చావు కి కారణము గోలి గోపాల్ రెడ్డి మరియు రాజ్ రెడ్డి, రవీందర్ అనే వీడియో తన కొడుకు సెల్ కు పంపినాడు, ఆ విషయం లో సుబేదారి స్టేషన్ లో కేసు నమోదు అయినది. ఆ తరువాత క్లబ్ లో కమిటీ వేసి విచారణ చేయగా సదరు గోలి గోపాల్ రెడ్డి సుమారు రూ. 1,30,00,000/, అలాగే చెరుకు వెంకట రాజీరెడ్డి సుమారు రూ. 60,00,000/ మరియు పొడిశెట్టి రవీందర్ సుమారు రూ.10,00,000/, క్లబ్ లో ఎంట్రీ పెట్టకుండా వారి స్వంత అవసరాలకు వాడుకున్నట్టుగా క్లబ్ కమిటీ నివేధిక సమర్పించినది. ఈ ముగ్గురు కుమ్మక్కు అయ్యి మొత్తంగాను రూ.2,00,00,000/ క్లబ్ లో ఎంట్రీ పెట్టకుండా వారి స్వంత అవసరాలకు వాడుకున్నారు.వీరు సుమారు 145 సభ్యులకు మాయమాటలు చెప్పి డబ్బులు తీసుకున్నారు.ఇట్టి విషయం లో వారి మీద సుబేదారి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయినదని తెల్పి వారు ముగ్గురు కలిసి క్లబ్ వాళ్ళతో మాట్లాడుకుందామని ఆఫీసర్ క్లబ్ కి రావడం లో, సుబేదారీ పోలీస్ వారు వచ్చి వీరిని అదుపులోకి తీసుకున్నారు.ఈ కేసు దర్యాప్తు లో ప్రతిభ కనబరిచనిన ఎస్సై రామరావు, ఏఎస్ఐవేంకటేశ్వర రావు, శ్రీనివాస స్వామి, రోషన్ అల్, ఉమేశ్ మరియు దేవేందర్ లను అభినందించిన సుబేదారి సిఐ పి. సత్యనారాయణ రెడ్డి.



## బాపూజీని జాతిపితగా ప్రకటించాలి

### పోప అధ్యక్షుడు డాక్టర్ రాజేశ్వర ప్రసాద్

పరకాల జూన్ 1 (ప్రభాత వార్త)

తొలి మలిదశ తెలంగాణ ఉద్యమాల్లో అన్ని తానై ముందు నిలిచిన నికార్సైన తెలంగాణ పోరాట యోధులు కొండా లక్ష్మణ్ బాపూజీ ని తెలంగాణ జాతిపితగా ప్రభుత్వం ప్రకటించాలని పరకాల పోప అధ్యక్షుడు డాక్టర్ పి రాజేశ్వర ప్రసాద్ డిమాండ్ చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన ప్రాణ ఉన్నంతవరకు పోరాడిన బాపూజీని ప్రభుత్వం గుర్తించి అధికారికంగా జాతిపితగా గౌరవించాలని ఆయన కోరారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా బాపూజీ భావజాల వ్యాప్తి కోసం జరుగుతున్న కార్యక్రమాల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజు బాపూజీ విగ్రహాల వద్ద జాతీయ పతాకాలను ఆవిష్కరించాలని ఫెడరేషన్ ఇచ్చిన పిలుపు మేరకు ఆదివారం సాయంత్రం పరకాలలోని కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద పోస్టర్లు కరపత్రాలను డాక్టర్ రాజేశ్వర ప్రసాద్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి కొండా లక్ష్మణ్ బాపూజీ ఫెడరేషన్ హన్మకొండ జిల్లా కన్వీనర్ మెండు.రవీందర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజేశ్వరప్రసాద్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర ఉద్యమంలో, ఆ తర్వాత హైదరాబాద్ సంస్థాన విముక్తి పోరాటంలో ముందు నిలిచిన కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన మంత్రి పదవికి రాజీనామా చేసిన తెలంగాణ వాది అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన ప్రాణం ఉన్నంతవరకు పోరాడి తన ఇంటిని ఆస్తులను ఉద్యమానికి త్యాగం చేసిన గొప్ప త్యాగధనుడు కొండ లక్ష్మణ్ బాపూజీ అని పేర్కొన్నారు ప్రభుత్వం ఆయనను గుర్తించి అధికారికంగా తెలంగాణ జాతిపితగా ప్రకటించాలని రాజేశ్వర ప్రసాద్ కోరారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం బాపూజీకి భారతరత్న ప్రకటించాలని ఆయన జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని డాక్టర్ రాజేశ్వర ప్రసాద్ కోరారు. ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు బాసని దయాకర్, దాసరి బిక్షపతి, పద్మశాలి ఫైనాన్స్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు రాచర్ల అశోక్ తౌటమ్ మధుసూదన్, పద్మశాలి ట్రస్ట్ బోర్డ్ ప్రధాన కార్యదర్శి చిదురాల దేవేందర్, పోపా ప్రధాన కార్యదర్శి దుంపేటి నాగరాజు, ట్రస్టు బోర్డు సభ్యులు మెరుగు శ్రీనివాస్, దార్న కుమారస్వామి, పట్టణ పద్మశాలి సంఘం నాయకులు ఆడెపు కుమారస్వామి, పెగడ సంపత్, చల్లా లక్ష్మణ్, శాయంపేట పద్మశాలి సంఘం నాయకుడు బింగి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



## మిగులు భూములపై పట్టింపేది..!

### నిరక్ష్యం వహిస్తున్న సంబంధిత అధికారులు

ఐనవోలు,జూన్01,ప్రభాతవార్త

ప్రభుత్వ మిగులు ఇండ్ల స్థలాల భూములు కబ్జాకు గురవుతూ స్వా హా అవుతున్న విషయాన్ని పలు మార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టింపు కరు వైంది.వివరాల్లోకి వెళితే హనుమ కొండ జిల్లా,ఐనవోలు మండలం కక్కిరాలపల్లి గ్రామం లో గత ప్రభు త్వాలు రైతుల నుంచి భూములు కొనుగోలు చేయడంతో పాటు ప్రభు త్వ భూమిని సైతం గూడు లేని ని రుపేదలకు ఇళ్ల స్థలాలను పంపిణీ చేయగా మిగులు భూ ములను కొందరు కబ్జాదారులు మిం గేసారని ఇటీవల వార్త దినపత్రికలో ప్రచురితమైన విషయం విధితమే.వివాదాలకు నిలయంగా మారిన ప్రభు త్వ మిగులు భూములను స్వా ధీనం చేసుకోవాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇట్టి భూమి కారణంగా ఓ మహిళపై దాడి జరిగి ఆసుపత్రి పాలైంది.కాగా పోలీసులకు,రెవెన్యూ ,పంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేసి రోజులు గడుస్తున్న పట్టించుకోవడం లేదని బాధితులు వాపోయారు.గ్రామంలో ప్రభుత్వ మిగులు భూములు కబ్జాకు గురవు తున్నాయని సంబంధిత అధికారు లు అట్టి స్థలాలను సందర్శించిప్పటికీ స్వాధీనం చేసుకోకుండా జాప్యం చేయడంలో అంతర్యం ఏమిటని ప్రజలు పెదవివిరుస్తున్నారు.అన్యక్రాంతం అవుతున్న ప్రభుత్వ భూములను కాపాడాల్సిన అధికారులే పట్టింపు లేకుండా చూ సి చూడనట్లు వ్యవహరించడం పట్ల అధికారుల తీరుపై ప్రజలు మండిపడుతున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రభుత్వ మిగులు భూములను స్వాధీన పరచుకొని ప్రజా ప్రయోజ నాల కోసం వినియోగించుకునేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.




## తెలంగాణ కోసం కొట్లాడినోడు కేసీఆర్

### కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో అని తెగించినోడు మా నాయకుడు

### ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్

జూన్ 1, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

ఆదివారం బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో దాస్యం వినయ్ భాస్కర్ మీడియాతో మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా ఏర్పడిన పార్టీ నాటి టీఆర్ఎస్ నేటి బీఆర్ఎస్ పార్టీ అని అన్నారు.కేసీఆర్, తెలంగాణ రాష్ట్ర ప్రజల ఉద్యమ ఫలితమే స్వరాష్ట్రం, కేసీఆర్‌ది తెలంగాణ ప్రజలది పేగుబంధం విడదీయలేని అనుబంధం అని అన్నారు.సకల జనులను ఏకం చేసి



గమ్యాన్ని ముద్దాడిన మహానాయకుడు కేసీఆర్. 14 ఏండ్ల పాటు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటే లక్ష్యంగా పోరాడిన యోధుడు కేసీఆర్, సాధించిన తెలంగాణను 10 ఏండ్లలో దేశంలోనే అగ్రభాగన నిలిపిన గొప్ప పరిపాలన దక్షుడు కేసీఆర్ అని అన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేందుకు 420 హామీలు, 6 గ్యారెంటీలు ఇచ్చింది. కానీ ఈ 18 నెలల కాలంలో ఏ ఒక్క హామీని పూర్తి స్థాయిలో అమలు చేసిన పాపాన పోలేదు, కాంగ్రెస్ హామీలు అన్ని అమలు చేసే వరకు పోరాడుతాం, కాంగ్రెస్ హయాంలో అన్ని వర్గాలకు అన్యాయం జరుగుతోంది...తెలంగాణకు ద్రోహం చేసింది, దగా చేసింది కాంగ్రెస్ పార్టీ, ప్రజలందరు ఇప్పుడు కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారు.గాంధీ, అంబేద్కర్ మార్గాల్లో నాడు ఉద్యమాన్ని, ఆ తరువాత ప్రభుత్వాన్ని కేసీఆర్ నడిపారు.కేసీఆర్ హయాంలో సంక్షేమం అభివృద్ధి రెండే ఆజెండాగా ముందుకుపోవడం జరిగింది.బీజేపీ పార్టీ తెలంగాణకు తీరని అన్యాయం చేసింది, బీజేపీ 10 ఏండ్ల పాలనలో ఏ నాడు ప్రత్యేక నిధులు మంజూరు చేసిన పాపాన పోలదు, తెలంగాణను దగా చేస్తున్న పార్టీ బీజేపీ పార్టీ అని అన్నారు.విభజన చట్టంలోని హామీలను కూడా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమలు చేయకుండా తుంగలో తొక్కింది, 8 మంది బీజేపీ పార్లమెంట్ సభ్యులు తెలంగాణకు తెచ్చిన నిధులు ఏమీ లేవు, కాంగ్రెస్, బీజేపీ పార్టీ లు తెలంగాణ ప్రజలను మోసం చేశాయి, దగా చేశాయి అని అన్నారు.కార్యక్రమంలో మాజీ చైర్మన్లు నాగూర్ల వెంకటేశ్వర్లు, మర్రి యాదవ రెడ్డి, కార్పొరేటర్లు బొంగు అశోక్ యాదవ్, సంకు నర్సింగ్, ఇమ్మడి లోహిత రాజు, నల్లా స్వరూప రాణి రెడ్డి, సోదా కిరణ్, మాజీ కార్పొరేటర్లు ఉడతల సారంగపాణి, జోరిక రమేష్, పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్, నాయకులు పత్తి సంపత్ రెడ్డి, వీరేందర్, పుల్లయ్య, నవీన్, యాకుబ్, రఘు, చాగంటి రమేష్, బచ్చు అనిల్ కుమార్ నాయకులు పాల్గొన్నారు.

## దోస్త్ తొలివిడతలో అడ్మిషన్ పొందిన విద్యార్థినుల సెల్ఫ్ రిపోర్టింగ్ చివరి తేదీ జూన్ 6

ప్రభాతవార్త హన్మకొండ విద్యా విభాగం జూన్ 1 :

స్థానిక పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల(స్వయం ప్రతిపత్తి) హనుమకొండలో దోస్త్ 2025 డిగ్రీ అడ్మిషన్స్ కు సంబంధించి మొదటి విడతలో సీటు పొందిన ప్రతి ఒక్క విద్యార్థిని జూన్ 6వ తారీకు లోపు విధిగా సెల్ఫ్ రిపోర్ట్ చేయాలని ప్రిన్సిపాల్ బి చంద్రమోళి కోరారు.రెండవ విడతలో అప్లై చేసుకోవాలనుకునే వారికి చివరి తేదీ 8 జూన్ అని తెలిపారు.ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత సాధించినటువంటి విద్యార్థులు డిగ్రీలో అడ్మిషన్ పొందాలి అంటే తప్పనిసరిగా దోస్తు ద్వారానే అడ్మిషన్ తీసుకోవాల్సిందిగా సూచించారు.పింగిళి ప్రభుత్వ కళాశాల (అటానమస్) ముఖ్యంగా రాష్ట్రంలో విద్యార్థినులకు నాణ్యమైన విద్యను అందిస్తున్న కళాశాలలో పింగిళి కళాశాల ఒకటని, ప్రస్తుత కాలానికి అనుగుణంగా ఉండే కొత్త కోర్స్ లను కూడా ఈ సంవత్సరం కళాశాలలో ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు.కళాశాలలో అన్ని అర్హతలు ఉన్నటువంటి అధ్యాపకులచే బోధన జరుగుతుందని మరియు ఎన్ సి సి, స్పోర్ట్స్ ఎన్ యస్ యస్ మొదలగు అన్ని రంగాలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. విద్యార్థినులకు నైపుణ్యాలను నేర్పించడం కళాశాల యొక్కా ముఖ్య ఉద్దేశం. కాబట్టి ఇంటర్ పాస్ అయినా ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# నేటితో పున:ప్రారంభం కానున్న ఇంటర్ కళాశాల

**క్రొత్త అడ్మిషన్లకి ఆహ్వానం పలుకుతున్న టీఎస్ మోడల్ కళాశాల చల్వాయి.**

**మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ గండు కుమార్**

*గోవిందరావుపేట ప్రభాతవార్త*

గోవిందరావుపేట మండలం చల్వాయి లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన, తెలంగాణ ప్రభుత్వ మోడల్ స్కూలు కళాశాల నేడు పేద విద్యార్థుల పట్ల వరంగా మారినది గోవిందరావుపేట మండలం మాత్రమే కాకుండా తాడ్వాయి , ఏటూరు నాగారం, వాజేడు వెంకటాపురం లాంటి ఏజెన్సీ ప్రాంత మండలాల విద్యార్థులకు కూడా ఒక దిక్సూచి లాగా మారింది. 2013లో ఏర్పాటయి ఈ స్కూలు మరియు కళాశాలలో 6 నుంచి 12వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం లో విద్యను అభ్యసించడానికి అవకాశం ఉంటుంది. దీనిలో ఆరో తరగతి విద్యార్థులు ప్రవేశ పరీక్ష ద్వారా ఎంపిక చేయబడి అడ్మిషన్ పొందుతారు. ఇంటర్మీడియట్ విద్యార్థులు 10వ తరగతిలో సాధించిన మెరిట్ ప్రకారము ఎంపిక చేయబడతారు. 2013 నుంచి ఇప్పటివరకు ఇంటర్మీడియట్లో చిత్తమ ఫలితాలు సాధిస్తూ టెన్త్ క్లాస్లో ఎంతోమంది విద్యార్థులను 10/10 సాధించడం ద్వారా బాసర ట్రిబుల్ ఐటీ కి పంపించినటువంటి చరిత్ర కలదు. దూరప్రాంతాల నుంచి వచ్చేటువంటి 14 నుంచి



18 సంవత్సరాల బాలికలకు రక్షణ కోసం వంద పడకల గల హాస్టలను నిర్మించి హాస్టల్లో ఉంటూ చదువుకునే సౌకర్యాన్ని కూడా ఏర్పరిచింది. అంతేకాకుండా పాఠశాలకు దగ్గరలో ఉన్న ఎస్టీ బీసీ మరియు ఎస్సీ హాస్టల్స్ లో ఉంటూ చదువుకునే అవకాశం ఉంది. 6 నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులకు 250 సీట్లు పొందడానికి మరియు ఇంటర్మీడియట్ విద్యార్థులకు 120 సీట్ల వరకు మొదటి సంవత్సరంలో అడ్మిషన్ ఉండడానికి అవకాశం ఉంది. చల్వాయి మోడల్ స్కూల్ ప్రత్యేకతలు: 1. సువిశాలమైన పూర్తి ఫర్నిచర్ కలిగిన తరగతులు 2. ప్రతి సబ్జెక్టులో అనగా ఇంగ్లీష్ లాంగ్వేజ్ ల్యాబ్ ఫిజిక్స్ ల్యాబ్ కెమిస్ట్రీ ల్యాబ్ మ్యాథమెటిక్స్ ల్యాబ్ బయాలజీ ల్యాబ్ ఇంకా అదనంగా రోబోటిక్స్ ల్యాబ్ కూడా కలదువి హెచ్ డి స్థాయి క్వాలిఫికేషన్ కలిగిన 18 మంది రెగ్యులర్ ఉపాధ్యాయులచే విద్యార్థి కేంద్రంగా ఇంటరక్టివ్ మెథడ్ లో అత్యుత్తమమైన బోధన కలదు. మంచి అనుభవం కలిగిన ఫిజికల్ డైరెక్టర్ చెయ్ విద్యార్థులను మీద ఆటల పోటీలలో రాష్ట్రస్థాయి జాతీయ స్థాయి పోటీలకు తీర్చిదిద్దుతున్నటువంటి న్యాయమా విద్య కూడా అద్భుతంగా ఈ పాఠశాల నిర్వహిస్తుంది 2023 24 సంవత్సరంలో వర్ధన్ అనే ఎనిమిదో తరగతి విద్యార్థి జాతీయస్థాయి వాలీబాల్ టీంకు కూడా సెలెక్ట్ కావడం జరిగింది. విద్యార్థులు చుట్టుపక్కల ఉన్నటువంటి గ్రామాల నుంచి పాఠశాలకు రావడం కోసం ఆర్టీసీ వారి సహకారంతో మూడు ఆర్టీసీ బస్సులు కూడా ఏర్పాటు చేశారు. సాధారణ ఉచిత విద్యతో పాటు వృత్తి విద్య కోసం కూడా ఈ పాఠశాలలో విద్యార్థులకు అదనంగా నిర్వహిస్తున్నాము ఇక్కడ 1. హెల్త్ కేర్ 2. బ్యూటీ అండ్ వెల్నెస్ అనే వృత్తి విద్య కోర్సులు విద్యార్థికి భవిష్యత్తులో వృత్తి విద్యపై ఆసక్తి కలిగించి వృత్తి విద్యలో ఉపాధి పొందే విధంగా కోర్సులు ఇక్కడ నిర్వహించబడుతున్నాయి వీటికి సంబంధించిన ల్యాబ్స్ కార్పొరేట్ స్థాయికి మించిన విధంగా ఎక్విప్మెంట్తో లాబ్స్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ పాఠశాలకు (నాషనల్ కాడేట్ కోర్స్ ) కూడా అప్లై చేయడం జరిగింది. ఈ సంవత్సరం నుంచి ఈ పాఠశాలలో ఎన్సిసి విద్యార్థులకు అందుబాటులోకి వస్తుంది. ఇంటర్మీడియట్ విద్యను బోధించే ఉపాధ్యాయులు ఇంటర్మీడియట్ సిలబస్ తో పాటు( ట్రిబుల్ ఐటీ అడ్వాన్స్ మెన్స్ అండ్ నిట్ )ల కోసం ప్రత్యేకంగా సాయంత్రము క్లాసులు నిర్వహించడం జరుగుతుంది. జూన్ రెండు నుండి ఇంటర్ కళాశాలలు పున: ప్రారంభం కానున్న నేపథ్యంలో ఇంటర్ మొదటి సంవత్సరం మరియు రెండవ సంవత్సరంలో అడ్మిషన్స్ కి అవకాశం కల్పించడం జరుగుతుందని కనుక ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పూర్తి వివరాలకు నేరుగా కళాశాలలో సంప్రదించవచ్చని కళాశాల ప్రిన్సిపాల్ గండు కుమార్ సూచించారు. సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్ :..8096350115

# ములుగు వార్త

## జూన్ 2 న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

**ములుగు నియోజకవర్గం ఇంచార్జ్,**

**మాజీ జడ్పీ ఛైర్పర్సన్ బడే నాగజ్యోతి**

*ములుగు, మే 31, ప్రభాతవార్త :*



ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావ దినోత్సవం వేడుకలకు ప్రతి ఒక్కరు హాజరై విజయవంతం చేయాలని బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇన్చార్జి బడే నాగజ్యోతి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా కేంద్రంలో ఆమె మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్య మంత్రి వర్యులు, కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అని, ఎంతో మంది ఆత్మ బలిదానాల త్యాగాలు ఫలితం, ఎన్నో కేసుల, ఎన్నో అవమానాలు, జీవితం మొత్తం తెలంగాణ రాష్ట్రం కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జూన్ 2 న తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం సందర్భంగా, ములుగు నియోజకవర్గంలోని ప్రతి మండలంలో , ప్రతి గ్రామంలో , పార్టీ కార్యాలయాల్లో , జాతీయ జెండాను, పార్టీ జెండాను ఆవిష్కరించాలని ఆమె పేర్కొన్నారు. అలాగే రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని, అన్ని మండల పార్టీల అధ్యక్షులకు పార్టీ శ్రేణులకు, కార్యకర్తలకు, యువకులకు, పిలుపు నిచ్చారు. కావున కార్యకర్తలు, నాయకులు, అధిక సంఖ్యలో హాజరై తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమం విజయవంతం చేయాల్సిందిగా కోరారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన వ్విప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలి

*ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):*





ప్రభుత్వ పాఠశాలలో తమ విద్యార్థులను చేర్పించి వారి అభ్యున్నతికి కృషి చేయాలని ఎంపీపీఎస్సీ లక్షీ మ్రదేవి పేట, ప్రధానోపాధ్యాయులు సూత్రాల రవి, సీనియర్ ఉపాధ్యాయులు పెండ్యాల సలేంద్రం లు కోరారు. ఈ విద్యా సంవత్సరం 10వ తరగతిలో ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థినీ విద్యార్థులు టాప్ ర్యాంక్ లో నిలిచారని అన్నారు. లక్షీ మ్రదేవిపేట పాఠశాలలో అర్హత కలిగిన ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని, సంవత్సరం నుండి విద్యార్థుల పట్ల వ్యక్తిగత శ్రద్ధ తీసుకుంటూ వారికి ఉత్తమ బోధన అందిస్తున్నారని, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఉచితంగా స్కూల్ యూనిఫామ్, మధ్యాహ్న భోజనం, వారానికి మూడు కోడిగుడ్లు, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు ప్రభుత్వం అందజేస్తుందని వారు పేర్కొన్నారు. గ్రామంలోని ప్రజలు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని వారు కోరారు.

## విత్తన కొనుగోళ్లపై బిల్లు ప్రాముఖ్యత తెలియజేస్తూ డిస్ప్లే

*ములుగు, మే 31, ప్రభాతవార్త :*




రైతులకు విత్తన కొనుగోళ్లపై అవగాహన కల్పించేందుకు వ్యవసాయ శాఖ శ్రీకారం చెప్పింది. ఖరీఫ్ వ్యవసాయ సీజన్ ప్రారంభమైనందున జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆయా మండలాలలోని ఫర్టిలైజర్ల ముందు, రైతులకు అవగాహన కల్పించేందుకు గాను, నియమ నిబంధనలతో కూడిన చార్టును ఏర్పాటు చేశారు. లైసెన్సు కలిగిన విత్తన డీలర్ల వద్ద మాత్రమే విత్తన కొనుగోలు చేయాలని, విధిగా రసీదు పొందాలని సూచించాలని తెలిపారు.

## అద్వాన్నంగా మారిన ఆర్టీసి బస్టాండ్ ,,!!

**మురికి కూపంగా మారిన బస్టాండు ఆవరణ ,**


**నీళ్లన్నీ నిల్వచేరి బురదగా మారే,**

**బస్టాండును పట్టించుకోని ఆర్టీసి అదికా రులు ,**

**స్తానిక అదికారులు కూడ చూడటంలేదు,**

**బస్సులు తిరగటానికి ఇబ్బంది కరంగా ఉంది,,**

*తాడ్వాయి ప్రబాతవార్త జూన్ 01*



ఆర్టీసి బస్టాండ్ అద్వాన్నంగా మారిందనే ఆరోపనలువస్తున్నాయి. మండలకేంద్రమైన తాడ్వాయిలో ప్రయణికుల కోసం నిర్మించింది. గుతలుపడి వర్షంనీరునిలుస్తుంది. బస్సులు తిరిగేందుకు ఇబ్బందికరంగా ఉంది అదికారులు పట్టించుకోకపోవడంతో మరమ్మత్తులు లేకుండా పోయ్దంటున్నారు ,కంట్రోలర్ ను నియమించక పోవడంతో బస్టాండు అద్వన్నంగా అయింది. బీరెల్లి రంగాపురం, బయ్యారం బస్సులు ప్రయణికుల కోసంలోపలికి వస్తున్నాయి. వర్షంనీల్లు నిలిచి బురదయింది. ప్రయణికులు బస్సెక్కేందుకు రావాలంటె బురదమూలంగా భయపడుతున్నారు. ఇప్పటికైన ఆర్టీసి అదికారులు పట్టించుకోని బస్టాండులో మట్టిపోయించి బస్సులు తిరిగేవిదంగా చస్యలు చేట్టాలని మండలప్రజలు కోరుతున్నారు. ..ఆర్టీసి డి ఎం వివరణ,,!!తాడ్వాయి ఆర్టీసి బస్టాండు అద్వాన్నంగా మారిందనె విషయంపై ఆర్టీసి డి ఎం జోస్న ను పోన్ లొ ప్రబాతవార్త సంప్రదించింది బస్టండును వారంలోగ బాగుచేపిస్తామన్నారు. సౌకర్యాలు ఏర్పాటుకు తగినచర్యలు తీసుకుంటామన్నారు.

## మల్లంపల్లిలో జగదీష్ అన్న కాంస్య విగ్రహం ఏర్పాటు చేయాలి

**మాట నిలుపుకున్న మంత్రి పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్కకి కృతజ్ఞతలు**

**రైస్ మిల్లర్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్**

*ములుగు, మే 31, ప్రభాతవార్త :*



2023 సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ప్రతిపక్ష నేత, ఉద్యమకారుడిపై గౌరవంతో మల్లంపల్లి మండలానికి జే.డి మల్లంపల్లి మండలం గా నామకరణం చేపిస్తానని ఇచ్చిన మాట ప్రకారం మల్లంపల్లి ని జే. డి మల్లంపల్లి గా ప్రకటించిన సందర్భంగా మంత్రి సీతక్కకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు రైస్ మిల్లర్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షుడు బాదం ప్రవీణ్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఆదివారం ములుగు జిల్లా కేంద్రం లో విలేకరుల తో మాట్లాడారు. మల్లంపల్లి గ్రామానికి చెందిన మాజీ జెడ్పి ఛైర్మన్, కీర్తిశేషులు కుసుమ జగదీష్ పేరు మీద శనివారం రోజున జేడీ మల్లంపల్లి మండలం గా జీవో జారీ చేసిన పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క కు ఆయన జగదీష్ అభిమానిగా శిరస్సు వంచి పాదాభివందనాలు చేస్తున్నట్లు తెలిపారు. టిఆర్ఎస్ పార్టీలో కొనసాగిన జగదీశ్ ఉద్యమ కాలం లో మల్లంపల్లి మండల ఏర్పాటు కోసం నిరంతరం పోరాటం చేసాడని అన్నారు. జగదీశ్ మరణం అనంతరం టి ఆర్ ఎస్ నాయకులు మల్లంపల్లి మండలాన్ని ఆయన పేరు మీద జే డి మల్లంపల్లి మండలం గా ప్రకటిస్తామని ఆయన దశదినకర్మ రోజున ప్రసంగాలకే పరిమితమై ప్రగల్బాలు పలికారని అన్నారు. తరువాత వచ్చిన సార్వత్రిక ఎన్నికల్లో తూతూ మంత్రంగా మల్లంపల్లిని మండలంగా ప్రకటన చేశారని పేర్కొన్నారు. ఎలక్షన్ల ప్రచారంలో మల్లంపల్లి కి వచ్చిన సందర్భంలో సీతక్క మాట్లాడుతూ.. మల్లంపల్లి మండలాన్ని జెడి మల్లంపల్లి మండలం గా మండల ఏర్పాటు చేసి ఉద్యమకారుడికి గుర్తింపు దక్కేలా చేస్తామని అన్నారని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం నేడు మంత్రి సీతక్క ఆ మాటను నిలుపుకున్నారని అన్నారు. జగదీష్ దశదినకర్మ రోజున టిఆర్ఎస్ నాయకులు మాట్లాడిన విదంగా మల్లంపల్లి మండల కేంద్రం లో జగదీష్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ప్రవీణ్ టి ఆర్ ఎస్ నాయకులను డిమాండ్ చేశారు.

# ధ్యానం మానసిక శాంతిని పెంపొందిస్తుంది

## ఏటూర్ నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపీఎస్

ప్రభాతవార్త ఏటూర్ నాగారం:

ధ్యానం మానసిక శాంతిని, స్థిరతను మరియు అవగాహనను పెంచేందుకు ఉపయోగించే ఒక సాధనం అని శారీరకంగా, మానసికంగా, భావోద్వేగపరంగా, ఆధ్యాత్మికంగాఇది ఎంతోఉపయోగ పడుతుంది అని ఏటూరు నాగారం ఏ ఎస్పి శ్శివ ఉపాధ్యాయ ఐపీఎస్ అన్నారు.స్థానిక మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో ఆదివారం యోగ గురువు ఎర్రం కానీ రాంబాబు గారి ఆధ్వర్యంలో యోగ మహోత్స వాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ ఎస్పి మాట్లాడుతూయోగ చేయడం ద్వారా కలిగే ప్రయోజనాలుమానసిక ప్రయోజనాలుఆందోళన తగ్గించటం - ధ్యానం మనస్సు స్థిరపడేలా చేస్తుందని దాంతో టెన్షన్, ఆందోళన తగ్గుతాయనిస్ట్రెస్ లెవెల్స్ తగ్గుతాయి అని



కార్టిసోల్ అనే స్ట్రెస్ హార్మోన్ ఉత్పత్తి తగ్గుతుందన్నారు ధ్యానం సాధన వల్ల ఏకాగ్రత మరియు జ్ఞాపకశక్తి మెరుగవుతుందనిఇతరుల పట్ల దయాభావం పెరుగుతుందని అన్నారు .అలాగే భావోద్వేగ ప్రయోజనాలు,ధ్యానం డిప్రెషన్ లక్షణాలను తగ్గించడంలో సహాయపడుతుందని ఆత్మవిశ్వాసం పెరుగుతుందని- వ్యక్తిగత అవగాహన మెరుగు పడుతు ఎమోషనల్ రెగ్యులేషన్ మెరుగవుతుందని ఆవేశాలను కంట్రోల్ చేయగలిగే సామర్థ్యం పెరుగుతుందన్నారు .మరియు శారీరకప్రయోజనాలు. బీపీ మరియు హార్ట్‌రేట్ తగ్గుతాయి సౌమ్యంగా శ్వాస తీసుకోవడం వల్ల హృదయ స్పందన తగ్గుతుంది.నిద్ర మెరుగవుతుంది మైండ్ రిలాక్స్ అవ్వడం వల్ల సరిగ్గా నిద్రపడుతుందన్నారు అలాగే ఆధ్యాత్మిక ప్రయోజనాలుఆత్మచింతన పెరుగుతుందని "నేను ఎవరు?" అనే ప్రశ్నకు లోతైన ఆలోచన చేస్తుందన్నారు నిజమైన ఆనందాన్నిఅనుభవించవచ్చు ధ్యానంతో మనస్సు వెలుపలి విషయాలకు ఆధారపడకుండా ప్రశాంతతను పొందవచ్చు అని తెలిపారు ఈ కార్యక్రమంలో సిఐ అనుముల శ్రీనివాస్. ఎస్సై తాజుద్దీన్. సిఆర్పిఎఫ్ సిఐ రాంబాబు. ప్రొబిషన్ ఎస్సైలు. సివిల్. సీఆర్ పి ఆఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఏటూర్‌నాగారం వార్త

## రోడ్డుపై గొయ్యి,,,,పడితెప్రాణం పోయె,!

**పూడ్చకుండా నిర్లక్షమెందుకో ప్రయాణికుల ప్రణాలంటె అలు సా,**

**ఎక్కడొకాదు మండలకేంద్రంలో నె**

**రోడ్డవతల రెవి న్యూ గెస్టౌజు ఎదురుగ**

**ఈ గొయ్యిని అధికారురులు, చూస్తునె వెల్లుతుండె,**

**ప్రయణికులతొ ఈరోడ్డు రద్దీఉంటుంది.**

తాడ్వాయిప్రభాతవార్త జూన్ 01



రోడ్డుపై పెద్దగొయ్యి,,,అదుపుతప్పి పడితే ప్రాణాలు పొయె ఎక్కడొ కాదు మండలకేంద్రమైన తాడ్వాయిలో నె ఉంది. నిత్యంప్రయణికులతొ తాడ్వాయి రోడ్డురద్దీగా ఉంటుంది. ఒకవైపు ప్రయణికులు, మరొకవైపున పనులకు వెల్లినకూలీలు, ఇంకొకవైపున వాహనాలు వస్తుంటాయి. మిషన్ భగీరథకోసం ఏడాదికిందట కాంట్రాక్టర్ గేట్ వాల్ ఏర్పాటుచేసినారు. దానికోసం పెద్దమొత్తం తీసి కొంతకాలం వాడుకొని వదిలివేశారు. దానిని ఎవరు పూడ్చలేదు అదేవిదంగా ఉంది. ఇప్పదు అదిప్రమాదకరంగా ఉంది. అదికారుల వాహనాలు ఇరువైపుల నుంచి ఈగొయ్యిపక్కనుంచే వెల్లును. కాని ఎవరపట్టించుకోరు. నన్నుపట్టించు కోండి,,మీకే ప్రమాదం అనేవిదంగా ఉంది.ఇందిరానగర్, పైతాడ్వాయి, గ్రామాలకు చెందిన ఆవులు గేదెలు దూడలు రోడ్డుపై ఈ గొయ్యి పక్కనుంచె వెల్తుతున్నాయి మండల అదికారులు ఎవరు కూడ ఈగొయ్యిని చూడటంలేదనె స్తానికులు అంటున్నారు ప్రజలప్రాణాల పై అదికారులకు ప్రజలప్రాణాల పోయిందుటున్నారు. ఇప్పుటికైన జి పి అదికారులు గాని మండల అభివృద్ధి అదికారులు గాని ఈ గొయ్యిని పూడిపించాలని గ్రామాలప్రజలు కోరుతున్నారు.

## వార్త కథనానికి స్పందన

**ధాన్యం అమ్మకములో ఇబ్బందులు ఎదురైతేటోల్ ఫ్రీ 9347416178 కి సమాచారం ఇవ్వండి.**

తాడ్వాయి ప్రభాత వార్త,(మే 01)

మొలకెత్తిన ధాన్యం..... అన్నదాతలో దైన్యం... అనే కథనానికి అధికారులు స్పందించారు. ఆదివారం ఉదయం సంబంధిత రైతుకు సంబంధించిన ధాన్యం కాంటాలు వేసి మిల్లుకు తరలించినట్లు రైతు లాలయ్య తెలిపారు. శనివారం సాయంత్రం ఆరున్నర గంటల సమయంలో ఒక బస్తా కాంటా పెట్టి మిగిలిన బస్తాలు ఆదివారం ఉదయాన్నే కాంట పెట్టినట్లు తెలిపారు. లాలయ్య అనే రైతు ఇప్పటివరకు తన దాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకురాకుండా, ఎండబెట్టకుండా, తూర్పాల పోయకుండా అతని పొలం వద్దనే ఉంచుకున్నాడని,నిన్న అనగా 31.5.2025 శనివారం రోజున లీతిదిళీ గంగారం ధాన్యం కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి దాన్యం కొనుగోలు చేయాలని అట్టి కొనుగోలు కేంద్ర నిర్వాహకురాలని అడిగారని,అట్టి ధాన్యం మొలకలు ఎత్తినందున,పచ్చిగా ఉన్నందున అరబెట్టుకోవాల్సిందిగా కొనుగోలు కేంద్ర నిర్వాహకులు కోరినారని అధికారులు తెలిపారు.ఈ కొనుగోలు కేంద్రం కి తీసుకొచ్చిన ప్రతి ధాన్యం గింజ ఇప్పటి వరకు నిర్వాహకురాలు కొనుగోలు చేసి ట్యాగ్ చేయబడిన రైస్ మిల్లులకు పంపించినారని,లాలయ్య అనే రైతు మాత్రం ధాన్యాన్ని ఇన్ని రోజుల వరకు తీసుకు రాకుండా నిన్న తీసుకువచ్చి నా ధాన్యం వర్షంలో తడిసింది మొలక వచ్చిందని కొనుగోలు చేయాలని చెప్పినాడన్నారు.ఇట్టి విషయము అధికారులకు తెలిసిన వెంటనే అట్టి ధాన్యాన్ని కొనుగోలు చేసి కాంత వేయించి బాయిల్డ్ రైస్ మిల్లు కి పంపించినామని తెలిపారు.జిల్లాలో ఇప్పటివరకు 76530 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 11434 రైతుల నుండి సేకరించినామని, జిల్లాలో 152 ధాన్యం కొనుగోలు కేంద్రాలు తెరిచి 32 రా రైస్ మిల్లులు,7 బాయిల్డ్ మిల్లులకు ధాన్య సేకరణ చేసి తరలిస్తున్నామని,ధాన్యం సేకరణలో ఇలాంటి ఇబ్బందులు రాకుండా పౌరసరఫర అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షి స్తున్నారు.జిల్లాలో రైతులు ధాన్య సేకరణలో ఇబ్బందుల గురి అయితే తెలియజేయడానికి టోల్ ఫ్రీ 9347416178 నంబర్ కి చరవాణి ద్వారా సంప్రదించాలన్నారు.



## భారీ ఎత్తున జీలుగు విత్తనాల పట్టివేత

**63 క్వి విత్తనాలు స్వాధీనంవిలువ రూ. 4.5 లక్షలు**

**ఎస్పి సుధీర్ రాం నాథ్ కేకన్**

తొర్రూరు జూన్ 01 ప్రభాతవార్త



జిలుగు విత్తనాలను అక్రమంగా ఆంధ్రకు తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్న సంఘటన మహబూబాబాద్ జిల్లా,తొర్రూరు పట్టణ కేంద్రంలో చోటు చేసుకుంది.జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కెకన్ తెలిపిన వివరాల ప్రకారం, తొర్రూరు పట్టణంకు చెందిన చలువాది ఉపేందర్,అక్రమంగా జిలుగు విత్తనాల బస్తాలు,జనగాం జిల్లా, తరిగొప్పుల మండల ఆగ్రో రైతు సేవ కేంద్రం సురేష్, బచ్చన్నపేట ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం శ్రీనివాస్ రెడ్డి, అను ఇద్దరి దగ్గర నుండి అక్రమంగా జీలుగు విత్తనాల బస్తాలు జనగామ నుండి ఆంధ్రాకు తరలించే క్రమంలో,ఆదివారం తెల్లవారుజామున నమ్మదగిన సమాచారం మేరకు తొర్రూరు పోలీసులు ఉపేందర్ నివాసంలో విత్తనాల బస్తాలు మారుస్తున్న సమయంలో దాడి చేసి, విత్తన బస్తాలను స్వాధీనం చేసుకున్నారన్నారు. పట్టుబడిన విత్తనాలు సుమారుగా 220 బస్తాలు ఉండగా, ఒక్కో బస్తా 30 కిలోల బరువు కలిగి ఉంది. మొత్తం విలువ సుమారుగా రూ. 4.75 లక్షలు ఉంటుందని అధికారులు తెలిపారు. ఈ దాడులలో రెండు బులోర వాహనాలు,మొబైల్ ఫోన్ స్వాధీన చేసుకున్నామని తెలిపారు. అదేవిధంగా ఎస్పీ సుధీర్ మాట్లాడుతూ "రైతులకు నష్టాన్ని కలిగించే అక్రమ విత్తనాల సరఫరా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిని ఉపేక్షి ంచం," అని హెచ్చరించారు. వ్యవసాయాన్ని దెబ్బతీసే ఎలాంటి చర్యలకూ అవకాశం ఇవ్వమని ఆయన స్పష్టం చేశారు. అక్రమ విత్తనాల వ్యాపారాన్ని నియంత్రించేందుకు జిల్లా వ్యాప్తంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు.

## పెద్దమ్మతల్లిని దర్శించుకున్న భక్తులు

పాల్వంచ టౌన్, జూన్ 1 - ప్రభాతవార్త:

మండలంలోని పెద్దమ్మతల్లి ఆలయంలో ఆదివారం నాడు అమ్మవారిని భక్తులు దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అధిక సంఖ్యలో భక్తులు రావడంతో ఆలయ ప్రాంగణం అంతా భక్తులతో కిక్కిరిసి పోయింది. జిల్లా నులమూలల నుంచే కాకుండా ఇతర జిల్లాల నుంచి భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. తమను చల్లంగా చూడాలని వేడుకున్నారు., అన్నప్రాసనలు, వాహన పూజలు, తలనీలాలు, అమ్మవారికి ఒడిబియ్యం, చీరెలు, కనుములు, తదితర మొక్కులను చెల్లించుకొని అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఆలయ పాలక మండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు పెండ్లి రామిరెడ్డి, చెవుగాని పాపారావు, ధర్మరాజుల నాగేశ్వరరావులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## రాష్ట్రస్థాయిలో 9 మెడల్స్ సాధించిన ఏటూరునాగారం క్రీడాకారులు

ఏటూరునాగారం రూరల్,జూన్ 01,ప్రభాత వార్త :

హైదరాబాద్ లోని జింఖానా స్టేడియంలో నిర్వహించిన 11వ తెలంగాణ స్టేట్ సబ్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ 2025 లోఎం వైష్ణవి దేవి (స్టాండింగ్ బ్రాడ్ జంప్ గోల్డ్ మెడల్) (60 మీటర్స్ గోల్డ్ మెడల్), టి గౌతమ్ ( టెన్నిస్ బాల్ త్రో గోల్డ్ మెడల్), ఎం దేవయ్య (స్టాండింగ్ బ్రాడ్ జంప్ గోల్డ్ మెడల్) (60 మీటర్స్ రన్ సిల్వర్ మెడల్), జె రశ్మిత (60 మీటర్ల రన్ సిల్వర్ మెడల్)(స్టాండింగ్ బ్రాడ్ జంప్ బ్రాంజ్ మెడల్), విజ్ఞ శ్రీ (టెన్నిస్ బాల్ త్రో సిల్వర్ మెడల్), ఎం మనోజ్ (స్టాండింగ్ బ్రాడ్ జంప్ బ్రాంచ్ మెడల్) గెలుపొందారు అని కోచ్ పర్వతాల కుమారస్వామి తెలిపారు.



# ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య

**-ఎమ్మెల్యే భూక్య మురళినాయక్**

మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:

ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన నాణ్యమైన విద్య లభిస్తుందని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ అన్నారు. ఆదివారం పట్టణంలోని ముత్యాలమ్మ ఆలయ ప్రాంగాణంలో టిఎస్‌యుటిఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రభుత్వ బడుల్లో పిల్లల చేర్పింపు కోసం ప్రచార జాత కార్యక్రామానికి ఎమ్మెల్యే హాజరై జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముందుగా గత విద్యాసంవత్సరం పదొవతరగతి ఫలితాల్లో మహబూబాబాద్ జిల్లాను రాష్ట్రంలో




ప్రథమస్థానంలో నిలబెట్టినందున ఉపాద్యాయులందరికి ధన్యవాదాలు తెలిపారు. ఉపాద్యాయులే ప్రతి ఒక్కరికి ప్రథమ గురువని చదువును మించిన దైవం లేదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వ పాఠశాలలపై ప్రత్యేక దృష్టి పెట్టారని ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందేలా కృషిచేస్తున్నారన్నారు. పిల్లల ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకుంటూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన భోజనం, వసతి కల్పిస్తున్నామన్నారు. పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని కార్పోరేట్‌స్థాయికి తగ్గకుండా మహబూబాబాద్ నియోజకవర్గానికి 200కోట్ల వ్యయంతో తెలంగాణ ఇంటిగ్రెటెడ్ స్కూల్‌ను మంజూరు చేసినందున ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని చేపట్టిన టిఎస్ యుటిఎఫ్‌కు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## మున్సిపాలిటి కేంద్రాల్లో ఉపాధిహామి పనులు కల్పించాలి

మరిపెడ,జూన్1,ప్రభాతవార్త:




మున్సిపాలిటి కేంద్రాల్లో మహాత్మజాతీయ ఉపాధిహామి పనులను కల్పించాలని బికేఎంయు జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకుంట్ల వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం అక్కినపల్లి రాము అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తొర్రూరు డివిజన్‌కేంద్రంలో జూన్ 8న మహబూబాబాద్ జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లావ్యాప్తంగా ఉపాధిహామి పనులు కార్మికులకు కల్పించడంలో అధికారులు వైఫల్యం చెందారన్నారు. ఉపాధి కూలీలకు సంవత్సరానికి 200రోజుల పని దినాలు కల్పించి రోజుకు రూ.600 ఇవ్వాలని డిమాండ్ చేశారు. జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకం అవినీతికి అడ్డాగా మారిందన్నారు. అవినీతికి పాల్పడ్డ వారిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం మండల అధ్యక్షులుగా అక్కినపల్లి రాములు, మండల ప్రధానకార్యదర్శిగా ఉడుగుల లింగన్నలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మారగాని బాలకృష్ణ, ఉడుగుల లింగన్న, వీరేందర్, అంజి, రవి, పున్నయ్య, వీరన్న పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలను అరికట్టాలి

మహబూబాబాద్ అగ్రికల్చర్,జూన్1,ప్రభాతవార్త:

నకిలీ విత్తనాలతో పాటు నకిలీ పురుగుమందులు, ఎరువులను అరికట్టాలని అఖిల భారత రైతుకూలీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జడ సత్యనారాయణ అన్నారు. ఆదివారం స్థానిక బట్టు అంజయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2025 ఖరీఫ్ సీజన్ ఇప్పటికే ప్రారంభమైందని మార్కెట్‌లోకి నకిలీ విత్తనాలు చేరుకున్నట్లు వార్తలు వస్తున్నాయని వీటిని తక్షణమే అరికట్టాలన్నారు. నకిలీ విత్తనాలు విక్రయించిన వారి లైసెన్స్ రద్దు చేసి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సి,ఎస్టి రైతులకు ఉచితంగా, బిసి రైతులకు 50శాతం సబ్సిడితో విత్తనాలు సరఫరా చేయలని, బ్లాక్‌మార్కెట్‌ను అరికట్టాలన్నారు. వ్యవసాయ అధికారులు గ్రామాల్లో రైతులతో సదస్సులు నిర్వహిస్తూ భూసార పరీక్షలు ప్రభుత్వమే ఉచితంగా నిర్వహించాలని పంట మార్పిడి గురించి రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. ప్రధానమంత్రి ఫసల్‌భీమాను అన్ని రకాల పంటలకు వర్తింపజేయాలని, రైతుబంధు, రైతుభీమా కౌలు రైతులకు కార్డులు ఇవ్వాలని పొడురైతులకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బండ ఐలయ్య, సక్రు, యాకన్న, లింగన్న, మురళి, ఎస్.కె. బాబన్న, చింత వెంకన్న, వెంకన్న, గుజ్జు దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.




## మల్లన్న ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

గార్ల, జూన్1 ప్రభాతవార్త:




నిత్యం ప్రజల మద్యనే ఉంటు ప్రజాసమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తు దోపిడి, అసమానతలు లేని నవసమాజ నిర్మాణం కోసం పోరాటాలు చేసిన మల్లన్న ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ఆశయాల సాధన బాటలో పయనించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమక్రసి మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు అన్నారు. మల్లన్న 13వ వర్ధంతి సందర్బంగా మండల పరిధి గోపాలపురం గ్రామంలో పార్టి గ్రామకార్యదర్శి సిహెచ్ గణేష్ అద్యక్షతన ఏర్పాటు చేసిన వర్ధంతి ప్రదర్శన, సభలో ఆయన పాల్గొని మాట్లాడుతు చిన్నవయస్సులోనే విప్లవ రాజకీయాల పట్ల ఆకర్షితుడై విద్యార్థిసంఘం నుండి యువజన సంఘం నాయకుడిగా, మండల కమిటి నాయకుడిగా ఎదిగి విద్యార్థి, యువత, ప్రజలు ఎదుర్కోంటున్న సమస్యల పరిష్కారం కోసం పోరటాలు చేయడమే కాక పార్టి బలోపేతానికి ఎంతో కృషి చేశారన్నారు. అకస్మిక గుండెపోటుతో మరణం పార్టికి తీరనిలోటన్నారు. ఆయన కలలు, ఆశయాల సాధన కోసం పోరాడినాడే ఆయనకు మనమిచ్చే ఘనమైన నివాలి అనిఅన్నారు. కేంద్రప్రభుత్వం కగార్ ఆపరేషన్ పేరుతో మావోయిస్టులపై చేస్తున్న ఎన్‌కౌంటర్లను వెంటనే ఆపాలని, వెంటనే శాంతిచర్చలు జరపాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో న్యూడెమక్రసి రాష్ట్ర నాయకులు బండారు ఐలయ్య, ఐఎఫ్‌టియు రాష్ట్రనాయకులు జడ సీతారామయ్య, జిల్లా నాయకులు జడ సత్యనారాయణ, గుగులోత్ సక్రు, మట్టపల్లి వీరభద్రం, మాళోత్ మాన్య, రాందాస్, గోళ్ళ మాధవరావు, మాళోత్ మానియా, భద్రాజి, కొండయ్య, మట్టపల్లి వెంకన్న, రామకృష్ణ, గొల్ల వెంకన్న, కొండయ్య, వెంకటబి, నర్సు, రుక్మారావు, తదితరులున్నారు.

## జూన్ 3నుండి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు

**-తహాశీల్దారు సి.హెచ్ నాగరాజు**

బయ్యారం,జూన్1,ప్రభాతవార్త:



మండలంలోని అన్ని రెవెన్యూ గ్రామాల్లో జూన్ 3నుండి 13వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తహాశీల్దారు సి.హెచ్ నాగరాజు ఆదివారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం చేపట్టిన భూభారతి చట్టం అమల్లో భాగంగా గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తామన్నారు. గ్రామాల రైతులు ఏమైనా భూ సమస్యలు ఉన్నట్లైతే రెవెన్యూ అధికారులకు ధరఖాస్తులు అందించి సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలి.

# మహబూబాబాద్ వార్త



## సైక్లింగ్‌తో శారీరక ఆరోగ్యం

మహబూబాబాద్ టౌన్,జూన్1,ప్రభాతవార్త:




సైక్లింగ్‌తో శారీరక ఆరోగ్యాన్ని పొందవచ్చని జిల్లా యువజన క్రీడల అధికారి జ్యోతి అన్నారు. అంతర్జాతీయ సైకిల్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం క్రీడలశాఖ ఆధ్వర్యంలో స్థానిక జూనియర్ కళాశాల నుండి ఎన్.టి.ఆర్ స్టేడియం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సైక్లింగ్ శరీరానికి అందంతో పాటు శారీరక పటుత్వం లభిస్తుందన్నారు. సైకిల్ తొక్కడం వలన స్ట్రెస్ నుండి విముక్తి పొందుతారని, తద్వారా కాలుష్య సమాజాన్ని ఏర్పాటు చేయవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో బాస్కెట్‌బాల్ కోచ్ కుమారస్వామి, తైక్వాండో కోచ్ రాంబాబు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం

మహబూబాబాద్ అగ్రికల్చర్,జూన్1,ప్రభాతవార్త:

నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం అనే వినూత్న కార్యక్రమాన్ని రూపొందించి రైతులకు కొద్దిమొత్తంలో విత్తనాలు పంపిణీ చేయనున్నట్లు మల్యాల కృషివిజ్ఞాన కేంద్రం కార్యక్రమ సమన్వయ కర్త డాక్టర్ ఎస్.మాలతి, జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల ఆదివారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. ఆదివారం వారు మాట్లాడుతూ ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని అన్ని రెవెన్యూ గ్రామాల్లో వ్యవసాయ పరిశోధనల ద్వారా ఉత్పత్తి చేయబడిన నాణ్యమైన విత్తనాన్ని ఎంపిక చేయబడిన ముగ్గురు నుండి ఐదుగురు అభ్యుదయ రైతులకు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ పథకాన్ని నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ నాణ్యమైన విత్తనాన్ని రైతులు సాగుచేసిన తర్వాత ఉత్పత్తి అయిన విత్తనాన్ని గ్రామంలోని తోటి రైతులకు అందజేయాలన్నారు. ఎంపిక చేయబడిన రైతులకు విత్తనోత్పత్తిపై ఎప్పటికప్పుడు వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారుల ద్వారా ఎప్పటికప్పుడు సూచనలు తీసుకొని రానున్న రెండు,మూడు సంవత్సరాల్లో ప్రతి గ్రామం విత్తన స్వయంసమృద్ధి సాదించడమే కాకుండా తెలంగాణ రాష్ట్రం విత్తన భద్రతలో దేశంలోని మిగతా రాష్ట్రాలకు ఆదర్శంగా నిలవాలన్నదే ముఖ్య ఆశయం అన్నారు. నేడు జిల్లా కలెక్టరేట్‌లో జరిగే రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో ముఖ్య అతిథి ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్, జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్, ఇతర గౌరవ అతిథుల చేతుల మీదుగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభం అవుతుందని తెలిపారు.

## ముస్తఫానగర్ వాసుల వనభోజనాలు

బయ్యారం,జూన్1,ప్రభాతవార్త:

మండలకేంద్రంలోని ముస్తఫానగర్ వాసులు ఆదివారం వనభోజనాల కార్యక్రమాన్ని చేపట్టారు. బయ్యారంలోని దామెర చెరువు వద్ద ఉన్నటువంటి గాజులబోడు ఆవరణలోకి వనభోజనాలకు వెళ్లారు. ఈ సందర్భంగా ముస్తఫానగర్ పెద్దలు మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు సమృద్ధిగా పండాలని, మండల ప్రజలంతా సంతోషంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముస్తఫానగర్ పెద్దలు, మహి ళలు, యూత్ పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలను ఎంచుకోవాలి

**చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలి**

**ఏఐసీసీ ఓబీసీ కో ఆర్డినేటర్ కత్తి వెంకటస్వామి గౌడ్**

**ఘనంగా గౌడ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు**

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

గౌడ విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలను ఎంచుకొని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండి కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి పుట్టిన ఊరికి కన్న తల్లిదండ్రులకు చదువు నేర్పిన గురువులకు పేరు ప్రఖ్యాతులు తీసుకువచ్చి నేటి యువతకు ఆదర్శంగా నిలవాలని ఏఐసీసీ ఓబీసీ కో ఆర్డినేటర్ కత్తి వెంకటస్వామి గౌడ్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఆదివారం హన్మకొండ హంటర్ రోడ్ లోని గౌడ హాస్టల్ భవనం లో 10వ తరగతి, ఇంటర్మీడియట్ లలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గోపా హన్మకొండ, వరంగల్ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కార్ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గోపా హన్మకొండ, వరంగల్ జిల్లా అధ్యక్షులు అధ్యక్షుడు డా. చిర్ర రాజు గౌడ్ డా. లక్ష్మినారాయణ గౌడ్ లు సభ అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కత్తి వెంకటస్వామి గౌడ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. నేటి పోటీ ప్రపంచంలో గౌడ విద్యార్థులు ఎంతో మంది కష్టపడి చదువుల్లో రాణిస్తున్నారని, వారిని మరింత ఉత్తేజ పరుస్తూ విద్యార్థులను ప్రయోజకులుగా, సమాజ సేవకులుగా రాబోయే బావి భారతానికి నిర్దేశకులుగా తీర్చిదిద్దాలనే గొప్ప సంకల్పంతో గౌడ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ (గోపా) ఆధ్వర్యంలో ఇలాంటి మహోన్నతమైన కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. అదేవిధంగా విద్యార్థినీ, విద్యార్థులు క్రమశిక్షణతో చదవాలని, సెల్ ఫోన్లు, మత్తు పానీయాలకు బానిసలై విద్యార్థుల భావి భారత జీవితాన్ని నాశనం చేసుకోవద్దన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు కన్న కలలను వమ్ము చేయకుండా కష్టంతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. తల్లిదండ్రులు వారి పిల్లలపై ఎంతో నమ్మకంతో కడు పేదరికంలో ఉన్నప్పటికీ వ్యయ ప్రయాసలకు ఓర్చుకుని కష్టపడి చదివిస్తే స్నేహం ముసుగులో కొందరు విద్యార్థులు చెడిపోతూ చదువులను సర్వనాశనం చేసుకుంటున్నారని ఆందోళన చెందారు. గౌడ విద్యార్థులు ఐఐటీ, మెడిసిన్ ఐఏఎస్, ఐపీఎస్ లాంటి చదువులపై గురిపెట్టి ఆ లక్ష్యాన్ని చేదించే దిశగా కష్టపడి చదవాలన్నారు. ఈ సందర్భంగా 10వ తరగతి, ఇంటర్మీడియట్ లలో రాణించిన గౌడ జాతి ఆణిముత్యాలైన 90 మంది విద్యార్థినీ, విద్యార్థులకు నగదు పారితోషకం, షీల్డ్ తో పాటు శాలువాలు కప్పి, మెమొంటోలు ఇచ్చి ముఖ్య అధితులచే ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గోపా మాజీ అధ్యక్షులు డా. బి. విజయ్ భాస్కర్ గోపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.వి శ్రీనివాస్ గౌడ్, గౌడ ప్రతిభ పురస్కార్ కార్యక్రమ కన్వీనర్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, గోపా వరంగల్ జిల్లా సీనియర్ నాయకులు పెద్ది వెంకట్ నారాయణ గౌడ్, బూర విద్యాసాగర్ గౌడ్, తాళ్లపెల్లి జనార్దన్ గౌడ్, బోనగాని యాదగిరి గౌడ్, ఏసీపీ నాగయ్య గౌడ్, మార్క విజయ్ గౌడ్, పొగాకు అశోక్ గౌడ్, తాళ్లపెల్లి సురేష్ గౌడ్, డా. బొమ్మెర కుమారస్వామి గౌడ్, బత్తని రమేష్ గౌడ్, అంబాల సూర్యనారాయణ గౌడ్, గట్టు సత్య నారాయణ గౌడ్, జనగాం శ్రీనివాస్ గౌడ్, వల్లల జగన్ గౌడ్, పెరుమాండ్ల అనిల్ గౌడ్, పోశాల కుమారస్వామి, కంకటి సాగర్, మార్క రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## కాన్సిరాం రాజ్యంలోనే తెలంగాణ పునర్నిర్మాణం సాధ్యం

**ధర్మ సమాజ్ పార్టీ నాయకులు బొంకూరి రాజు**

*ప్రభాత వార్త ఎల్కతుర్తి..*

మండల కేంద్రంలో ధర్మ సమాజ్ పార్టీ నాయకులు బొంకురి రాజు విలేకరుల సమావేశంలో మాట్లాడారు వారు మాట్లాడుతూ.. పోరాటాలు చేసి సాధించుకున్నా తెలంగాణ లో బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలకు సమాన వాటా దక్కలేదని మండల కేంద్రంలో అన్నారు సబ్బండ వర్గాల త్యాగాలతో ఏర్పడిన తెలంగాణలో అగ్రవర్ణ పాలకులు ప్రభుత్వ విద్యా వ్యవస్థను వైద్య వ్యవస్థను నిర్వీర్యం చేశారు నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించలేకపోయారు అణగారిన వర్గాలకు భూ పంపిణీ చేయలేదు కనీసం నిరుపేదలకు నివసించడానికి రెండు గదుల ఇల్లు కూడా నిర్మించలేకపోయారు సమస్త రంగాలలో పీడిత వర్గాలకు అన్యాయం చేశారు అగ్రవర్ణ పాలకులు భౌగోళిక తెలంగాణ ఏర్పడిన కానీ బహుజన ప్రజల



తెలంగాణగా మారలేదన్నారు తెలంగాణలో దశాబ్ద కాలం పైగా బలహీన వర్గాలకు రాజ్యాంగ చైతన్యం కల్పిస్తూ కాన్షీరామ్ రాజకీయ పోరాట స్ఫూర్తిని బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజల హృదయాలలో నింపుతూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ ఒక లక్ష కిలోమీటర్ల మా భూమి రథయాత్ర చేస్తున్న ధర్మ సమాజ్ పార్టీ అధినాయకులు డాక్టర్ విశారదన్ మహారాజ్ నాయకత్వంలో రానున్న రోజుల్లో ఏర్పడబోయే కాన్షిరాం రాజ్యంలోనే తెలంగాణ పునర్నిర్మాణం సాధ్యమవుతుందన్నారు సబ్బండ వర్గాలు మేల్కొని మన సకల సమస్యల విముక్తికి మార్గం చూపించే మార్గదాత డాక్టర్ విశారదన్ మహరాజ్ నాయకత్వంలో కలిసి నడుద్దాం మన స్వరాజ్యాన్ని నిర్మించుకుందాం తెలంగాణ బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజల కలలను సాకారం చేసుకుందాం అని ఈ సందర్భంగా బొంకూరి రాజు అన్నారు

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి.

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

*వరంగల్ కలెక్టరేట్ జూన్ 1 ప్రభాతవార్త:*

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పకడ్బందీగా నిర్వహించుటకు ఏర్పాట్లు సిద్ధం చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. ఆదివారం ఖిలా వరంగల్లోని ఖుష్ మహల్ మైదానంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డిప్యూటీ సిటీ పోలీస్ కమిషనర్ అంకిత్ కుమార్, అదనపు కలెక్టర్ సంధ్యారాణిలతో కలసి పరిశీలించారు. సభా వేదిక వివిధ శాఖల అభివృద్ధి కార్యక్రమాలపై చేసే ఏర్పాట్లను పరిశీలించి, సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు పలు సలహాలు, సూచనలు చేశారు. అనంతరం అమరవీరుల స్థూపం వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ పతాకం ఎగురవేయడానికి రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, గృహ నిర్మాణాల శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ గణపతి, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, తహసిల్దార్ నాగేశ్వరరావు, మున్సిపల్ ఎంహెచ్ఓ రాజేష్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.








## కూచిపూడి లో రాష్ట్రస్థాయిలో ఆదిత్రి ప్రతిభ

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని చిలకలూరిపేట కళా నీలయము వారి 40 వ అంతర్జాతీయ నృత్యకళ పోటీలలో తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన కూచిపూడి నృత్య పోటీలలో హనుమకొండకు చెందిన ఏమండ్ల రాజనర్సింహారెడ్డి రమ దంపతుల కూతురు ఏమండ్ల ఆదిత్రి రెడ్డి 9 సంవత్సరాల కేటగిరిలో కూచిపూడి చంద్ర కాటగిరి లో స్పెషల్



జ్యూరీ అవార్డ్ విజేత గా నిలిచారు. కలా నిలయం వారు ప్రతి ఏటా ఘనంగా నిర్వహించే ఈ సంవత్సరం పోటీలలో 1000 మందికి పైగా కళాకారులు పాల్గొన్న ఈ పోటీల్లో ఆదిత్రి తన సత్తా చాటారు. .వివిధ కాటగిరి లో ఈ నృత్యాలు ఉంటాయి. కూచిపూడి, భరతనాట్యం ,జనపథం మరియు సినీ పాటల నృత్యాలు లలో కూచిపూడ్ విభాగం నృత్యం లో.5నుండి 14 సంవత్సరాల కేటగిరిలో స్పెషల్ జ్యూరీ అవార్డు గెలుచుకుని జడ్జి చేతుల మీదుగా ప్రత్యేయక గుర్తింపు అవార్డ్ గ్రహీత గా నిలిచారు.ఆదిత్రి రెడ్డి తల్లిదండ్రుల స్వగ్రామం చిలుపూరు మండలం వెంకటాద్రి పేట కు చెందిన ఏమండ్ల రాజనరసింహా రెడ్డి ( బిజినెస్ మ్యాన్), తల్లి రమ (ప్రభుత్వ ఉద్యోగి) ఆధిత్రి రెడ్డి ప్రస్తుతము కరీంనగర్ లోనీ పారమిత హెరిటేజ్ స్కూల్ లో 5 వ తరగతి చదువు కుంటుంది.ఆదిత్రి భుజంగ రావు మాస్టర్ దగ్గర కూచిపూడి లో శిక్షణ తీసుకుంటుంది.

## డబ్ల్యూ హెచ్ ఆర్ ఏవర్కింగ్ చైర్మన్గా సిద్దు

*భీమదేవరపల్లి జూన్ 1:*



డబ్ల్యూహెచ్ఆర్ఏ తెలంగాణ రాష్ట్ర కమిటీ లోవర్కింగ్ చైర్మన్గా అప్పని సిద్దు నియామకమయ్యారు. వరల్డ్ హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ చైర్మన్ ఎండి సుబ్బారెడ్డి భీమదేవరపల్లి మండల వాసి అయిన అప్పని సిద్ధు ను నియమించినట్టు ప్రకటన విడుదల చేశారు. సిద్ధూ నియామకాన్ని పలువురు అభినందనలు తెలిపారు

## పంచాయతి ఉద్యోగి కుటుంబానికి సాయం

*గూడూరు, జూన్ 1, ప్రభాతవార్త*

ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన మండలంలోని జగన్నాయకులగూడెం గ్రామపంచాయతి ఉద్యోగి పెనక నాగయ్య కుటుంబ సభ్యులను గ్రామపంచాయతి వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా రూ.5వేలు ఆర్థికసాయమందించారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఎండి మొహినొద్దీన్‌తో పాటు బత్తుల వెంకటయ్య, పూల వెంకటస్వామి, రమేష్, బ్రహ్మయ్య పాల్గొన్నారు.



# జనగామ వార్త

## కొమురవెల్లి దేవస్థానానికి లక్ష విరాళం అందించిన అముర వేణు

**బచ్చన్నపేట, జూన్1 ప్రభాతవార్త:**

బచ్చన్నపేట మండలంలోని తమ్మడపల్లి గ్రామానికి అముర వేణు సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలం కొమురవెల్లి గ్రామంలో వెలిసిన కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవస్థానానికి రూ.లక్ష విరాళంగా



అందించారు. ఈసందర్భంగా అముర వేణు కుటుంబం తో కలిసి శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామిని దర్శించుకొని స్వామి వారి సేవలో లక్షా నూట పదహారు రూపాయలు విరాళంగా సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ కొమురవెల్లి మల్లన్న గుడి కి దైవభక్తితో లక్ష రూపాయలు విరాళంగా అందించడం సంతోషంగా ఉందని తెలియజేశారు. తనవంతు సాయంగా గ్రామంలో, మండలంలో ప్రజలకు సేవ చేయడం సంతోషంగా ఉందని రానున్న రోజుల్లో దైవం కల్పించిన దానిలో తన వంతుగా ప్రజలకు ఎంతో సహాయపడతానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలోతల్లిదండ్రులు అమురా రాజయ్య అనసూయ, ఇవోఅన్నపూర్ణ, బుద్ది శ్రీనివాస్,ప్రధాన అర్చకులు మల్లికార్జున్, యువ నాయకుడు పద్మ అజయ్‌కుమార్ పాల్గొన్నారు.

## సందడిగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**పాలకుర్తి, జూన్ 1 ప్రభాతవార్త :**

పాలకుర్తి మండలం పాలకుర్తి జెడ్పీహెచ్ఎస్ పూర్వ విద్యార్థులు 28 ఏళ్ల తర్వాత మళ్లీ కలుసుకున్నారు. 1997-98 సంవత్సరంలో పదో తరగతి బ్యాచ్ కు చెందిన విద్యార్థులు ఆదివారం తాము చదువుకున్న స్కూల్లోనే ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. దాదాపు 28 ఏళ్ల తర్వాత పాత




మిత్రులంతా ఒక్క చోట కలుసుకోవడంతో గ త జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ప్రస్తుతం చేస్తున్న ఉద్యోగ వ్యాపారాల గురించి, కుటుంబ యోగక్షేమాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆటా, పాటలతో రోజంతా సందడి చేశారు. ఈ సందర్భంగా తమకు బోధించిన గురువులు ఎం. సోమయ్య, సోమేశ్వర్రావు, శేషయ్య, మహేందర్రెడ్డి, యాదగిరి, బాల మల్లు, ఎన్ యాకయ్య, సత్యనారాయణ, శాలువలతో ఘనంగా సన్మానం చేసి మెమోంటోలు అందచేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహాత్మా హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకుడు గంటా రవీందర్, పాత మిత్రులు సలేంద్ర సోమన్న, వి.శ్రీనివాస్, శోభన్‌బాబు, ముత్తోజు రాజు, ఉప్పల గోవర్ధన్, కత్తుల శివరాజు, ఎండి బషీర్, వెల్లి యుగేందర్, సునీత, పద్మా రెడ్డి, యాకూబి, పూర్వ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు,

## లయన్స్ క్లబ్ ఆఫ్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం

**బచ్చన్నపేట, జూన్ 1 ప్రభాతవార్త:**

లయన్స్‌క్లబ్ ఆఫ్ బచ్చన్నపేట వారి ఆధ్వర్యంలో మే మాసం లో జన్మదినోత్సవాలు, వివాహ వార్షికోత్సవాలు జరుపుకున్న ఈదులకంటి ప్రతాప్‌రెడ్డి, చల్లా శ్రీనివాస్ రెడ్డి, రామిని మదన మోహన్, మూసిని రాజు,



మల్లవరం వెంకటేశ్వర రెడ్డి, కొయ్యాడ శ్రీనివాస్, మేకల రంగారెడ్డి ఆర్థిక సహాయంతో ఉచిత వైద్య శిబిరం ఆదివారం ఉదయం నుండి బచ్చన్నపేట ఇన్స్పెక్షన్ బంగ్లా ఆవరణలో ఏర్పాటు చేయగా సుమారు 500మంది వివిధ ఆరోగ్య సమస్యలు నరాలు, చర్మం, నేత్రాలు, పిల్లలు, డెంటల్, ఆర్థోపెడిక్స్, స్త్రీల సంబందించిన సమస్యలు, కిడ్నీ, మూత్ర పిండాలకు పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పండ్లు పంపిణీ చేశారు. ఇందులో డాక్టర్లు రంజిత్ కుమార్, విజ్ఞశ్రీ, నిశాంత్, ప్రీతి దయాళ్, సృజన్ కుమార్, శివ, కనక రాజు, సంతోషిణి, స్వప్న మూర్తి, లింగమూర్తి, నవీన్, సతీష్ సేవలు అందించగా లయన్స్ కార్యవర్గ సభ్యులు గంగం సతీష్ రెడ్డి, ముసిని రాజు,బద్దిపడగ గోపాల్ రెడ్డి, ఈదులకంటి ప్రతాప్ రెడ్డి, చల్లా శ్రీనివాస్ రెడ్డి రామిని శ్రీధర్, మట్టి శ్రీనివాస్, ఫిరోజ్, జిల్లా రాజేశ్వర్, జిల్లా రాజు, వెల్దుర్తి శ్రీనివాస్, మండల ముఖ్య నాయకులు పాలొ

## భూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులు

**బచ్చన్నపేట, జూన్1 ప్రభాతవార్త:**

భూ సమస్యల పరిష్కారంకోసం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు ఇంచార్జ్ తహసీల్దార్ ఫణికిశోర్ తెలిపారు. భూ సమస్యల పరిష్కారం కోసం



ప్రభుత్వ నిర్దేశానుసారం మండలంలోని 23 రెవెన్యూ గ్రామాలలో ఈనెల 3వ తేదీ నుంచి 20వ తేదీ వరకు రోజుకు ఒక రెవెన్యూ గ్రామంలో దిగువన పేర్కొన్న షెడ్యూల్ ప్రకారం రెవెన్యూ సదస్సులు నిర్వహించబడునని తెలిపారు. భూ సమస్యలున్న రైతులు సంబంధిత పత్రాలతో సదస్సుకు హాజరైతే, నిర్దేశిత నమూనాలోని అర్జీని నింపడానికి సిబ్బంది సహాయపడతారని, నింపిన ఆర్జీని సదస్సులలో సమర్పించవచ్చునన్నారు. భూ సమస్యలు ఉన్న రైతులు ఈ సదస్సులను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తిచేశారు.

## లెక్కలు చూపాలని పాడి రైతుల నిరసన

**నర్మెట, జూన్ 1 ప్రభాతవార్త :**

తాము పోసిన పాలకు సరైన ధర ఇవ్వడం లేదని గత ఆరుమాసాలుగా లెక్కలు సైతం చూపడం లేదని మూడేళ్లుగా నూతన కమిటీని ఎన్నుకోలేదని మండల కేంద్రంలోని విజయ పాడి రైతులు కేంద్ర నిర్వాహకులను నిలదీయడంతో పాటు కేంద్రం ఎదుట ఆదివారం నిరసన తెలిపారు. రైతులు కేంద్రంలో పోస్తున్న గేదె పాలు నిర్వాహకులు లీటరుకు రూపాయలు 80 లకు స్థానికంగా విక్రయిస్తూ తమకు ఫ్యాట్ ఆధారంగా డబ్బులు చెల్లిస్తున్నారని ఆరోపించారు. మిగులు డబ్బులకు సరైన లెక్కలు లేవని అడిగితే కాలయాపన చేస్తున్నారని అన్నారు. ఈ విషయమై జనగామ విజయ డైరీ అధికారకు ఫోను ద్వారా ఫిర్యాదు చేయడంతో స్పందించిన ఆయన కేంద్రం తనిఖీ చేసి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చినట్లు రైతులకు తెలిపారు. నిరసన తెలిపిన వారిలో భూక్య మణిరం, చెవుల రాజు, ప్రజ్ఞాపురం నర్సింలు, నక్కల భీమయ్య, కన్నెబోయిన కరుణాకర్, భూక్య రఘురాం, కోలేపాక మల్లేశం, మేకల పెద్దాపురం ఉన్నారు.



## కొండా లక్ష్మణ్‌బాపూజీ విగ్రహ ప్రతిష్ఠాపన కమిటీ ఆధ్వర్యంలో పోస్టర్ల ఆవిష్కరణ

**పాలకుర్తి, జూన్ 1 ప్రభాతవార్త :**

స్వాతంత్ర పోరాట యోధులు, తొలి, మలి దశ తెలంగాణ ఉద్యమ నాయకులు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ గారిని తెలంగాణ జాతిపితగా ప్రకటించాలని కోరుతూ పాలకుర్తి పట్టణ పద్మశాలి సంఘం, ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ ఆధ్వర్యంలో పాలకుర్తి రాజీవ్



చౌరస్తాలో పోస్టర్లు, కరపత్రాలు ఆవిష్కరించారు. పాలకుర్తి పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు చిలుకమారి వెంకటేశ్వర్లు, ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ చైర్మన్ డాక్టర్ మేడారపు సుధాకర్ పాల్గొని మాట్లాడుతూ మూడుతరాల ఉద్యమ నాయకుడని, దేశం కోసం, రాష్ట్రం కోసం సేవలు చేసిన కుటుంబం అని, తెలంగాణ రాష్ట్రం కోసం సర్వస్వం త్యాగం చేసిన త్యాగమూర్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. అదే విధంగా బడుగు, బలహీనవర్గాల దళిత వర్గాల ఉన్నతికి కృషి చేసిన బహుజన నాయకుడని అన్నారు. జూన్ 2 న కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ జాతిపిత గా ప్రకటించాలని అన్నారు. కార్యక్రమంలో తెలంగాణ పద్మశాలి సంఘం సహాయ కార్యదర్శి పెనుగొండ రమేష్, పోపా జిల్లా సహాయ కార్యదర్శి చిదురాల ఎల్లయ్య, పద్మశాలి సంఘ నాయకులు కాటబత్తిని రమేష్, చిలుకమారి సోమేశ్వర్, కామారపు సునీల్, చిదురాల ధనుంజయ, చిలుకమారి ఉప్పలయ్య, పెనుగొండ సోమేశ్వర్,పెనుగొండ వెంకటేశ్వర్లు, చిలుకమారి వరప్రసాద్, చిదురాల మార్కండేయ, చిలుకమారి రమేష్, వైట్ల శ్రీహరి, కూరపాటి రాజు, తాళ్లపెల్లి నరేష్, ఈగ శ్రీను, చిలుకమారి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆవిర్భావ దినోత్సవ వేడుకల పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

**పరకాల జూన్ 1 (ప్రభాత వార్త)**

సోమవారం నిర్వహించే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని పరకాల శాసన సభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. అదివారం పరకాల పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ ఆవరణలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ ఏర్పాట్లను అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి పరిశీలించారు.రాష్ట్ర ఆవిర్భావ ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయ మార్కెట్ యార్డు ప్రాంగణంలో ప్రభుత్వ సంక్షేమ పథకాల వివరాలు, కళ్యాణ లక్ష్మి ్మ,షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి పథకం లబ్ధిదారుల వివరాలు ఫోటో గ్యాలరీ రూపంలో ఏర్పాటు చేయాలని అన్నారు.అలాగే జూన్ 2వ న పరకాల నియోజకవర్గంలోని లబ్ధిదారులకు మార్కెట్ యార్డ్ ఆవరణలో ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీలు, కొత్త రేషన్ కార్డులు,నిరుద్యోగ యువతీ యువకులకు రాజీవ్ వికాసం కి సంబంధించిన ప్రొసీడింగ్ కాపీలను అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆదివాసీలపై కేంద్ర ప్రభుత్వ దాడులు తక్షణమే ఆపాలి

**-గుఱం విజయ్‌కుమార్**

*నర్సంపేట, జూన్ 1, ప్రభాతవార్త*

దేశంలో ఉన్న అటవి ఖనిజ సంపదలను బడా కార్పొరేటర్లకు కట్టబెట్టాలనే లక్ష్యంతో మావోయిస్టు పార్టీని అంతమొందించాలనే పేరుతో దేశంలోని ఆదివాసీలపై కేంద్ర ప్రభుత్వ దాడులను తక్షణమే నిలిపివేయాలని మావోయిస్టులపై జరుగుతున్న హత్యాఖాండలపై సుప్రీం కోర్టు జడ్జిచే విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలని సిపిఐఎంఎల్ కేంద్ర కమిటి నాయకులు గుఱం విజయ్‌కుమార్, సీపీఐఎంఎల్ న్యూడెమక్రసీ రాష్ట్ర నాయకులు ఆరెల్లి కృష్ణ డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని సిటిజన్ క్లబ్‌లో బుర్ర ఆనంద్, మొగిళి ప్రతాప్‌రెడ్డిల అధ్యక్షతన తెలంగాణ రైతు కూలి సంఘం, అఖిల భారత రైతు కూలి సంఘాల ఆధ్వర్యంలో ఆపరేషన్ కగర్‌ను నిరసిస్తూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నాడు బ్రిటిష్ తెల్లదొరలు, అటవి ఖనిజ సంపదలను దోచుకొని వెళుతుంటూ ఆదివాసీలు, గిరిజనులు ఎదురుతిరిగారన్నారు. నాటి బ్రిటిష్ దాష్టికాన్ని కొమురం బీం, బిర్సా ముండ, రాజ్‌గురు, అల్లూరి, సుఖదేవ్‌లు ఎదిరించారన్నారు. ఆనాటి నాయకులు తుపాకి గుళ్లను ఎదురించి తమ అవరత్వాన్ని చాటుకున్నారని వారి పోరాటమే నేటి ఆదివాసి గిరిజనుల్లో చైతన్యం నింపిందన్నారు. దేశంలో జరుగుతున్న దోపిడి పీడనలను తుదముట్టించనిదే బానిసన సంకెళ్ల తెంచలేమని ఉప్పు పిడికిళ్ల బిగించి అక్రమ



నిర్భంధాలను అక్రమ కేసులను ఎదురించాలన్నారు. బడాబూర్జువ భూస్వామ్య నిరంకుష పాలకులు, కార్పొరేటర్లకు ఈ దేశాన్ని తాకట్టు పెట్టాలని చూస్తున్న పాలకుల విషపూరితమైన కుట్రను ప్రతి ఒక్కరు ఎదురించాలన్నారు. దేశంలోని ఆదివాసీలు, గిరిజనులపైన ఇతర నిరుపేదలపైన ముఖ్యంగా మద్య భారతదేశంలో మోడి, షాల ప్రభుత్వం మారణకాండను కొనసాగిస్తుందన్నారు. ఆదివాసీలను అడవులను కాలిచేయించేందుకు అక్కడ జీవిస్తున్న ఆదివాసీ గిరిజన గ్రామాలను తగులబెడుతున్నారన్నారు. ఆదివాసీలను బేస్‌క్యాంపులలో బందీలుగా నిర్భందించి సాల్వాజుడుం, ఆపరేషన్ ఖగర్ పేరుతో ఆదివాసీ జాతిని అంతమొందించేందుకు బిజెపి పార్టీకి చెందిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకున్నాయన్నారు. ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో ఆదివాసీలను ఎన్‌కౌంటర్‌ల పేరిట హతమారుస్తున్నారని అన్నారు. మే 21న బూటకపు ఎన్‌కౌంటర్లు మావోయిస్టు పార్టీ కేంద్ర కార్యదర్శి నంబాల కేశవరావు మరో 26మందిని పట్టుకొని చిత్ర హింసలకు గురి చేసి కృరమైన హత్యాఖాండకు పాల్పడి చివరికి వారి భౌతికి కాయాలను బంధు మిత్రులకు అప్పచెప్పకుండా బూడిద చేశారన్నారు. ఇలాంటి దారుణ సంఘటనలకు పాల్పడుతున్న నరమేదాన్ని దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు మేదావులు, ఉద్యమకారులు ఆలోచన పరులు ఖండించాలన్నారు. అలాగే ఈ హత్యాఖాండలపై ఐక్యరాజ్య సమితి జోక్యం చేసుకొని మానవ హక్కుల ఉల్లంఘటన క్రింద, పౌరహక్కుల ఖననం క్రింద ప్రత్యేక విచారణ చేపట్టి ప్రధాని మోడి, హోమ్‌మంత్రి హమిద్‌షాలను దోషులుగా విచారించి శాంతిని నెలకొల్పే దిశగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. వేల సంవత్సరాలుగా అక్కడే పుట్టి అక్కడే జీవనం సాగిస్తున్న ఆదివాసీలను హత్య చేయడాన్ని సుప్రీం కోర్టు సుమొటో కేసుగా చేపట్టి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను విచారించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ మాస్‌లైన్ రాష్ట్ర నాయకులు చిన్నచంద్రన్న, ప్రజాకవి గొట్టెముక్కల యోచన, డిటిఎఫ్ మాజీ జిల్లా కార్యదర్శి ఎండి.మహబూబ్‌అలి, ఏఐఎఫ్‌టియు న్యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మోడెం మల్లేషం, వెల్తూరు సదానందం, జనగాం కుమారస్వామి, మద్దెల సరళ, ఈర్ల పైడి తదితరులు పాల్గొన్నారు. అనంతరం సిటిజన్ క్లబ్ నుంచి అంబేద్కర్ సెంటర్ మీదుగా తెలంగాణ అమరవీరుల స్థూపం వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా అరుణోదయ కళాకారులు సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు.




## ఫ్రూట్ మార్చును ప్రారంభించిన టిపిసిసి సభ్యులు

*నర్సంపేట, జూన్ 1, ప్రభాతవార్త*



నర్సంపేట పట్టణంలోని నెహ్రూ పార్క్ దగ్గర మోటం రవికుమార్ ఫ్రూట్ మార్చును టిపిసిసి సభ్యులు పెండం రామానంద్ ఆదివారం ప్రారంభించారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి, మాజీ వార్డ్ కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కుమార్, పట్టణ కార్యదర్శి నాడెం నాగేష్, ఐదో వార్డ్, ప్రధాన కార్యదర్శి ఈదుల శ్రీను, మోటం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ బావిలో దూకి వృద్ధురాలు ఆత్మహత్య

*నల్లబెల్లి, జూన్ 1, ప్రభాతవార్త*



అనారోగ్య సమస్యలను భరించలేక మనస్థాపం చెంది ఓ వృద్ధురాలు వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని రుద్రగూడెం గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు పోలీసుల కథనం ప్రకారం వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం రుద్రగూడెం గ్రామానికి చెందిన దేవులపల్లి మల్లమ్మ(60) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల ఆరోగ్య సమస్యల రీత్యా ఓ పెద్ద ఆస్పత్రిలో చికిత్స చేయించుకోగా అక్కడి వైద్యులు కడుపులో గడ్డలు ఉన్నవి అని తెలిపారు. దీంతో మనస్థాపానికి గురై కడుపునొప్పి భరించలేక ఇంట్లో నుండి బయటకు వెళ్లిన ఈ వృద్ధురాలు సమీప వ్యవసాయ బావిలో దూకి ఆత్యహత్య చేసుకుంది. ఇంట్లో నుండి బయటకు వెళ్లిన వృద్ధురాలు ఎంతకి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు బంధువులతో పాటు గ్రామంలో వాకప్ చేసి వెతికారు. సమీప వ్యవసాయ బావిలో మల్లమ్మ మృతదేహం తేలు కనిపించడంతో కుటుంబ సభ్యులు లబోదిబోమంటూ పోలీసులకు ఫిర్యాదు చేయగా మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వి.గోవర్ధన్ పేర్కొన్నారు.

## తొమ్మిది గేదెల అపహరణ

*నర్సంపేట, జూన్ 1, ప్రభాతార్త*

మండలంలోని గుంటూరుపల్లి గ్రామంలో తొమ్మిది గేదెలతో పాటు ఒక దూడెను గుర్తు తెలియని వ్యక్తులు అపహరించుకుపోయారు. మహేశ్వరం గ్రామానికి చెందిన మోతె తిరుపతిరెడ్డి గుంటూరుపల్లిలో షెడ్డు వేసి గేదెలను సాకుతున్నాడు. శనివారం అర్ధరాత్రి దొంగలు ఇట్టి దేదెలను అపహరించుకుపోయారు. వీటి ధర రూ.4లక్షలు ఉంటుందని బాధితుడు తెలిపారు. ఇదిలా ఉండగా స్థానిక ఏసిపి రవీందర్‌రెడ్డి సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు. నర్సంపేట పరిసర ప్రాంతాలలో ఎవరైనా గేదెలతో అనుమానస్పదంగా కనిపిస్తే స్థానిక పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని తెలిపారు.



## పల్లె ప్రకృతివనం చెట్లను నరికిన వారిపై చట్టరిత్య చర్యలు తీసుకోవాలి

*నెక్కొండ, జూన్ 1, ప్రభాతవార్త*



పల్లె ప్రకృతివనంలో చెట్లను నరికిన వారిపై చట్టరిత్య చర్యలు తీసుకోవాలని అలంకానిపేట గ్రామ ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. మండలంలోని అలంకానిపేట పల్లె ప్రకృతి వనంలో అక్రమంగా చెట్లను నరికివేసి ఇట్టి భూమి ప్రభుత్వ గత ప్రభుత్వంలో కలెక్టర్ ఆదేశానుసారం అప్పుడున్న ఆర్డీవో, ఎంఆర్వో ఆదేశానుసారం సంబంధిత ప్రభుత్వ సర్వేయర్‌తో పూర్తి సర్వేలు నిర్వహించి తర్వాతనే ఈ భూమిలో పల్లె ప్రకృతి వనం అందులో రైతు వేదిక నిర్మించడం జరిగిందని, అయినప్పటికి పక్కనే ఉన్న పూజారి యాకయ్య రాజబోయిన వెంకన్నల పొలంలో ఇంకా అరెకరం ప్రభుత్వ భూమి ఉన్నది అది మాకు అవసరం లేదని కూడా వదిలివేశారని, ఇప్పటికే పల్లె ప్రకృతి వనం నిర్మించి నాలుగు సంవత్సరాలు పూర్తయినది ఇప్పుడు సర్పంచ్ అనే వారు ఎవరు లేరని అహంకారంతో ఇక మా ఇష్టం అన్నట్లుగా ఆ ప్రక్కనే ఉన్న రైతులు పూజారి యాకయ్య, రాబోయిన వెంకన్న అక్రమంగా దాదాపు 50 చెట్ల వరకు నరికారని సంబంధిత అధికారులకు విషయం తెలియజేసినా ఇప్పటి వరకు చర్యలు తీసుకోలేదన వెంటనే ప్రభుత్వం స్పందించి పల్లె ప్రకృతి వనాన్ని సంరక్షించాలని వారు కోరారు.

## మృతుడి కుటుంబానికి స్నేహితుల ఆర్థిక సహాయం

*దుగ్గొండి, జూన్ 1, ప్రభాతవార్త*

ఎవరో వస్తారని, ఎదో చేస్తారని ఎదురుచూడకుండా స్నేహితులు ఏకమై చేయి చేయి కలిపి మండలంలోని మదిరె మందపల్లి గ్రామానికి చెందిన బూరుగుల యువరాజు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. పదో తరగతి బ్యాచ్‌కు చెందిన స్నేహితులు రూ.51వేల రూపాయలు వసూలు చేసి ఆదివారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి మృతుడి కూతురుకి అందజేశారు. అనంతరం మనోధైర్యం కల్పించారు. అండగా ఉంటామన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

*దుగ్గొండి, జూన్ 1, ప్రభాతవార్త*




మండలంలోని గిర్నిబావి చైతన్య హైస్కూల్‌లో ఆదివారం 1993-94లో పదో తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ముందుగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బైరెడ్డి రాంరెడ్డిని ఉపాధ్యాయులు ఇంద్రసేనారెడ్డి, రవీందర్, శ్రీనివాస్, కొమురయ్య, వీరేందర్, జీవన్‌రెడ్డి, నాగేశ్వర్‌రావు, రమేష్‌కుమార్, సలీమ్, రాయబోస్, సుధాకర్‌లను బోకేలు, శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. విద్యార్థులు వివిధ స్థాయిల్లో స్థిరపడ్డారు. గతంలో జరిగిన వాటిని ఒక్కసారి నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కూస సంపత్‌కుమార్, పల్లాటి కేశవరెడ్డి, గొట్టెముక్కల రమేష్, కన్నెబోయిన కుమారస్వామి, కల్వ శ్రీనివాస్‌రెడ్డి, కేశవరెడ్డి, యుగేందర్, అబ్జల్ పాషా, మలహాల్‌రావు, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

*దుగ్గొండి, జూన్ 1, ప్రభాతవార్త*



మండల కేంద్రానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు బైగాని వీరస్వామి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. ఆదివారం నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఫోన్ ద్వారా సమాచారం తెలుసుకొని మృతుడి కుమారుడు బైగాని రఘుకు రూ.20వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ పరామర్శలో గ్రామ పార్టీ అధ్యక్షుడు కూస రమేష్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు కామిశెట్టి ప్రశాంత్, నాయకులు ఆరెల్లి నాగరాజు, గుండెకారి రవికుమార్, తొగరు వెంకటేశ్వర్లు, ఎండి. అక్బర్‌పాష, మండల యూత్ నాయకులు, కక్కెర్ల సుమన్, సాంబరాజు, బిక్షపతి, యాదగిరి మధు, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో గెలుపు ఓటమీలు సహజం

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

*చిట్యాల, జూన్ 1 (ప్రభాతవార్త :*



మండల కేంద్రంలోని స్థానిక హై స్కూల్ ఆవరణలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి బాల్ బ్యాట్మెంటన్ క్రీడోత్సవాలు ఆదివారం ముగిశాయి. ఈ సందర్భంగా విజేతలకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు బహుమతులను అందజేశారు. అనంతరం క్రీడా కమిటీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే సత్యనారాయణ రావు హాజరై మాట్లాడారు. క్రీడల వల్ల శరీర దారుఢ్యం తో పాటు, మానసిక ఉల్లాసం అలవడుతుందని గుర్తు చేశారు. నేటి ఓటమి రేపటి గెలుపు కోసం దారులు వేసుకోవాలని కోరారు. గ్రామీణ స్థాయి క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, క్రీడా కమిటీ ప్రధాన కార్యదర్శి గుత్తికొండ సాంబయ్య, ఉపాధ్యక్షులు వెంకట్ రామ్ రెడ్డి, బుచ్చిరెడ్డి, స్వామి, అజ్మీద్ భాష, కోశాధికారి రవీందర్, నాయకులు ముకిరాల మధు వంశీకృష్ణ, చిలుకల రాజ కొమురయ్య, దొడ్డి కిష్టయ్య, గడ్డం కొమురయ్య, లక్ష్మణ్ గౌడ్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, అల్ల కొండ కుమార్, రాజమోళి, నరసయ్య, గంగాధరి రవీందర్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధర్నా విజయవంతం చేయాలి

*భూపాలపల్లి, జూన్ 01, ప్రభాతవార్త*



కార్మిక సమస్యల సాధన కోసం ఈనెల 4న చేపట్టనున్న ధర్నాను విజయవంతం చేయాలని తెలంగాణ కార్మిక సంఘం భూపాలపల్లి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ బడితేల సమ్మయ్య కోరారు. ఆదివారం టీబిజికేఎస్ కార్యాలయంలో కేంద్ర కమిటీ అధ్యక్షులు మిర్యాలరాజిరెడ్డి ఆదేశాలతో బ్రాంచి ఉపాధ్యక్షులు బడితల సమ్మన్న ఆధ్వర్యంలో కొత్తగూడెం లో జూన్ 4న జరిగే ధర్నా లో ఏరియా నుండి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుతూ అట్టి ధర్నా కి సంబందించిన వాల్ పోస్టర్ ను యూనియన్ ఆఫీస్ లో సెంట్రల్, బ్రాంచి, పిట్ నాయకుల సమక్షంలో విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెంట్రల్ కమిటీ నాయకులు సదానందం , మధు ,బ్రాంచి నాయకులు బాసనపల్లి కుమార్ , వంశీ, నరేందర్ , రమేష్, ఆరెల్లి బాపు , తిరుపతి , అద్విత్, ప్రవీణ్ పిట్ సెక్రెటరీలు నరేష్ , సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇన్సూరెన్సు కుటుంబానికి తోడ్పాటు

*చెన్నారావుపేట, జూన్ 1, ప్రభాతవార్త*



ఇన్సూరెన్సు చేయడం వల్ల ఆపదలో కుటుంబానికి ఎంతగానో అండగా నిలుస్తుందని టాటా కంపెనీ సీనయర్ మేనేజర్ మూరవత్ అన్నారు.ఇటీవలే టాటా కంపెనీ వారిచే ఇన్సూరెన్స్ పొందిన మండలంలోని అక్కల్చెడ గ్రామానికి చెందిన ముత్యం రాజు అనే వ్యక్తి ఆస్పత్రిలో వైద్య సేవలు అందుకున్నారు.ఈ మేరకు సంస్థ బాధ్యులు ములక ఐయిలయ్య ఆధ్వర్యంలో గ్రామానికి చేరుకోని బాధుతున్ని పరామర్శించారు.ఈ సందర్భంగా పాల్గొన్న సీనయర్ మేనేజర్ మాట్లాడుతూ కంపెనీలో ప్రతి ఒక్కరు భీమా చేయడం అలవార్చుకోవాలన్నారు.తద్వారా ఆర్థిక పరమైన ఇబ్బందులు తప్పుతయాన్నారు.ప్రస్తుతం ప్రజలు ఎన్నో రకాల అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటునారన్నారు.దీంతో ప్రతి ఒక్కరు కుటుంబ సంక్షేమాన్ని కోరుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు తోట రాము, ననుమాస కరుణాకర్, కుసుమ సందీప్, కాచర్ల నరేష్, ములక రేవంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ అంజన్న ఆశీస్సులతో ప్రజలు చల్లంగా ఉండాలి

**శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో 10 లక్షల సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జి ఎస్ ఆర్**

*టేకుమట్ల జూన్ 01 (ప్రభాతవార్త :*



శ్రీ అభయాంజనేయ స్వామి ( అంజన్న) ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో అష్టశారులతో చల్లంగా ఉండాలని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆలయ ప్రాంగణంలో 10 లక్షల అంతర్గత సిసి రోడ్డును ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆదివారం ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన హోమం కార్యక్రమంలో భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీ అభయాంజనేయ స్వామి అత్యంత శక్తి గల మహిమానితుడని, ఆయన ఆశీస్సులతో అంకుషాపూర్ సోమనపల్లి గ్రామ ప్రజలు ఎల్లవేళలా చల్లగా ఉండాలని శ్రీ అభయాంజనేయ స్వామిని వేడుకుంటున్నానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తోట గట్టయ్య, కాంగ్రెస్ పార్టీ యూత్ మండల నాయకులు బొల్లపల్లి శ్రీకాంత్ గౌడ్, ఎంపీటీసీల ఫోరం మాజీ మండల అధ్యక్షులు సంగీ రవి, సర్పంచుల పూర్వం మాజీ మండల అధ్యక్షులు గునిగంటి మహేందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మాదం కొమురయ్య, అంకుషాపూర్ మాజీ ఎంపీటీసీ మంద చిన్న రవి, అంకుషాపూర్ మాజీ సర్పంచ్ నందికొండ రమాదేవి రామ్ రెడ్డి, అభయాంజనేయ స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పెంట రమేష్, కమిటీ సభ్యులు పెద్దోజు రమణాచారి, గ్రామ భక్తులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులు భూసార పరీక్షలు చేయించుకోవాలి

*దుగ్గొండి, జూన్ 1, ప్రభాతవార్త*

రైతులు వ్యవసాయం సాగు చేసే ముందు భూసార పరీక్షలు చేయించుకోవాలని, నూనె గింజల పరిశోధన సంస్థ హైదరాబాద్ ప్రధాన శాస్త్రవేత్త డా.బి.రత్నకుమార్ అన్నారు. మండలంలోని మహ్మదాపురం,మర్రిపల్లి, తిమ్మంపేట గ్రామాల్లో కృషి విజ్ఞాన కేంద్రం మామునూరు ఆధ్వర్యంలో ఆదివారం రైతులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు విత్తనాలు విత్తే ముందు విత్తన శుద్ధి చేసి విత్తితే మేలైన పంటలు వస్తాయన్నారు. రసాయనిక ఎరువుల వాడకం తగ్గించుకోవాలన్నారు. నూనె గింజలు, వేరుశనగ, నువ్వులు, పొద్దుతిరుగుడు, కుసుమలపై అవగాహన కల్పించారు. రైతులు పంటలకు జీలుగ, పిల్లిపెసర పెంచి భూసారం పెంపుకోసం సాగు భూమిలో వేయాలన్నారు. అనంతరం భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి మత్స్యసంపద కిసాన్ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సారంగపాణి, డా.గణేష్, శాస్త్రవేత్తలు, శ్రీధర్, పశువైద్యాధికారి బాలాజి, ఏఈవో రాజేష్, వైద్యులు పాల్గొన్నారు.




# జయశంకర్ వార్త

## ఘనంగా ప్రపంచ సైకిల్ డే వేడుకలు

**జెండా ఊపి ప్రారంభించిన భూపాలపల్లి ఎస్సై మచ్చ సాంబమూర్తి**

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*



ప్రపంచ సైకిల్ డే సందర్భంగా యువజన మరియు క్రీడల శాఖ అధికారి సి హెచ్ రఘు ఆధ్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని స్థానిక కృష్ణ కాలనీ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు సైకిల్ ర్యాలీని భూపాలపల్లి స్థానిక ఎస్ ఐ సాంబమూర్తి జండా ఊపి ఆదివారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సింగరేణి స్పోర్ట్స్ సూపర్వైజర్ పర్స శ్రీనివాస్, ఖేలో ఇండియా కోచ్ శ్రీనివాస్ రెడ్డి, కోచ్ ఐశ్వర్య, మరియు క్రీడా కారులు పాల్గొన్నారు.

## స్వర్ణకార సంఘం మండల అధ్యక్షుడిగా ముప్పిడోజు బ్రహ్మచారి

*గణపురం జూన్ 1 (ప్రభాతవార్త*



గణపురం మండలం స్వర్ణకార సంఘం మండల అధ్యక్షుడిగా ముప్పిడోజు బ్రహ్మచారిని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం స్వర్ణకార సంఘం జిల్లా అధ్యక్షుడు రామగిరి సదానందం చారి, జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ట శంకర్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించుకున్న అనంతరం నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. ఈ కమిటీలో మండల ప్రధాన కార్యదర్శిగా ముప్పిడోజు రాజు, కోశాధికారిగా కొండపర్తి ప్రమోద్ చారి, ఉపాధ్యక్షుడిగా గుగ్గిళ్ళ మధుకర్, సహాయ కార్యదర్శిగా ప్రణీత్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘం వెంకటాపురం మండల అధ్యక్షుడు కందుకూరి రమేష్ చారి, కొండపర్తి నారాయణమూర్తి, తంగళ్ళపల్లి చక్రధర్ చారి, బోనాల అశోక్, సురేష్ , రాజు,నరసింహమూర్తి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రివర్గ విస్తరణలో మున్నూరుకాపులకు ప్రాధాన్యత ఇవ్వాలి

**మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షుడు పుప్పాల దీపక్**

*గణపురం జూన్ 1 (ప్రభాత వార్తా*



రాష్ట్ర ప్రభుత్వం త్వరలో జరిపే మంత్రి వర్గ విస్తరణలో అత్యధిక జనాభా కలిగిన మున్నూరుకాపు ప్రజా ప్రతినిధులకు అవకాశం కల్పించాలని గణపురం మండల మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు పుప్పాల దీపక్ పటేల్ అన్నారు .మొదటి సారిగా మున్నూరుకాపులకు చోటు లేని మంత్రి వర్గం ఏర్పడిందని , ఇప్పుడు జరగబోయే మంత్రి వర్గ విస్తరణలో మున్నూరుకాపులకు అవకాశం ఇవ్వాలని కోరారు ఈసమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు జంగిలి శ్రీనివాస్ పటేల్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి గండు రమేష్ పటేల్, గణపురం టౌన్ ప్రెసిడెంట్ బోట్ల శ్రీనివాస్ పటేల్, సిరంగి రాజేశ్వరరావు పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న కోడెల సంరక్షణ సక్రమంగా చూడాలి

**-కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**-కలెక్టర్ ఆధ్వర్యంలో 32 మందికి ఒక్కొక్కరికి రెండు చొప్పున 64 కోడెల పంపిణీ**

**-కోడెల సంరక్షణకు తీసుకుంటున్న చర్యలను దగ్గరుండి ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్న కలెక్టర్**



వేములవాడ రూరల్ ప్రభాతవార్త:

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి కోడెల సంరక్షణ సక్రమంగా చూడాలని, కోడెల సంరక్షణ కు పకడ్బందీగా అన్ని చర్యలు తీసుకుంటు న్నామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్పష్టం చేశారు. వేములవాడ తిప్పాపూర్ లో ఉన్న శ్రీ రాజేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన గోశాలలోని 32 జతల కోడె పిల్లలను అర్హులైన రైతులకు ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గోశాల ఆవరణ ను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం అధికారులకు పలు సలహాలు సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకోడెలను పొందిన రైతులు వాటి సంరక్షణ బాధ్యతను పక్కాగా చూడాలని సూచించారు. వాటి నిర్వహణ తదితర అంశాల్లో ఏమైనా పక్కదారి పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గోశాల ఆవరణలో లోతుగా ఉన్న స్థలంలో మట్టిని పోయిస్తూ చదును చేస్తున్నామని తెలిపారు. కోడెలకు మెరుగైన దాణా, పచ్చిగడ్డి అందించేలా ప్రణాళికలు సిద్ధం చేశా మని గడ్డిని కోడెలకు అందిస్తున్నామని వివరిం చారు. పశు వైద్యాధికారుల బృం దంతో జీవాలకు వైద్యం అందిస్తూ పర్యవేక్షి స్తున్నామని స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రాధాభాయి, వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, ఈఓ వినోద్ రెడ్డి, తహశీల్దార్ విజయ ప్రకాష్ రావు, మున్సిపల్ కమీషనర్ అన్వేష్, తదితరులు ఉన్నారు.

# గత బిఆర్ఎస్ పాలకులు రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారు

**ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

ధర్మపురి, ప్రభాతవార్త:





గత బిఆర్ఎస్ పాలకులు పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని ప్రభుత్వ విప్ ,ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆదివారం లక్ష్మణ్ కుమార్ పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 2న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్ని రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసిందని పేర్కొన్నారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజున మరికొన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో సోమవారం అధికారులతో కలిసి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొంటామని , అలాగే ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు, నూతన రేషన్ కార్డ్ లబ్ధిదారులకు ప్రొసిడింగ్ కాపీలు అందించడం జరుగుతుందని తెలిపారు. గత బిఆర్ఎస్ పాలకులు ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని విమర్శించారు. ప్రతి పేదవాడు సన్నబియ్యంతో భోజనం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచించి, రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి సన్న బియ్యం పంపిణీ చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఉద్యోగ అవకాశాలు పెరిగాయని, రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం గురించి చేస్తుందని అన్నారు. గత పాలకులు అనవసరమైన వాటిపై ఖర్చులు చేసి రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని, వారు చేసిన అప్పులకు ప్రస్తుత.ప్రభుత్వం ప్రతినెల 6 వేల కోట్ల వడ్డీ చెల్లిస్తుందని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు నిరంతరం కృషి చేస్తుందని, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్ని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం గతేడాది క్రితం రోడ్డు ప్రమాదంలో కాలును కోల్పోయిన పాత్రికేయుడు అక్కనపెల్లి బాబు కుమార్ కు జర్నలిస్ట్ వెల్ఫేర్ సొసైటీ నుండి మంజూరైన రూ.1 లక్ష చెక్కును జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జె.సురేందర్ కుమార్‌తో కలిసి బాబు కుమార్‌కు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగనభట్ల దినేష్, జక్కు రవీందర్,కుంట సుధాకర్, అప్పం తిరుపతి, సగణేష్, సుముక్ తదితరులు పాల్గొన్నారు.

# జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులకు ఘన సత్కారం

చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులకు ఘనమైన సత్కారం లభించింది జ్ఞాన సరస్వతి ఆలయానికి అనుబంధంగా జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులు ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొని విశిష్టమైన సేవలను అందిస్తున్నారు చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో ఆధ్యాత్మిక సామాజిక సేవలను అందించడంతోపాటు ప్రముఖ పుణ్యక్షేత్రాలైన తిరుమల తిరుపతి దేవస్థానము కొండగట్టు వేములవాడ భద్రాచలం కరీంనగర్ పట్టణంలోని పలు ఆలయాలలో గత మూడు సంవత్సరాలుగా ఆధ్యాత్మిక సేవలను ఈ జ్ఞాన సరస్వతి సేవాదళ్ బృందం అందిస్తున్నారు ఈ నేపథ్యంలో లోకమాత అహల్యాబాయ్ హోల్కర్ జయంతి ఉత్సవ వారోత్సవాలలో సామాజిక సమరసత వేదిక ఆధ్వర్యంలో నగునూరులో నిర్వహించిన కార్యక్రమాలలో సేవాదళ్ సభ్యులను ఘనంగా సన్మానించారు ఈ మేరకు భగవత్ భక్తులైన భజన సంఘాల సమ్మేళనాన్ని నిర్వహించారు అఖిలభారత సమరసత కళా ప్రముఖు తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ అప్పల ప్రసాద్ వేదిక జిల్లా అధ్యక్షులు తుమ్మల రమేష్ రెడ్డి జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులను ఘనంగా శాలువాలతో సన్మానించి జ్ఞాపికలను బహుకరించారు ఈ సందర్భంగా వారిని జ్ఞాన సరస్వతి ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి శ్రీ భాష్యం నవీన్ కుమార్లు వారికి ఆశీర్వచనాలను అందజేసి అభినందించారు ఈ కార్యక్రమంలో జ్ఞాన సరస్వతి సేవాదళ్ బృంద నాయకులు దండే రమాదేవి బి విజయలక్ష్మి పి రమాదేవి జి తిరుమల బి సరోజన పి రమాదేవి ఎస్ రాజమణి పి శారద వసంత జి అరుణ తదితరులు పాల్గొన్నారు



## పెద్దపల్లి డిసిపికి
# తెలంగాణ పోలీసు సేవా పతకం

పెద్దపల్లి, ప్రభాతవార్త:



విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులు, సిబ్బందికి తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మహోన్నత, సేవా పతకాలను ప్రకటించింది. ఇందులో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి డివిజన్ డిసిపి పుల్ల కరుణాకర్‌కు తెలంగాణ పోలీసు సేవా పతకం ప్రకటించింది. 2010 బ్యాచ్‌కు చెందిన గ్రూప్ 1 ఆఫీసర్‌గా ఉద్యోగం పొందారు. ఆంధ్రప్రదేశ్ కడప జిల్లా ప్రొద్దుటూర్‌లో మొదట పోస్టింగ్ చేపట్టారు. అనంతరం షాద్ నగర్, హైదరాబాద్ సిఐడిలో డీఎస్పీగా పని చేసి, జగిత్యాల డీఎస్పీగా, 2017లో ఎఎస్పీగా పదోన్నతి పొంది హైదరాబాద్ ట్రాఫిక్ డిసిపి విధులు నిర్వహించారు. అనంతరం 2021 మార్చిలో డిసిపిగా పదోన్నతి పొంది ఈస్ట్ వరంగల్ పని చేసి, అనంతరం భూపాలపల్లి ఎస్పీగా విధులు నిర్వహించారు. అదేవిధంగా రాచకొండ పోలీస్ కమిషనరేట్‌లో డిసిపిగా విధులు నిర్వహించి అనంతరం ఇటీవల జరిగిన బదిలీల్లో రామగుండం కమిషనరేట్ పెద్దపల్లి డిసిపిగా బదిలీపై వచ్చారు. కాగా తెలంగాణ పోలీసు సేవా పతకంకు ఎంపికైన పెద్దపల్లి డిసిపి పుల్ల కరుణాకర్‌ను ఈ సందర్భంగా రామగుండం సిపి అంబర్ కిషోర్ అభినందించారు. తనను తెలంగాణ పోలీసు సేవా పతకంకు ఎంపిక చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి డిసిపి పుల్ల కరుణాకర్ కృతజ్ఞతలు తెలిపారు.

## కోడెల సంరక్షణకు నూతన గోశాల
# నిర్మాణానికి స్థల సేకరణ చేపట్టాలి

**- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు సూచన**

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి ఎంతో ప్రీతికరమైన రాజన్న కోడెల సంరక్షణ కోసం అత్యాధునిక వసతులతో, సువిశాలమైన నూతన గోశాల నిర్మాణానికి అవసరమైన స్థల సేకరణ చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు, అధికారులకు సూచించారు. ప్రభుత విప్ ఆది శ్రీనివాస్ ఇటీవల ఖతార్ పర్యటనలో భాగంగా తెలంగాణ గల్ఫ్ సమితి ఖతార్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొని రాష్ట్రానికి తిరిగి వచ్చిన నేపథ్యంలో ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వారి నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా ఇటీవల 200 కోట్లతో వేములవాడ నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ మంజూరు చేయడం పట్ల, ఇటీవల ఎఐసిసి ప్రకటించిన కమిటీల్లో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పొలిటికల్ ఎఫైర్స్ కమిటీ, డిలిమిటేషన్ కమిటీ సభ్యులుగా నియమించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఖతార్ పర్యటన వివరాలను ముఖ్యమంత్రికి వివరించారు. రాజన్న ఆలయంలో జరుగబోయే అభివృద్ధి, గోశాలలో జరుగుతున్న పలు అంశాలపై ముఖ్యమంత్రి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గోశాలలోని కోడెలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని, అత్యాధునిక వసతులతో సువిశాలమైన స్థలంలో నూతన గోశాల నిర్మాణం కోసం స్థల సేకరణ చేయాలని వారు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కోడెలు మృతి చెందడం బాధాకరమని, ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా, కోడెలు అనారోగ్యం భారీన పడకుండా ప్రభుత్వం తరుపున, ఆలయం తరుపున తగు జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు.

# ఎసిఎస్ కొనుగోలు కేంద్రంలో గోల్‌మాల్

### ఆందోళనలో బాధిత రైతులు

చిన్నగూడూరు,జూన్1,ప్రభాతవార్త

రైతులు తాము పండించిన పంటలను సరైన గిట్టుబాటు ధరకు విక్రయించుకోవాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. చిన్నగూడూరు మండలకేంద్రంలోని పిఎసిఎస్ కొనుగోలుకేంద్రాంలో జరిగిన ధాన్యపు బస్తాల గోల్‌మాల్ ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధిత రైతులు నామ సునిత, కోల చిన్నశ్రీను తెలిపిన వివరాల ప్రకారం మండలకేంద్రంలోని పిఎసిఎస్ కొనుగోలు కేంద్రంలో విక్రయించిన ధాన్యం మే 9న కొనుగోలు కేంద్రం నుండి ట్రాక్టర్‌లలో అబ్బాయిపాలెం రైస్‌మిల్‌కు 122బస్తాలు తరలించడం జరిగింది. పది రోజులు అయినా బస్తాల సమాచారం తెలియకపోవడంతో సదరు రైతులు పిఎసిఎస్‌లో పనిచేసే ఉద్యోగికి ఫోన్ చేయగా మీ పేరు తప్పు పడిందని సమాదానం ఇచ్చారు. తర్వాత మళ్లీ ఫోన్ చేయగా మీ బస్తాలు తక్కువ



వస్తున్నాయని చెప్పడంతో రైతులు అవాక్కయ్యారు. కొనుగోలు కేంద్రం వద్దకు వెళ్లి నిర్వహకుడిని నిలదీయగా లోడింగ్, అన్‌లోడింగ్‌తో నాకు సంబందం లేదని నేను ఇక్కడి నుండి పంపించాను మీరు నా వద్దకు రావొద్దని చెప్పడంతో మండల తహాశీల్దారు వద్దకు వెళ్లగా వారు కొనుగోలు కేంద్రం నిర్వహకునితో ఫొన్‌లో మాట్లాడగా నాకు తెలియదంటూ దాటవేసే దోరణిలో మాట్లాడారు. రైతులకు సమాదానం చెప్పాలని అనగా రెండు,మూడు రోజులు వేచి ఉన్నా ఎటువంటి సమాదానం రాకపోవడంతో మరల తహాశీల్దారు వద్దకు వెళ్లగా మీరు పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చేయండని చెప్పడంతో పోలీస్ స్టేషన్‌కు వెళ్లగా ఎస్సై సదరు కొనుగోలు నిర్వహకునికి ఫొన్ చేసి స్టేషన్‌కు పిలిపించి వివరాలను అడిగి తెలుసుకొని రైతులకు జరిగిన అన్యాయానికి నువ్వే బాధ్యత తీసుకోవాలని అతనికి చెప్పిటన్లు రైతులు తెలిపారు. కొనుగోలు కేంద్రం నిర్వహకుడు ఇచ్చిన ట్రక్‌షీట్‌లో 122బస్తాలు ఉండగా మిల్లుకు పంపించాక బస్తాలు తక్కువగా ఉన్నాయనడం గమనార్హం. తొటి రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నం కాగా మేము కొనుగోలు కేంద్రం చుట్టూ తిరుగాల్సి వస్తుందని రైతులు వాపోయారు. ఇప్పటికైనా సంబందిత జిల్లా అధికారులు చొరవ తీసుకొని నష్టపోయిన రైతులకు న్యాయం చేయాలని పలువురు రైతులు కోరుతున్నారు.

# తొర్రూరు వార్త

## దేశంలో ఆర్థిక అసమానతలు పెరిగాయి

చిన్నగూడూరు,జూన్ 1,ప్రభాతవార్త




ప్రధాని మోడీ పాలనలో దేశంలో ఆర్థిక అసమానతలు పెరిగాయని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలకేంద్రంలో జరిగిన మూడవ మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ మోడీ 11సంవత్సరాల పాలన కాలంలో ఆర్థిక అసమానతలు విపరీతంగా పెరిగాయని, మోడీ ప్రభుత్వం కార్పోరేట్ శక్తులకు దాసోహమై ప్రజల సంపదను దోచిపెడుతుందని ఆరోపించారు. క్షేత్రస్థాయిలో కార్యకర్తలు క్రీయాశీలకంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం సిపిఐ మండల కార్యదర్శిగా గంజి శేషాద్రిరెడ్డి, సహాయ కార్యదర్శిగా దొంతు స్టాలిన్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ఎన్ఎఫ్‌హెచ్‌సి సేవలు అభినందనీయం

ఇనుగుర్తి ప్రభాతవార్త



జూన్ 1ఎన్ ఎఫ్ హెచ్ సి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మే 13 వ తారీకు నుండి మండలంలోని చీన్య తండాలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్ ముగింపు వేడుకలకు మహబూబాబాద్ శాసనసభ్యులు భూక్య మురళి నాయక్,జిల్లా పార్టీ అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి,ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు పలు అవార్డులు అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ ఎఫ్ హెచ్ సి ఫౌండేషన్ చేపట్టిన ఈ విద్యా సేవా కార్యక్రమాలు అభినందనీయమైనవని గ్రామీణ మారుమూల ప్రాంతాల్లో విద్యాబోధనకు ఇటువంటి శిక్షణా శిబిరాలు ఎంతో దోహదపడతాయని భవిష్యత్తులో మరిన్ని విద్యా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు అనంతరం విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు గుర్తింపు పథకాలు మరియు విశిష్ట పురస్కారాలు అందజేశారు అలాగే పదవ తరగతి ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రతిభా పురస్కరాలు అందజేశారు చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు డాక్టర్ అశోక్ పరికిపండ్ల,డా గుమ్మడవెల్లి శ్రీనివాస్,డా రాజారాం,కొమ్ము రాజేందర్,కూరెల్లి సతీష్,చిన్నాల కట్టయ్య, బైరు అశోక్ గౌడ్,ఫౌండేషన్ వ్యవస్థాపకులు శాస్త్రవేత్త మోహన్,జనరల్ సెక్రెటరీ జయకృష్ణ,ఉపాధ్యాయులు రవీందర్,కరుణాకర్,తండా నాయకులు దేశ,రాంజీ,కిషన్, శ్రీనివాస్,రమేష్,బైరు శ్రీనివాస్, కొయ్యడి యాకాంతం,తుమ్మనపల్లి సతీష్ వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు

## మాజీ చైర్మన్ మృతి ఎంతో బాధాకరం

చెన్నారావుపేట, జూన్ 1, ప్రభాతవార్త

సొసైటీ మాజీ చైర్మన్ అకాల మృతి ఎంతో బాధాకరమని బిఆర్ఎస్ మండల ఇన్చార్జ్ బాల్నే వెంకన్న అన్నారు.చెన్నారావుపేట సహకార సంఘం మాజీ చైర్మన్ ముద్దసాని సత్యనారాయణ రెడ్డి ఇటీవలే మరణించిన విషయం తెలిసిందే.ఈ మేరకు నెక్కొండ మండలం ముదిగొండలో ఆయన ఇంటికి చేరుకున్న బిఆర్ఎస్ నాయకులు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్యనారాయణ రెడ్డికి సొసైటీ సభ్యులు,రైతులు రుణపడి ఉంటారన్నారు.అర్హులైన వారందరికీ రుణాలు అందించారన్నారు.అలాంటి వ్యక్తి మరణం తీరనిలోటన్నారు.అనంతరం కుటుంబ సభ్యులను మరోసారి పరామర్శించారు. పరకాల నియోజకవర్గ ఇన్చార్చ్ న్యాయవాది ముద్దసాని సహోదర్‌రెడ్డి, నూతన సొసైటీ చైర్మన్ చింతకింది వంశీ, మాజీ జెడ్పిటిసి పత్తి నాయక్, మహేందర్ రెడ్డి, పున్నం మల్లయ్య, అనుగుల కుమారస్వామి,కొండవీటి ప్రదీప్‌కుమార్, ములక సాంబయ్య, రాజ్‌కుమార్, సీఇఓ చిట్టే రవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రాచిన కళలకు ప్రాధాన్యత కల్పించడం అభినందనీయం

తొర్రూరు జూన్ 01 ప్రభాతవార్త



ప్రాచీన కళలకు ప్రాధాన్యత కల్పించడం అభినందనీయమని మందఎచ్చుల కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఐలమల్లుఅన్నారు.ఆదివారం పట్టణంలోని రాజీవ్ నగర్ లో తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ సౌజన్యంతో శ్రీశ్రీశ్రీ గంగాదేవి మందఎచ్చుల కళాకారుల సంఘం ఆధ్వర్యంలో పస్తం లక్ష్మణ్ ఇంటి ముందు మందహెచ్చుల కళాకారుల మహోత్సవం బోనాలు, కోలాటాలతో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాచీన కళలకు ప్రాధాన్యమిస్తున్న రవీంద్ర భారతి సంచాలకులు డాక్టర్ మామిడి హరికృష్ణ, సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాకారులు పస్తం యాకన్న, పస్తం నరసింహ, ఊర సంపత్, ఊర మత్స్యగిరి, ఊర మల్లేష్, ఊర అంజయ్య, అనిత, రేణుక, స్వర్ణ,రమేష్, మాస్టర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## పార్క్ ఫ్రెండ్స్ నూతన కార్యవర్గం ఏర్పాటు

తొర్రూరు జూన్ 01 ప్రభాత వార్త

పట్టణంలోని యతి రాజారావు పార్క్ ఫ్రెండ్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని గౌరవ అధ్యక్షులు డాక్టర్ వింజమూరి సుధాకర్ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేయడం జరిగింది అధ్యక్షులుగా కత్తి రవీందర్ కార్యదర్శి గా నాగిరెడ్డి కోశాధికారి రాముల ను ఎన్నుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. ఆదివార సంఘం ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్య అతిథులుగా టీ షర్టు దాత రియల్టర్ బొమ్మన బోయిన రాజేందర్ ముఖ్యఅతిథిగా పాల్గొని నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం 80 టీ షర్టులను వాకర్స్ కు వితరణ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నడక అనేది ప్రతి ఒక్కరికి అవసరం ఉదయం వాకింగ్ చేయడం వలన హెల్దీగా ఉంటారని అన్నారు అనంతరం రాజేందర్ ను వాకర్స్ అసోసియేషన్ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు యాకూబ్ రెడ్డి సోమేశ్వరరావు బాలాజీ రాయిశెట్టి వెంకన్న ఆర్గనైజింగ్ సెక్రటరీ పెరుమాండ్ల రవి గౌడ్ ఉపాధ్యక్షులు యాకయ్య మహేష్ గౌడ్ సెక్రెటరి మంగమ్మ కమిటీ సభ్యులు మిట్ట కోల లక్ష్మణ్ బుచ్చిబాబు వేణు రాయిశెట్టి ఉపేందర్ కిరణ్ మహేష్ శ్రీకాంత్ రమేష్ నిమ్మల వెంకన్న శ్రీధర్ సంపత్ యాకయ్య వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## ఛోరికి గురైన ట్రాన్స్‌ఫార్మర్‌లోని

### కాఫర్‌వైరు,కరంట్ అయిల్ : విద్యుత్ ఏఈ సిందు

నెల్లికుదురు, జూన్ 1, ప్రభాతవార్త



మండలంలోని రావిరాల గ్రామ శివారులో వ్యవసాయ భూమిలో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌కు సంబందించిన కాఫర్ వైరుతోపాటు విద్యుత్ అయిల్ ఛోరికి గురికావడంతో రూ.1లక్ష విలువైన నష్టం వాటిల్లినట్లు స్థానిక నెల్లికుదురు విద్యుత్ సబ్‌స్టేషన్ ఏఈ ఎన్ సిందు తెలిపారు.ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ.... మండలంలోని రావిరాల గ్రామ శివారులో రెండు 25కెపి ట్రాన్స అయిల్‌తోపాటు 40కేజిల కాఫర్‌వైరును మే 31న రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారని,సుమారు వీటి విలువ రూ.1లక్ష వరకు ఉంటుందని,ఈ విషయమై స్థానిక పోలీస్‌స్టేషన్లో పిర్యాదు చేసినట్లు తెలిపారు.కాగ దొంగతనానికి గురైన ట్రాన్స ఫార్మర్ల సంఘటన స్థలాన్ని స్థానిక ఎస్సై చిర్ర రమేష్‌బాబు పాటు విద్యుత్ సిబ్బందితో కలిసి పరిశీలించినట్లు తెలిపారు.రావిరాల గ్రామంలో 65 కెవి విద్యుత్ ట్రాన్స ర్మర్లు మే 13 రెండు ట్రాన్సు ర్మర్లలు ఛోరికి గురికాగ,మే 31న మరో రెండు 25 కెవి ట్రాన్స ఫార్మర్లు అదే గ్రామంలో చోరికావడం పట్ల రైతులు అందోళన వ్యక్తం చేస్తున్నారు.వరసగా ట్రాన్మఫార్ల ఛోరికి పాల్పడుతూ,రైతుల వ్యవసాయానికి ఇబ్బందులు కల్గిస్తున్న నిందితులను పోలీసులు పట్టుకుని ట్రాన్స ర్మర్ల దొంగల నుండి కాపాడి రైతులకు భరోసా కల్పించాలని కోరుతున్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

తొర్రూరు జూన్ 01 ప్రభాతవార్త



ఒకే పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు 30 ఏళ్ల తర్వాత ఆత్మీయ సమ్మేళనంలో కలుసు కున్నారు. పట్టణంలోని తొర్రూరు జెడ్పిఎస్ఎస్ హైస్కూల్ లో చదువుకున్న 1995 1996 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు ఆదివారం స్థానిక లైన్స్ క్లబ్ భవనంలో కలుసుకున్నారు. తాము చదువుకున్న పాఠశాలలో ఒకే వేదికపై కలుసుకోవాలన్న ఆలోచనలతో గత కొన్ని రోజుల నుంచే పూర్వ విద్యార్థులు ప్రణాళిక రూపొందించుకుని సమ్మేళనంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు విద్య బోధించిన ఆనాటి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థులు చిన్ననాటి జ్ఞాపకాలను ఒకరికి ఒకరు నెమరు వేసుకుని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కొత్తూరు రమేష్, రేగూరి శ్రీనివాస్ కుంట రవి, మెరుగు వెంకటేశ్వర్లు, అలవాల రమేష్, ఇట్టే రాజు, శీలం వెంకన్న, రావుల రమేష్, ఐలయ్య, తీగల వెంకటరెడ్డి, గంధం శ్రీరామ్, మూర్తి, జనార్ధన్, ఝాన్సీ, సునీత, శ్రీలత, సంధ్య, బైరి స్వప్న, విజయ, సరస్వతి, ఇందిర, గడల వెంకన్న, సలీం, రేగురి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 3 నుండి రెవెన్యూ సదస్సులు

*గూడూరు, జూన్ 1, ప్రభాతవార్త*

భూభారతి చట్టానికి సంబంధించి ఈనెల 3 నుండి 18 వరకు మండలంలోని రెవెన్యూ గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ నాగభవాని తెలిపారు. సంబంధిత వివరాలను విలేకరులకు అందజేసారు. ఈనెల 3 భూపతిపేట, ఊట్ల, 4న అయోధ్యాపురం, గోవిందాపురం, దుబ్బగూడెం, 5న బొద్దుగొండ, అప్పరాజుపల్లి, జంగుతండా, జగన్నాయకులగూడెం, ఎర్రకుంటతండా, 6న బొల్లెపెల్లి, దామరవంచ, చక్రుతండా, 9న బ్రాహ్మణపల్లి, గూడూరు, లైన్‌తండా, మర్రిమిట్ట, ఏపూరు, లక్ష్మీపురం, పాటిమీదితండా, తీగలవేణి, 10న గాజులగట్టు, గుండెంగ, తేజావత్‌రాంసింగ్‌తండా, 11న మదనాపురం, మట్టెవాడ, శ్రీహనుమాన్‌తండా, 12న నాయకపల్లి, మచ్చర్ల, 13న వెంగంపేట, ఆదివారంపేట, కొంగరగిద్ద, 16న సీతానాగారం, రాజనపల్లి, 17న చక్రతండా, పడమటితండా, పొనుగోడు, రాములుతండా, నీలవంచ, కొల్లాపురం, 18న తిమ్మాపురం గ్రామాలలో ఈ రెవన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. అందుబాటును బట్టి ఆయా ప్రాంతాలలోని రైతు వేదిక భవనాలు, పంచాయతి కార్యాలయ భవనాలు, అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాల భవనాల్లో సదస్సులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రెవెన్యూ అధికారులు, సిబ్బందితో కూడిన రెండు బృందాలు ఈ సదస్సుల్లో పాల్గొంటారని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ కోరారు.

## గీతలోని దైవ ధర్మాలను అనుసరించాలి

*గూడూరు, జూన్ 1, ప్రభాతవార్త*

భగవద్గీతలోని కర్మయోగం, బ్రహ్మయోగం, భక్తియోగం అనే దైవ ధర్మాలను అనుసరించి నడుచుకుంటే కర్మల నుండి బయట పడి మనిషి



ముక్తి మార్గాన్ని పొందుతాడని ఇందూ జ్ఞానవేదిక జిల్లా అధ్యక్షురాలు కృష్ణవేణి అన్నారు. మండలంలోని బొల్లెపెల్లి గ్రామంలో ఆదివారం త్రైత సిద్ధాంత భగవద్గీత, అనుబంధ జ్ఞాన గ్రంథాల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణవేణి మాట్లాడుతూ ప్రతిఒక్కరు త్రైత సిద్ధాంత జ్ఞానం తెలుసుకోవాలనే లక్ష్యంతో భగవద్గీత ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జీవాత్మ, పరమాత్మల గురించి తెలుసుకోవడమే త్రైతసిద్ధాంతమన్నారు. కార్యక్రమంలో వేదిక సభ్యులు రజిత, సంతోష, సాయి, చిన్మయి, పావక్క, సుమలత, విజయ, లలిత, హేమలత, సుష్మ, సుధాకర్, విమల, కృష్ణ, సుజాత, ఈశ్వర్, కాళయుక్తి, రాజలింగం, బబ్లి పాల్గొన్నారు.

## సోలార్ లాంతర్ల పంపిణి

*గూడూరు, జూన్ 1, ప్రభాతవార్త*




మండలంలోని మారుమూల అటవీప్రాంతంలో ఉన్న దొరవారితిమ్మాపురం గ్రామంలో బ్లూ ఫౌండేషన్ స్వచ్చంద సంస్థ వారి ఆధ్వర్యంలో సోలార్ లాంతర్లను ఆదివారం పంపిణీ చేసారు. విస్సంపల్లి వెంకటయ్య జయంతి సందర్భంగా తిమ్మాపురం వాసులకు ఈ సోలార్ లాంతర్ల పంపిణి చేపట్టినట్లు సంస్థ నిర్వాహకులు తెలిపారు. గతంలో ఈ గ్రామంలో సోలార్ విద్యుద్దీపాలు కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మారుమూల గిరిజన, ఆదివాసీ ప్రాంతాల్లో సౌకర్యాల కల్పన, విద్యాభివృద్ధి కొరకు తమ సంస్థ కృషి చేస్తున్నదన్నారు. కార్యక్రమంలో పలువురు ఆ సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## నేడు హుజురాబాద్ లో 2కె రన్

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:*

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 2వ తేది సోమవారం హుజురాబాద్ పట్టణంలో వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 2కె రన్ నిర్వహిస్తున్నట్లు హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కెంసారపు సమ్మయ్య తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ... పట్టణంలోని యువతి యువకులు క్రీడాకారులు వాకర్స్ అంబేద్కర్ చౌరస్తా నుండి ప్రారంభమయ్యే 2కె రన్ ను అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## గూడూరు బిడ్డకు సూపర్‌స్టార్ కృష్ణ అవార్డు

### వైద్యరంగంలో అందిస్తున్న సేవలకు గుర్తింపు

*గూడూరు, జూన్ 1, ప్రభాతవార్త*

ఉన్నతవిద్యనభ్యసించి వైద్య రంగంలో కొన్ని సంవత్సరాలుగా తన విశిష్ట సేవలందిస్తున్న గూడూరుకు చెందిన బత్తుల ధనిష్టకు గౌరవ పురస్కారం లభించింది. ఆయన సేవలకు గుర్తింపుగా సూపర్‌స్టార్ కృష్ణ అవార్డును అందజేసారు. పట్టణంలోని చంద్రుగూడెం ప్రాంతానికి చెందిన



యువకుడు ధనిష్ట ( బత్తుల వెంకన్న, బివి టైలర్స్ కుమారుడు) ఆసుపత్రి మేనేజ్‌మెంట్‌లో పిజి చేసి పలు ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల అభివృద్ధికి కృషి చేసి మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. ప్రస్తుతం ఆయన విజయవాడలోని నాగార్జున ఆసుపత్రిలో చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్‌గా పని చేస్తున్నాడు. కాగా సూపర్‌స్టార్ కృష్ణ జయంతిని పురస్కరించుకొని ఫిల్మ్ అండ్ టెలివిజన్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో తెలుగు సినిమా వేదిక వారి సౌజన్యంతో హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ధనిష్టకు ఈ పురస్కారాన్ని అందజేసారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రాంచందర్‌నాయక్ చేతుల మీదుగా ఆయన ఈ అవార్డు అందుకున్నాడు. ఈ సందర్భంగా ధనిష్ట మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత నేపథ్యం నుండి వచ్చి తాము ఎంచుకున్న రంగంలో విశేష కృషి చేస్తున్న చాలా మందిని ఇలాంటి అవార్డులు ఎంతో ప్రోత్సహిస్తాయన్నారు. పదహారేళ్ల తన అనుభవంలో పేషంట్ సేఫ్టీ, క్వాలిటీ హెల్త్‌కేర్ రంగాల్లో నూతన ఒరవడులు సృష్టించి గుర్తింపు తెచ్చుకున్నట్లు తెలిపారు. తాను సిహెచ్‌ఓలో గవర్నింగ్ బోర్డు సభ్యుడిగా, నేషనల్ హెల్త్ మిషన్‌లో ఎన్‌క్యూఎఎస్‌గా, డబ్ల్యుహెచ్ఓ పరిధిలో పిఎస్‌ఎఫ్‌హెచ్‌ఐ సర్వేయర్‌గా, యుఎస్‌ఎలోని మాల్కమ్ బాల్డ్రిజ్ ఫ్రేమ్‌వర్క్‌లో బాహ్య అంచనాకర్తగా యుకెలో ఇస్క్వా ఫెలోగా, బహ్రెయిన్‌లోని మినిస్ట్రీ ఆఫ్ డిఫెన్స్ ఫోర్స్ లో పేషెంట్ సేఫ్టీ స్పెలిస్టుగా ఇలా అనేక రకాలుగా పని చేసి ప్రశంసలందుకున్నట్లు తెలిపాడు. ధనిష్ట సూపర్‌స్టార్ పురస్కారం అందుకోవడం పట్ల ఆయన కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

*కేసముద్రం, జూన్ 1, ప్రభాతవార్త*

కేసముద్రంలోని గీతాంజలి ఉన్నత పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఆ పాఠశాలలో 2006-07 విద్యా సంవత్సరంలో ఎస్‌ఎస్‌సి పూర్తి చేసిన ఆ బ్యాచ్ విద్యార్థుల ఆధ్వర్యంలో సమ్మేళన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక విసిబి కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో తొలుత మిత్రుడు శ్రీకాంత్‌కు నివాళులర్పించి మౌనం పాటించారు. తమ పాఠశాల రోజులను గుర్తు తెచ్చుకొని అప్పటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అప్పుడు తమకు విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులను ఈ కార్యక్రమానికి ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గనే యాదగిరి, గంట మహేందర్‌రెడ్డి, పాశికంటి కుమార్, ఒరుగంటి శ్రీనివాస్, బండెల బాలరాజు, సంతోష్, రవికళ్యాణ్, పుష్ప, నిర్మల, కళావతి, విద్యార్థులు హరీష్, సాగర్, రోమన్, శ్రావ్య, సంతోషి, శిరీష, నిఖిల్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.






## ఆడియో ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే

*కేసముద్రం, జూన్ 1, ప్రభాతవార్త*

మండలానికి చెందిన కళాకారుడు రమేష్‌భరత్ రూపొందించిన ఆడియో, వీడియోలను మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్



ఆదివారం ఆవిష్కరించారు. కేసముద్రంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అదేవిధంగా కేసముద్రంలోని అయ్యప్పస్వామి ఆలయ ప్రధాన పూజారి విష్ణునారాయణ పొట్టి జన్మదినం సందర్భంగా ఆయనను మాజీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో శాలువాలు, గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ఓలం చంద్రమోహన్, బిఆర్ఎస్‌పార్టీ నాయకులు జాటోతు హరీష్, నీలం దుర్గేష్, వీరునాయక్, కమటం శ్రీనివాస్, అయ్యప్ప గురుస్వాములు, భక్తులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో ఏ ఎస్సై మృతి

*కేసముద్రం, జూన్ 1, ప్రభాతవార్త*



మండలంలోని కేసముద్రం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న ఏ.ఎస్.ఐ కె కృష్ణమూర్తి గుండెపోటుతో మృతి చెందాడు. విధులు నిర్వహిస్తుండగా ఏఎస్ఐ కృష్ణమూర్తి ఒక్కసారిగా కుప్ప కూలిపోగా తోటి సిబ్బంది 108 లో అంబులెన్స్ లో మహబూబాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఎఎస్సై అకాల మృతి పట్ల పోలీసులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*జమ్మికుంట టౌన్/రూరల్, ప్రభాత వార్త:*

జమ్మికుంట పట్టణంలోని గౌతమి హైస్కూల్ లో 1999-2000 సంవత్సరంలో పదవ తరగతి విద్యను అభ్యసించిన విద్యార్థులంతా ఒకచోట కలుసుకొని పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వారికి విద్యా బోధన చేసిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అనంతరం చిన్నతనంలో చేసిన జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకొని చిన్ననాటి స్నేహితులంతా ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల విద్యా బోధనతో పాటు వారు నేర్పిన మంచి నడవడిక వల్ల ఉన్నత స్థానంలో ఉన్నామని తెలియజేశారు.



## నేడు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ఉత్తర్వులు అందజేత

### -జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

జూన్ 2న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ఉత్తర్వులను నేటి (సోమవారం) నుండి లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో జనగామ నియోజకవర్గంలోని సాయి రామ్ ఫంక్షన్ హాల్‌లో భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి మధ్యాహ్నం 3గంటలకు అర్హులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ఉత్తర్వులను ఇవ్వనున్నారని తెలిపారు. అలాగే ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గంలోని పాలకుర్తి రోడ్డులో గల సిరిపురం గార్డెన్స్‌లో సాయంత్రం 4 గంటలకు స్థానిక ఎంఎల్ఏ కడియం శ్రీహరి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ఉత్తర్వులను అందజేయనున్నారని వెల్లడించారు. అదే విధంగా పాలకుర్తి నియోజకవర్గంలోని దశరథ్ గార్డెన్స్‌లో మధ్యాహ్నం 3 గంటలకు అర్హులకు స్థానిక ఎంఎల్ఏ మామిడాల యశస్వినీ రెడ్డి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ఉత్తర్వులను అందించడం జరుగుతుందని వివరించారు. అదేవిధంగా రేపు ఉదయం జరిగే రాష్ట్ర అవతరణ కార్యక్రమం లో భాగంగా చీఫ్ గెస్ట్ ద్వారా 30మంది లబ్ధిదారులకు, అలాగే మధ్యాహ్నం ఎంపీ చేతులమీదుగా జనగామ సంబందించిన వివిధ మండలాల నుండి ఎంపిక చేసిన 100 మంది లబ్ధిదారులకు, ఘనపూర్ మున్సిపాలిటీ రూరల్ కి సంబందించి 450మందికి స్థానిక ఎమ్మెల్యే చేతుల మీదుగా, పాలకూర్తి కి సంబందించి 150 మందికి స్థానిక శాసనసభ్యుల చేతుల మీదుగా లాంచనంగా అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను ఇచ్చే కార్యక్రమం ప్రారంభం అవుతుందని తెలిపారు.

## మైనర్లకు మద్యం విక్రయిస్తున్న కనకదుర్గ వైన్స్..?

### -వైన్‌షాప్‌లోనే సిట్టింగ్‌లు

### -చూసిచూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు

బయ్యారం,జూన్1,ప్రభాతవార్త:




బయ్యారం మండలంలో మూడు వైన్‌షాపులు సిండికేట్‌గా ఏర్పడి ప్రభుత్వ నిబందనలకు తూట్లుపొడుస్తూ గత కొన్ని రోజులుగా యెదేచ్ఛగా మైనర్లకు సైతం మద్యాన్ని విక్రయిస్తూ పసిప్రాణాల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు. 18సంవత్సరాలు నిండని మైనర్లకు మద్యం విక్రయించకూడదనే ప్రభుత్వ, అబ్కారిశాఖ నిబందనలు ఉన్నా అవేమి పట్టింపు లేకుండా మండలంలోని కనకదుర్గ వైన్‌షాప్‌లో మైనర్లకు మద్యాన్ని విక్రయిస్తు న్నారు. అదేవిధంగా వైన్‌షాపుల్లోనే సిట్టింగ్‌లు ఏర్పాటు చేస్తున్నారు. గడువుదాటిన బీర్లను సైతం విక్రయిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. సిండికేట్ వైన్‌షాపుల్లో ఇంతా జరుగుతున్నా అధికారులకు పట్టింపులేకపోవడంతో పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సిండికేట్ వైన్‌షాపుల్లో నింతరం నిఘా పెట్టి మైనర్‌లకు మద్యాన్ని విక్రయించే షాపులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## ఉత్సవాలకు ముస్తాబైన జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయం

### -నేడే రాష్ట్ర అవతరణ ఉత్సవాలు

మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర అవతరణ ఉత్సవాలకు మహబూబాబాద్ జిల్లా సమీకృత కలెక్టరేట్ భవనం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. మూడురంగుల జెండాలతో కలెక్టరేట్ భవాన్ని అలంకరించడంతో విద్యుత్ దీపాల కాంతులతో మెరుస్తుంది. రాష్ట్ర అవతరణ వేడుకలకు ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్ పాల్గొననున్నారు. ఉదయం 9గంటలకు జాతీయ జెండాను ఆవిష్కరించనున్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి రైతులకు నాణ్యమైన విత్తనాలు పంపిణీ చేస్తారు. అదేవిధంగా పదొవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందిస్తారు.

# రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



నేడు జరగనున్న తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయినట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరగనున్న ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా తెలంగాణ ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పొదెం వీరయ్య హాజరుకానున్నారని తెలిపారు. నేటి కార్యక్రమం మినిట్ టు మినిట్ వివరాలు ఉదయం 9:25 నిమిషాలకు ముఖ్య అతిథి పొదెం వీరయ్య గోదావరి గెస్ట్ హౌస్, కెటిపిపి, చెల్పూర్ నుండి అమరవీరుల స్థూపం భూపాలపల్లికి బయలుదేరుతారని తెలిపారు. ఉదయం 9:30 ఎస్పీ కిరణ్ ఖరే అమరవీరుల స్థూపం వద్దకు చేరుకుంటారన్నారు. 9:32 జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అమరవీరుల స్థూపం వద్దకు చేరుకుంటారన్నారు. 9:35 ముఖ్య అతిథి, జిల్లా కలెక్టర్, ఎస్పి అమరవీరులకు పుష్పాంజలి ఘటిస్తారన్నారు. 9:45 అమరవీరుల స్థూపం నుంచి ఐడిఓసీ కార్యాలయానికి బయలు దేరుతారన్నారు. 9:55ఐడిఓసి కార్యాలయానికి ముఖ్య అతిథి చేరుకుంటారు. 9:57 9:59 ముఖ్య అతిథి పోలీస్ గౌరవ వందనం స్వీకరణ కార్యక్రమం జరుగుతుందన్నారు. 10 - 10:05 !! జాతీయ పతాక ఆవిష్కరణ మరియు జాతీయ గీతాలాపన జరుగుతుందని తెలిపారు. 10:05 - 10:20 !! ముఖ్య అతిథి జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారన్నారు. 10:20 - 10:40 !! తెలంగాణ అమరవీరుల కుటుంబాలను సన్మానిస్తారని తెలిపారు. 10:40 - 10:55 !! సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని, 10:55 - 11:15 ఐడిఓసిలో హైటీ కార్యక్రమం ఉంటుందన్నారు. 11:15 !! కార్యక్రమం ముగింపు ఉంటుందని తెలిపారు. ఈ వేడుకకు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది ఉదయం 9 గంటలకు ఐడిఓసి కార్యాలయానికి చేరుకోవాలని ఆయన స్పష్టం చేశారు. సాయంత్రం 3 గంటలకు సుభాష్ నగర్ కాలనీలోని సింగరేణి కమ్యూనిటి హాలులో నియోజకవర్గ స్థాయి వేడుకలు నిర్వహించబడునని ప్రతి ఒక్కరూ పాల్గొనాలని సూచించారు.

# తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు పూర్తి

### - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తైనట్లు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతి ఒక్కరికి తెలంగాణ అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈనెల 2న (సోమవారం) జరగనున్న కార్యక్రమం వివరాలిలా ఉన్నాయన్నారు. జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ఉదయం 9:45 గంటలకు ముఖ్య అతిథి ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య తెలంగాణ అమరవీరుల స్థూపానికి నివాళులర్పిస్తారని, 10గంటల నుంచి 10:10గంటల లోపు జాతీయ జెండాను ఆవిష్కరించాక, పోలీస్ శాఖచే గౌరవ వందనం స్వీకరిస్తారని తెలిపారు. అనంతరం 10:10 గంటల నుంచి 10:30 గంటల వరకు జిల్లా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ముఖ్య అతిథి ప్రసంగపాఠం చదివి వినిపిస్తారని, ఈ సందర్భంగా 10:30 గంటల నుంచి 10:45 వరకు జిల్లాలోని వివిధ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులతో తెలంగాణ రాష్ట్ర సాధనను స్ఫురింపజేసే సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, 10:45 గంటల నుంచి 10:55 గంటల వరకు బహుమతుల ప్రధానం జరుగుతుందన్నారు. తదనంతరం 10:55గంటల నుంచి 11 గంటల వరకు ప్రభుత్వ శాఖలచే వివిధ అభివృద్ధి పథకాలపై ఏర్పాటు చేసిన స్టాల్స్ ల సందర్శన ఉంటుందన్నారు. ఈ వేడుకల అనంతరం అధికారులకు, మీడియా ప్రతినిధులకు హై టీ ఏర్పాటు చేయడమైనదని... ఈ కార్యక్రమంలో అధికారులు, మీడియా ప్రతినిధులు తప్పకుండా పాల్గొనాలని కలెక్టర్ కోరారు.

## టీజీ ఎడ్‌సెట్-2025లో 83శాతం హాజరు

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 1 ప్రభాతవార్త :

2025-26విద్యా సంవత్సరానికి బీఈడీ కోర్స్‌లో ప్రవేశాల కొరకు నిర్వహిస్తున్న టీజీ ఎడ్‌సెట్-2025 ఆన్లైన్ ప్రవేశ పరిక్ష జూన్ 1వ తేదిన తెలంగాణా ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య బాలకిష్టారెడ్డి సెషన్ 1 కొరకు సెట్ 'ఎ" ను, టీజీ ఎడ్‌సెట్-2025 చైర్మన్ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి సెషన్ 2 కొరకు సెట్ 'బి" ప్రవేశ పరిక్షా పరిక్ష పత్ర సెట్ మరియు పాస్వర్డ్ ను రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం, కన్వీనర్ ఆచార్య బి. వెంకట్రామరెడ్డి, ఉన్నత విద్య మండలి వైస్ చైర్మన్ లు ఆచార్య ఈ. పురుషోత్తం, ఆచార్య మొహమ్ముద్, సెక్రటరీ ఆచార్య శ్రీరామ్ వెంకటేష్, విద్యా విభాగ డీన్ ఆచార్య ఎం. రామనాధ కిషన్, యూనివర్సిటీ ఆచార్యులు కాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య టి. మనోహర్, దూర విద్య కేంద్ర సంచాలకులు ఆచార్య బి. సురేష్ లాల్, డాక్టర్ ఎ. నరేందర్ సమక్షంలో విశ్వవిద్యాలయం లోని టీజీ ఎడ్‌సెట్-2025 కార్యాలయంలో జూన్ 1, ఉదయం 8గంటలకు విడుదల చేసారు, రెండు సెషన్‌లలో తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా 74 ఉదయం, 73మధ్యాహ్నం ఎంపిక చేసిన ప్రాంతీయ కేంద్రాల్లో 38758 అభ్యర్థులు ప్రవేశ పరిక్షకు నమోదు చేసుకోగా, 32106 మంది ప్రవేశ పరిక్ష కు హాజరుకాగా, 83శాతం హాజరు నమోదు అయ్యింది. మొత్తం మీద పరిక్ష ప్రశాంతంగా జరిగినట్టు కన్వీనర్ ఆచార్య బి. వెంకట్రామరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. వరంగల్ నగరంలోని మొక్షితా ఇన్స్టిట్యూట్, బొల్లికుంట వాగ్దేవి కాలేజీ, హన్మకొండలోని ఆయాన్ ఇన్స్టిట్యూట్, జయ కాలేజీ, సుమతిరెడ్డి కాలేజీ, వాగ్దేవి హనంకొండ, నోబెల్ ఇన్స్టిట్యూట్‌తో పాటు పలు పరిక్షా కేంద్రాలను స్టేట్ కౌన్సిల్ చైర్మన్ ఆచార్య బాలకిష్టా రెడ్డి, వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం, వైస్ చైర్మన్‌లు ఆచార్య ఈ. పురుషోత్తం, ఆచార్య మొహమ్ముద్, సెక్రటరీ ఆచార్య శ్రీరామ్ వెంకటేష్‌తో కలిసి సందర్శించినట్టు ఆచార్య వెంకట్రామరెడ్డి వెల్లడించారు.

## లక్షల్లో డొనేషన్లు వసూలుచేస్తున్న కళాశాలపై చర్యలు తీసుకోవాలి

### -కేయూ వీసీకి వినతి

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 1 ప్రభాతవార్త :



కాకతీయ యూనివర్సిటీలో ఆదివారం తెలంగాణ హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ వైస్ చైర్మన్ ఆచార్య పురుషోత్తం కు సుమతి రెడ్డి ఇంజనీరింగ్ కళాశాల పైన చర్యలు తీసుకోవాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. పీడీఎస్‌యు రాష్ట్ర అధ్యక్షుడు మొగిలి వెంకటరెడ్డి మాట్లాడుతూ సుమతి రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ముందస్తు అడ్మిషన్లు చేస్తూ విద్యార్థుల దగ్గర్నుండి లక్షల్లో డొనేషన్లు వసూలు చేస్తున్నారు అని అన్నారు, డొనేషన్ల ద్వారా లక్షల రూపాయలు వసూలు చేస్తూ కనీసం రిసిప్ట్ కూడా ఇవ్వడం లేదంటే సుమతి రెడ్డి ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం ఏ స్థాయిలో చేస్తుందో దందా అర్థమవుతుందని సుమతి రెడ్డి యాజమాన్యం నియమ నిబంధనలకు భిన్నంగా అడ్మిషన్లు చేయడంపై చర్యలు తీసుకోని ఆ కళాశాల గుర్తింపును రద్దు చేయాలని కోరారు. అలాగే ఎస్సార్ యూనివర్సిటీలో ఐకార్ (ఐసీఎఆర్) ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్ అనుమతులు లేకుండా అగ్రికల్చర్ అడ్మిషన్లు చేస్తూ విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతున్నారని కావున తక్షణం సుమతి రెడ్డి మరియు ఎస్సార్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని లేదంటే పెద్ద ఎత్తున దశలవారీగా ఆందోళన చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రంజిత్ కుమార్ నాయకులు శంకర్ పాల్గొన్నారు.